UNIVERSAL
LIBRARY
OU_204207
UNIVERSAL
LIBRARY

# పాద సుబ్రహ్మణ్యశాస్త్రి చిన్నకథలు

ఆరో సంపుటం

కథలు

“ శుభికే! శిర ఆరోహ ”

తాపీమేస్త్రి రామదీక్షితులు బి. ఏ.

గులాబీ అత్తరు


కలాభివర్ధనీ పరిషత్తు

రాజమహేంద్రవరం

మొదటికూర్పు ౧౯౪౭ డిసెంబరు

అన్ని హక్కులూ
గ్రంథకర్తవి

శ్రీ అద్దేపల్లి లక్ష్మణస్వామి నాయుడుగారిచే
సరస్వతీ పవరు ప్రెస్సున ముద్రించబడ్డది, రాజమండ్రి

# మహారాజ పోషకులు

కళాప్రపూర్ణ, సాహిత్యసమ్రాట్టు
మహారాజా శ్రీశ్రీశ్రీ శ్రీవిక్రమ దేవవర్మగారు డి. లిట్
జయపురం

కీ. శే. దివాన్ బహద్దరు
దురిశేటి శేషగిరిరావు పంతులుగారు
బి ఎ., బి. ఎల్
కాకినాడ

# పోషకులు

శ్రీ తూములూరి శివరామయ్యపంతులుగారు
బి. ఏ., బి. ఎల్., హైకోర్టు అడ్వకేటు నెల్లూరు

శ్రీ వావిళ్ళ వేంకటేశ్వరశాస్త్రిగారు
వావిళ్ళ రామస్వామిశాస్త్రులు అండ్ సన్సు మద్రాసు

శ్రీ ద్వారంపూడి రామారెడ్డిగారు
భూస్వాములు అనపర్తి

శ్రీ ఏడిద వేంకటరావు పంతులుగారు
భూస్వాములు మహేంద్రవాడ

శ్రీ ద్వారంపూడి వేంకటరెడ్డిగారు
భూస్వాములు అనపర్తి

శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారు
బి.ఏ.,సి.బి.ఇ: భూస్వాములు బుచ్చిరెడ్డిపాళెం

శ్రీ రేబాల పట్టాభిరామారెడ్డిగారు
జమీందారు నెల్లూరు

శ్రీ వుప్పల శ్రీరామమూర్తిని కోరుచున్నాను.

సుబ్రహ్మణ్యశాస్త్రి

# "శుభికే! శిర ఆరోహ"

ఏ కక్షిదారో, యే బంధువో, యే మిత్రుడో, యే తెనుగు రచయితో రాసిన మామూలు జాబులే వస్తాయనీ, వెంటనే మేడమీదికి వెళ్ళి సుఖంగా నిద్రపోవచ్చునని అనుకున్నాడతను.

కాని, దిన దినమూ యేన్నో వచ్చే వుత్తరా లివాళ రెండే రావడమూ, ఆ రెండయినా "కజ్జాకి వస్తున్నాం కాసుకో" అన్నట్టిలాగ శ్రీముఖా లయివుండడమూ చూసి తెల్లపోయి, ఉన్నట్టుండి కుర్చీకంటుకుపోయాడతను.

ఆ వుత్తరాలతోపాటే వచ్చి బిందెరొట్టిలాగ మేజా

# విన్నపం

మాట పద్దార్లిచ్చి, పోషకులై, కలాభివర్ధనీ
పరిషత్తునకు అభ్యుదయం సంఘటించిన
రావుసాహేబు ఎం. వి. ఆర్. శ్రీ అణహా
రాచార్యులుగారికీ,
శ్రీ చిత్తూరి వి. నాగయ్యగారికీ,

# శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి చిన్నకథలు

## "శుభికే! శిర ఆరోహ"

"పూరీ పాసెంజర్లో వస్తున్నా" నని యేలూరు నుంచి గంగమ్మ రాసిన వుత్తరమూ "నాలుగ్గంటల రెయిలు కార్లో వస్తున్నా" నని కాకినాడ నుంచి రంగమ్మ రాసిన వుత్తరమూ, ఆవేళ ఆదివారం కావడంవల్ల వొక్క డెలివరీలోనే అందాయి.

"టపా చూసుకునే మేడమీదికి వెడదా" మనుకొని ఆఫీసుగదిలోనే కూచుని వున్నాడతను.

ఏ కక్షిదారో, యే బంధువో, యే మిత్రుడో, యే తెనుగు రచయితో రాసిన మామూలు జాబులే వస్తాయనీ, వెంటనే మేడమీదికి వెళ్ళి సుఖంగా నిద్రపోవచ్చు నని అనుకున్నాడతను.

కాని, దినదినమూ యెన్నో వచ్చే వుత్తరాలివాళ రెండే రావడమూ, ఆ రెండయినా "కజ్జాకి వస్తున్నాం కాసుకో" అన్నట్టిలాగ శ్రీముఖా లయివుండడమూ చూసి తెల్లపోయి, ఉన్నట్టుండి కుర్చీకంటుకుపోయాడతను.

ఆ వుత్తరాలతోపాటే వచ్చి బిందెబొట్టెలాగ మేజా

మీాద పడివున్న లారిపోర్టు పాకెట్టయినా అతన్ని ప్రకృతిలోకి తేలేకపోయింది.

ఈ స్థితిలో తాంబూలప్పళ్ళెం పట్టుకుని రత్తమ్మ చక్కావచ్చింది.

గుమ్మంలో అడుగుపెట్టాటప్పటికే ఆ జడావస్థ కనపడగా "యేమిటా?" అని పరిశీలించడంలో నిశితాలయిన ఆమె చూపులతో ఉద్బుద్ధు డయినా డతను.

ఉత్తరక్షణంలో, ఉభయులూ, ఉత్తరాలూ తాంబూలమూ మార్చుకున్నారు.

చూస్తూ చూస్తూ వుండగానే, అతని పెదవులు రాగరంజితాలు కాగా, ఆమె మొగం భావశబలితం అయింది.

చూసిచూసి వుత్తరాలు బల్లమీాద విసిరి కొడుతూ "గంగమ్మ వదిన యింత పంతగొట్టుపని చేస్తా రనుకోలేదునే" నంటూ రుస రుస లాడిందామె.

"మరి రంగమ్మక్క మాత్రం తక్కువచేసిందా?"

"సడే, ఈవిడగా రివాళ ముహూర్తం పెట్టుకున్నట్టావిడ కేం తెలుసునండీ పాపం!"

"ఇది జాలిపడవలసిన సంగతే అయితే, ఆవిడ సంగతి యీావిడకు మాత్రం యేమి తెలుసూ?"

ఇది విని ముందు చురుగ్గాచూసి, తరవాత నిదానించి చివరికి "పోనీ, మన మిప్పుడు చెయ్యవలిసిం దేమిటో

మీకు తెలుసా?” అని ఆత్రంగా అడిగిం దామె.

దానిమీద “అదీ మాట” అంటూ బల్లగుద్ది, కుర్చీ కంటుకుపోయినవాడల్లా సరిగా కూచుని “యిక చెప్పు” అంటూ సావధాను డయినా డతను.

“సరే” అంటూ అప్రయత్నంగా విసుక్కుం దామె.

ఏదో ముంచుకు వచ్చేస్తున్నట్టూ, అయినా అదేమీ గమనించకుండా అతను జాప్యం చేస్తున్నట్టూ, కనపడి చిరాకు వచ్చిం దామెకి.

దీంతో మనస్సు చెదిరిపోయి అసలే మరిచిపోయింది.

చివరికి, చకితనేత్రాలతో అప్రయత్నంగా గుమ్మం కేసి చూసి, తలుపులు, దగ్గరసానే వుండడం గుర్తించి దిటవు తెచ్చుకుని, అతనికి కొంచెం దగ్గరగా వెళ్ళి, కంఠంనొక్కుకుని “గంగమ్మ వదినతో నేను వేగలేనండీ” అంది దీనంగా.

“మరి రంగమ్మక్క మాట?”

“చాటున చెప్పుకోవాలి. వో ట్టి అమాయికురాలావిడ. నేనంటే ప్రాణం యిస్తుంది కూడానూ”

“కనక?”

“మేనరికం నాకిష్టం లేదనుకుంటున్నా రేమో మీరు”

“కనక, అన్నాను”

“మా అపేక్ష లెలాంటివో మీ అపేక్షలూ అలాంటివే. మిమ్మల్నీ మిమ్మల్నీ దూరం చెయ్యా లని కాదు —”

"తరవాత యేమిటో చెప్పమంటున్నా" నన్నాడు కొంచెం నిలవతీసినట్టు, జగ్గప్ప.

దానిమీద ముందు ఆమె చకితే అయింది.

ఒక్క క్షణం అతనికేసి రెప్పవెయ్యకుండా చూసింది.

చివరికి, ఆసందుబాట్లో వొక నిశ్చయానికి వచ్చి, ధైర్యమున్నా పూని "రంగమ్మవదినతో వియ్యం అందడం మీకభ్యంతరం లేకపోతే నాకిష్టమే సుమండీ" అంటూ బుంగమూతి పెట్టుకుని, కుర్చీపీట అతనికి మరీ దగ్గిరసా తీసుకూర్చుంది.

ఆమాటలో "మన యిద్దరి చూపూ వొకటే" అన్న దిలాసా కనపడి, బిగపట్టుకున్న శ్వాస ఆడినట్టయి తేలిక పడి "అయితే, మరి, గంగమ్మక్క కేమిటీ చెప్పడం?" అని జిజ్ఞాసతో అడిగా డతను.

అవ్యవధిగా నిరోధించి అడిగినట్టు కాగా దీనికి బదులు చెప్పలేక పోయిందామె.

"ధోరణి చూడగా, పీలుతప్పితే, రగడ పెంచడానికే వస్తున్నట్టు కనపడుతుంది గదా గంగమ్మక్క?" అని మళ్ళీ అడిగా డతను.

అందుకూ ఆమె బదులు చెప్పలేకపోయింది.

"పైపెచ్చు, మాఅమ్మ, గంగమ్మక్కనే పూసుకు వస్తుంది కదా?" అన్నా డతను, అపాయం తర్జనితో

నిర్దేశించి చూపిస్తున్నట్టు.

"అవును సుమండీ" అంటూ కుంగిపోయింది రత్తమ్మ.

అన్నదే కాని, అనాలని అనుకోలేదు, అన్నట్టున్నూ యెరగదామె.

ఏనుకొమ్ము విూది కుంపటిలాగ, షష్టి గడియలూ కలిసివుండక తప్పని అత్తగారు, కత్తులు దూసుకున్నా- చున్నదనే భ్రాంతి మనస్సు కలిచేసి, హృదయం బద్దలు కొట్టేసి, మెదడున్నూ కరిగించేసిందామెకి.

ఆమె స్థితి గ్రహించి తానూ అలాగే అయిపోయినట్టు మరి మాట్లాడలేకపోయాడతను.

ఏదో వెతుకుతున్నట్టిద్దరి చూపులూ ఆత్రంగా దుముకులాడ సాగాయి.

ఈ స్థితిలో "నాన్నా రోయ్" అంటూ తలుపులు తోసుకుని లోగుమ్మంలో అడుగుపెట్టి, అక్కడ తల్లి కూడా వున్నందున మళ్ళీ తలుపులు దగ్గిరగా లాగి, గిరుక్కున మళ్ళీ చక్కాపోయింది వారి రెండోపిల్ల, అన్నపూర్ణ.

దీంతో వారిద్దరూ మళ్ళీ ప్రకృతిలో పడ్డారు.

"అన్నపూర్ణ అయితే గంగమ్మక్క మంకుతనమూ, ఆవిడ కొడుకు పెకూ్క చా-ఫుగా కుదురుస్తుం దన్నా" డతను.

"అసలు, పెళ్ళాడితేనా?" అని యెదు రడిగిందామె.

దీనిమీాద, వొకరితరవాత వొకరి కిద్దరికీ చిరునవ్వు వచ్చింది, దొంతరలుగా.

మళ్ళీ అంతలో గాంభీర్యం తెచ్చుకుని "నా మాట అలావుంచండి. పెద్దమ్మాయికి అతను సుతరామూ తగడండీ! దాన్నతను బతకనివ్వాడండీ" అంది రత్తమ్మ.

ఈ మాట అన్నప్పు డామెకంఠం గద్గదిక మయింది.

మంచు తెర కప్పిన తామరపువ్వు రేకల్లాగ ఆమెకళ్ళు చెమ్మగిల్లిపోయాయి.

ఇది చూసి, అతనూ ఆర్ద్రకంఠు డయి "గంగమ్మక్క మాట అలా వుండగా, మాఅమ్మకూడా నీమీాది కోపాన గంగమ్మక్కకి తాసికలు చెప్పి బాధపెట్టించదూ పెద్దమ్మనీ!" అన్నాడు జాలిగా.

ఈమాట వినీ వినడంతోటే "మీా అమ్మ కడుపు చల్లగా, వున్నమాట అన్నారండీ బాబు. అందరి వాలకమూ మీాకూ తెలుసునండీ! ఇక భయంలేదండీ! నా చిట్టితల్లి కీగండం గడుస్తుందండీ! నా బెంగ తీరిందండీ" అంటూ అతి ప్రేమగానూ, అతి వాత్సల్యంతోనూ అతని చేతులు గట్టిగా పట్టుకుని వూపిరి తీసుకుందామె.

దీంతో అతను ముగ్ధుడయినాడు.

అరమూతలు పడ్డ అతని కళ్లకి, జానకమ్మకీ గంగమ్మ కొడుక్కీ హస్తికీ మశకానికీ వున్నంత అంతరం కనపడింది.

పురోడాశం తీసుకువెళ్ళి కుక్కకి పెట్టినట్టున్నా తోచి స్వగతంగా సీత్కారం కలగ్గా కనుబొమ్మలు ముడిపడ్డాయి.

వెంటనే వొక నిశ్చయానికి వచ్చి “ఇక చాలు, అంతా నేను చక్కచేస్తాను. నువ్వు బెంగపెట్టుకోకు, వెళ్ళు. ఉత్తరాలు మాత్రం మాఅమ్మకోమాటు చూపించు” అంటూ తాను లేచి, బల్లమీది వుత్తరాలు చేతిలో వుంచి, ఆమెని లేవదీశాడతను.

ఆమె కళ్ళు ఆనంద విస్ఫారితాలయినాయి.

కాని, వుత్తరాలు అత్తగారికి చూపించడం మాట వచ్చాటప్పటికి, ఒకవైపునుంచి కార్యసిద్ధి అవుతూ వుండగా మరోవైపునుంచి కార్యహాని తరుముకువస్తున్నట్టు తోచి, మొదట ఆమె నిర్విణ్ణ అయిపోయింది.

అయినా, జగ్గప్ప మొగంమీది దృఢదీక్ష గుర్తించి మనస్సు కుదుటపరుచుకుని చివరికావుత్తరాలు మరోమాటు చూసుకుంటూ, అడుగులు మెల్లిగా వేసుకుంటూ వెళ్ళిపోయిందామె.

ఆమె గుమ్మం దాటేదాకా వుండి “చిన్నమ్మా” అని పిలుస్తూ తరవాత అతనూ విసురుగా వెళ్ళిపోయాడు.

౨

అరుగుమీద కూచుని జగ్గప్పా పురోహితుడూ జానకి పెళ్ళివిషయమే మాట్లాడుకుంటూ వుండగా, మోటారు

వచ్చి పోర్టికోలో ఆగింది.

"ఎప్పా డొస్తా" వనుకుంటూ లోగుమ్మంలో వెనుక చూస్తూ నుంచునివుండిన ముసలమ్మ, వాకిట అంగలో కారుదగ్గిరి కురికి "వచ్చావా అమ్మా?" అంటూ కారులో వుండగానే గంగమ్మ చేతులు పట్టుకుని ప్రేమ కుమ్మరించేసింది.

గంగమ్మ కొడుకుని కూడా తీసుకురావడం చూసి, జగ్గప్ప "ధాకీ మొస్తూనూదే వచ్చా" రనుకుంటూ తల పంకించుకున్నాడు.

"పూవమ్మల్లో మరెవరో వున్నారు. ముసుగు సరి చేసుకోనమ్మా" అని గంగమ్మకి మెల్లిగా చెప్పి, ఆమె కొడుకు, స్వయంగానే అవతలి తలుపు తెరుచుకుని దర్జాగా కారుదిగాడు.

ఈలోపున, కంఠం నొక్కుకుని, కళ్ళు తిప్పుకుంటూ "రంగి కూడా యివాళే వస్తోందే, మించిపోయినట్టూ" అని ముసలమ్మ సాగతీసుకుంది.

కొడుకు చెప్పిన మాటమీద సవరించుకోవా లను కునిన్నీ, యీమాట విని వులిక్కిపడి, సగంజారి పోయిన ముసు -గలాగే వుంచేసుకుని "అదెందుకే యిప్పుడు శనిలాగా?" అని మెల్లిగానే రుంజుకుంటూ కొడుకుకంటే నింపాదిగా కారుదిగింది గంగమ్మ.

కారు తిరగవేసుకుని కొడుకువచ్చి కలుసుకున్నాక, తల్లిబుజాన చెయ్యి వేసుకుని గోటుగా బయలుదేరిందామె.

వారు మెట్లమీద అడుగుపెట్టాటప్పటికి లేచివచ్చి “వచ్చారా” అని అక్కనీ, మేనల్లుణ్ణీ పలకరించాడు జగ్గప్ప.

గంగమ్మ, అందుకు జవాబుగా మొదట చిరునవ్వు మొలిపించుకుంది.

తరవాత “ఇవాళ, బండి అరగంట లేటు” అని చెప్పి, కొడుకేకేసి చూసింది; కాని అతను చిరునవ్వుమాత్రం ప్రసాదించి వూరుకున్నాడు.

ముగ్గురూ అరుగెక్కారు.

గంగమ్మా, ముసలమ్మా సింహద్వారం దగ్గిరనే నుంచోగా, గంగమ్మ కొడుకు జగ్గప్ప కెదురుగా నుంచున్నాడు.

జారిపోతోందా అన్నట్టు వొదులు వొదులుగా బిళ్ళ గోచీ పెట్టి పంచె కట్టుకునీ, దానిమీద మోకాళ్ళదాకా పల్చని బెంగాలీ లాల్చీ వేసుకునీ, దానిమీద హిందూస్థానీ పొట్టికోటు తొడుక్కునీ, నెత్తిన లేసుగుడ్డ టోపీ పెట్టుకునీ వున్నాడతను.

బీడీ వొకమాటు నోట వుంచుకుని పీలుస్తూ, వొకమాటు తీసేసుకుంటూ, మధ్యమధ్య రకరకాలుగా పొగ విడుస్తూ, ప్రెంచి కట్టింగు మీసాలు కూడా సవరించు

కుంటూ పోజుమీద పోజుకూడా మారుస్తూ వున్నాడతను.

"ఈవిడ మా పెద్ద అక్కగారు. ఇతను మా మేనల్లుడు" అంటూ వారిని పురోహితునికి పరిచయంచేశాడు జగ్గప్ప.

"చిత్తం చిత్తం, అక్కయ్యగారినిచూసిపదేళ్లయింది. అప్పుడయినా, అప్పుడే నాకు తమ ఆశ్రమం లభించడం వల్ల కొత్త అయిపోయింది. నాటికి నేడూ మళ్లీ వారి దర్శనం. చాలా సంతోషం" అని ఫ్రాగీస లాడుతూ బదులుచెప్పాడు పురోహితుడు.

"మొన్నటి దాకా కలకత్తాలో చదివాడు; కాని ప్రస్తుతం కాశీలో చదువు తున్నాడితను"

మళ్ళీ "చిత్తంచిత్తం" అని జగ్గప్పకి వినయం నివేదించుకుంటూనే గంగమ్మ కొడుకేసి తిరిగి "మీ పేరేవరు నాయనా?" అనడిగాడు పురోహితుడు.

"రామేష్" అని చెప్పాడు గంగమ్మకొడుకు.

అరవై యేళ్ళ పురోహితున కిది తెనుగు జాతిలో విన పడి వుండని పేరు.

ఉలిక్కిపడ్డా డతను.

ఇది గుర్తించి, చుర చుర చూసి, మొగం పక్కకి తిప్పుకున్నాడు జగ్గప్ప.

దాంతో కొంచెం ఘాబెక్క "యేమిటి నాయనా?" అంటూ చెవు లోరజేసుకుని మళ్లీఅడిగాడు పురోహితుడు.

"రామేష్" అన్నాడు కరుగ్గా, గంగమ్మ కొడుకు.

ఈ మాటు కొంచెం పెంకితనం కనపరిచాడతను.

పైగా, యీమాటు పేరు చెప్పినప్పుడు షకారం కొంచెం దీర్ఘంగా పలికి, దాంతో చిన్న యీలవంటి సన్నని ధ్వని కూడా పుట్టుకువచ్చింది.

జగ్గప్ప తనలో నవ్వుకున్నాడు.

రెండుమాట్లు విన్నా ఆపేరేమిటో అర్థం చేసుకో లేక, గంగమ్మకేసి తెల్లపోయి చూసింది ముసలమ్మ.

"వొట్టి కూపకూర్మాలు" అన్నట్టు మొదట కొడు క్కేసి సగర్వంగా చూసి, తరవాత, తన అలతి నవ్వుతో ముసలమ్మ మొగం పులిమింది గంగమ్మ.

"బాగుంది నాయనా" అనే రామేషుని అభినందించి, ముసలమ్మకేసి చూస్తూ "తాతగారి పేరు —" అంటూ మాట తేల్చేశాడు పురోహితుడు.

అది పుండుమీద కారప్పుగుండ కొట్టినట్టయింది ముసలమ్మకి.

దాంతో "మధ్య నువ్వేమిటయ్యోయ్?" అన్నట్టొక చురుకుచూపు పురోహితునిమీద పారేసి, ముసలమ్మ ధుమధుమ లాడుతూ మొగం పక్కకి తిప్పుకుంది.

ఈసందుబాట్లో, రామేష్ ఉ "ముసుగు సరిజేసుకో" అన్నట్టు తల్లికేసి చురుగ్గా చూడడమూ, కంగారు

పడుతూ ఆమె మునుగు ముందుకి లాక్కోడమూ గబ గబా జరిగిపోయాయి.

అది కూడా చూసి మెరుపు కొట్టినట్టయి, పురోహితుడొక్క అడుగు వెనక్కివేశాడు.

"ఇక వీళ్ళ నిక్కడ వుండనివ్వడం మంచిది కా" దని వూహించి, జగ్గప్ప, లోపలికి పద మందా మనుకుంటూ వుండగా "ఇదిగో, వదినగారే! ఎన్నాళ్ళ కెన్నాళ్ళకీ! దయచెయ్యండి, దయచెయ్యండి" అంటూ వూచలాగ వచ్చి, రత్తమ్మ, గంగమ్మ చెయ్యిపట్టుకుని లోపలికి తీసుకువెళ్ళింది.

"రావోయ్! నాయనా!" అని పిలుస్తూ వారి వెనక ముసలమ్మా, వొక్కపీల్పు పీల్చి బీడీ పోర్టికోలోకి విసిరేసి ముసలమ్మ వెనకనే రామేష్ ఊ లోపలికి వెళ్ళారు.

చిరునవ్వు నవ్వుతూ పురోహితు డేదో అనబోయాడు: కాని అంతకి ముందే "చిన్నక్కయ్యగారు కూడా వస్తున్నారు, పెద్దస్టేషనుకి వెళ్లు" అని డ్రయివరుకి ఆజ్ఞాపించి, కూడారమ్మని పురోహితుణ్ణి కళ్ళతో పిలిచి, సన్నజాజిపాద కేసి దారితీశాడు జగ్గప్ప.

"చిత్తం" అంటూ వినయం కనపరిచి జగ్గప్ప కొంచెం అవతలకి వెళ్ళేదాకా నుంచుని, తరవాత బర్రుమనిపించుకుంటూ కారు నడిపించుకు పోయాడు డ్రయివరు.

# 3

గంగమ్మా రంగమ్మా వచ్చింది పెళ్ళికూతురు చూపులకే గాని, ఆరాత్రి భోజనాల బంతి పెళ్ళిబంతిలాగే వుంది.

ముసలమ్మా గంగమ్మా రామేష్ ఊ వొక పక్కనీ, జగ్గప్పా రత్తమ్మా జానకీ అన్నపూర్ణా, రంగమ్మా ఆమె కొడుకు రామేశమూ వొక పక్కనీ కూచున్నారు.

"ఈయేర్పాటు ఘూఅమ్మదా?" అని రత్తమ్మని కళ్ళతో అడిగి, జగ్గప్ప, మొగం వంచుకుని ముసిముసి నవ్వులు నవ్వుకున్నాడు.

"మొగపెళ్లివారు కామోసు నాయనోయ్" అన్నట్టు కొడుకేక్కేసి చూసి, రంగమ్మ, కళ్ళల్లోనే నవ్వుకుంది.

రామేష్ కేసీ, గంగమ్మకేసీ, కొంటె చూపులుగానూ ముసలమ్మకేసి కోరచూపులుగానూ, అన్నపూర్ణ నేత్రావధానం చేస్తోంది.

చూపు లిటే వుంచి గంగమ్మా రామేష్ఊ హిందీలో మాట్లాడు కుంటున్నారు.

అది చూసి "మీావియ్యాపు రాలెంత తెలివయిందో చూసుకోం" డన్నట్టొకమాటూ "మీా అల్లు డెంత గొప్పవాడో తెలుసుకున్నారా?" అన్నట్టొకమాటూ, ముసలమ్మ, జగ్గప్పని విడిచి రత్తమ్మనీ రత్తమ్మని విడిచి జగ్గప్పనీ డేకాయించినట్టు చూస్తోంది.

ఇది యిలా జరుగుతూ వుండగా, అందరికీ వ్యంజనాలూ అన్నమూ వడ్డించి, రామేష్‌కి మాత్రం గోధుమ రొట్టెలూ, బంగాళాదుంపల వేపుడూ, పంచదారా వడ్డించింది వంటలక్క.

అందుకే జగ్గప్ప వింతపడుతూ వుండగా "ఇప్పణ్ణుంచీ అలవాటు కాకపోతే ముందుముందు కష్టం, జానకమ్మకి కూడా రెండురొట్టెలు వెయ్యనమ్మా" అని పురమాయించింది, ముసలమ్మ, వంటలక్కకి.

అది విని యీబంతివా రందరూ యేకకాలంలోనే చకితు లయినారు.

ఎగిరిపడి అన్నపూర్ణ జానకమ్మ కేసి చూడగా, జానకమ్మ, ముసలమ్మ మొగాన చూపులతో మెటికలు విరిచి మొగం వంచుకుంది.

జగ్గప్పా, రత్తమ్మా లోపల్లోపల నవ్వుకున్నారు.

రంగమ్మ వారి యింగితం కనిపెట్టసాగింది.

ఒక్క నిమిషం గంభీరంగా గడిచిపోయింది.

ముందొకమాటు రామేశం కేసి కొంటెచూపు చూసి, కంఠం కూడా సవరించుకుని, తరవాత రామేష్‌ను వరస పెట్టి పిలిచి మెల్లిగా ప్రారంభించాడు జగ్గప్ప.

"నీకు రొట్టెల అలవా టెప్పణ్ణుంచోయ్?"

"కలకత్తా వెళ్లినప్పణ్ణుంచీనీ"

“ఎందు కయిందీ?”

“దాని కది కాలేదు, కోరి నేనే చేసుకున్నాను”

“ఎందుకోసం?”

“వెధవది, వరి అన్నంలో యేముంది మామయ్యా?”

“మరి కది యివాళ కొత్తటోయ్?”

“పాత అయితే మాత్రం తెలిశాక కూడా తప్పు చెయ్యమా?”

“ఇది తప్పే అంటావా?”

“ఇంకా సందేహమా?”

“ఎంచేతా?”

“ఉత్తరదేశంలో వరి అన్నం యెవరూ తినరు కనక”

“అయితే?”

“అది వో - ట్రి తుక్కు. పశువుల కయినా పనికి రానిచెత్త”

రంగమ్మ, గంగమ్మ విస్తరికేసి చూసింది.

అది యీటెతో పొడిచినట్టు కాగా గంగమ్మ అందుకుని “నాయన చెప్పినప్పణ్ణుంచీ నేనూ గోధుమరొట్టెలే తింటున్నాను; కాని మీరు దేవుళ్ళాడిపోతా రని యిక్కడ మాత్రం వరిఅన్నమే తింటున్నాను.” అని రత్తమ్మకి చెప్పి. రంగమ్మకేసి యెర్రగానూ, కొడుక్కేసి విజయగర్వంతోనూ చూసింది.

అందరూ ఆమెని చూసి వూరుకున్నారు.

ఉండుండి "ఉత్తరదేశంవాళ్ళకీ మనకీ యేమి సాపత్య మోయ్ దీక్షితులూ?" అని మళ్ళీ అడిగాడు జగ్గప్ప.

"సాపత్యం లేకపోబట్టే మనం యిలా వున్నాం"

"వాళ్ళ విశేషం యేమిటీ?"

"వాళ్లే నికరమైన హిందువులు. మనం కూడా గోధుమరొట్టెలు ప్రారంభించినప్పుడే వారితో సమాన మవుతాం"

"అక్కడ ముస్లిములుకూడా గోధుమరొట్టెలే తింటారు కామోసు మరి?"

ఇలా అడిగి జగ్గప్ప రామేశంకేసి కళ్లు చికిలించు కుంటూ చూశాడు; కాని యిందులోవున్న విశేషం గుర్తించలేక — అసలు, విశేషం యేమయినా వుందేమో అనయినా ఆలోచించకుండా "అవును, తింటారు" అనేసి వూరుకున్నాడు రొమేష్ ఉ.

రామేశం మేనమామకేసి చూసి మందహాసంచేశాడు.

వడ్డన పూర్తి కాగా, భోజనా లారంభమైనాయి.

అందరికీ మామూలుగా వడ్డించి, రొమేష్‌కి నెయ్యి వెయ్యాలో అక్కర్లేదో, వేస్తే యెక్కడ వెయ్యాలో తెలవక అతని దగ్గిర నుంచుని వుండిపోయింది వంటలక్క.

అది విడ్డూరంగా కనపడగా యీాబంతివా రందరూ

రెప్పవెయ్యకుండా అటు చూశారు.

రామేశ్ కూడా చూసినవాడు “అక్కర్లేదే” దన్నాడు.

ఇది విని యువతులిద్దరూ కూడా నవ్వుకున్నారు.

అంతటితో నాగుకోలేక, వెంటనే అందుకుని “ఉత్తర దేశంవాళ్ల దృష్టిలో నెయ్యికూడా వట్టి తుక్కేనా ఏమిటోయ్!” అనేసింది, కొత్తగా రత్నమ్మ.

దీనిమీద రంగమ్మ నావంక సాగదీస్తూ సాకల్యంగా చూసుకున్నారు.

నెయ్యి లేకుండా భోజనం చెయ్యడం మానలేనట్లే ఆగాయిత్యంగానే కనపడింది. దాంతో “ఏమిటుటో నాయనా” అన్నమాట నాలుక చివరికి కూడా తెచ్చుకుంది; కాని ఏమంటే ఏమోనని సాహసించ లేక గంగమ్మకేసి బిక్కు-బిక్కు-మంటూ చూసింది.

అది అన్నపూర్ణకి లోకువ నిచ్చింది.

వెంటనే ఆమె అందుకుని “గొడ్డుటితినడం అలవాటు చేసుకోమన్నట్టే, నెయ్యి లేకుండా భోజనం చెయ్యడం కూడా అలవాటుచేసుకోమంటావా ఏమిటి నాన్నమ్మా, అక్కయ్యనీ?” అంటూ సాగతీసుకుంది.

దీని మీద పకాలుమని నవ్వురాగా, అతికష్టంమీద ఆపుకోడంలో రంగమ్మకి బాగా కోపం వచ్చింది.

జగ్గప్ప కంఠం బిగించుకునీ మూతి బిడాయించుకునీ నవ్వాపుకోగా, రామేశం దగ్గుతో కలిపి నవ్వేశాడు.

"మహాభాగా అడిగావు" అన్నట్టు తల సుతారంగా పంకించుకుంటూ చిన్నకూతుర్ని మెప్పుగా చూసింది రత్తమ్మ.

మొదట "యేదో పోనిస్తూ" అన్నట్టూరుకున్నాడు; కాని, రామేష్ ఉ, చివరికి కొంచెం వుడికినట్టయి తల్లితో హిందీలో యేమిటో అన్నాడు.

ఇదంతా గంగమ్మకి వుక్రోషం కలిగించింది.

ఊరకే చుట్టపు చూపుగా మాత్రమే వచ్చివుంటే, ఆమె కూడా, హిందీలో యెంతెంతేసి మాట లయినా అనేసి వుండును: కాని, సమయం కాక పస్తాయించి వూరుకుంది.

అప్పటికీ "మూడుముళ్ళూ పడనియ్యి తగిన జవాబు చెబుతాను నీ" కన్నట్టు రత్తమ్మకేసి వోరగా కోర చూపులు చూసింది.

అంతటితో కూడా వూరుకోలేక, చివరికి "నా నాయనకి తెలిసినట్టేవరికి తెలుసూ? అతనికి వంకలు పన్నాలంటే యెంతవాళ్ళు కావాలీ?" అంటూ కళ్ళు తిప్పుకుని ముసుగు మరింత ముందుకి లాక్కుంది.

దీంతో పరిసరాలు కలుషితా లయినట్టు కనపడ్డాయి.

ఈ సంభాషణకి అతీతురాలయి వున్న వంటలక్క అది పసికట్టేసింది.

రసభంగం కావచ్చు నని శంకించి, ఆమె, వెంటనే "చింతకాయ పచ్చడి, చింతకాయ పచ్చడి" అనడుగుతూ యెవరికీ వడ్డించకుండానే బంతి అంతా గిర్రున తిరిగేసి తుర్రుమని వంటింటోకి చక్కాపోయింది.

ఇది సరిగా పనిచేసింది.

మంత్రించినట్టు అందరి ముఖాలూ విచ్చాయి.

ముఖ్యంగా, రమేష్ మనస్సు కొంచెం వురకలు వేసింది.

వెంటనే బదులు తీర్చుకోవాలని వుబలాటపడి, అతను "చింతకాయ పచ్చడికీ నువ్వుల నూనెకీ జతకదా, మరి నువ్వు నెయ్యి వేయించుకున్నావేం!" అని అన్నపూర్ణ మీద పరియాచకం విసిరాడు.

"పోనీ, నువ్వు చింతకాయపచ్చడి అయినా వేయించుకున్నావు కావేం!" అని అన్నపూర్ణ బదులు తీర్చింది.

"దొరికిపోయావు" అన్నట్టు అవ్యవధానంగా అందుకుని "పచ్చడి పచ్చడి" అంటూ రాచ్చిప్ప చూపించడమే గాని వడ్డించడం యేదే!" అని గంగమ్మ ముదలకించింది.

దీనిమీద ముసలమ్మ విజయగర్వం స్థాపించుకోగా రంగమ్మ "మొగపెళ్ళివారిక వచ్చిన పాట్లుని" అన్నట్టు కొనక్కేసి చూస్తూ అలవోకగా చిరునవ్వు నవ్వుకుంది.

ఇలాగ, మొత్తానికి, పరిసరాలు మళ్ళీ మామూలుస్థితికి వచ్చేశాయి.

దీంతో, నిలిచిపోయిన జగ్గప్ప ధోరణి కూడా మళ్ళీ మామూలు స్థితికి వచ్చేసింది.

"అయితేనూ?" అంటూ మళ్ళీ అందుకున్నాడతను.

"రామేష్ అన్నావేమిటోయ్ నీ పేరు?"

"అవును మామయ్యా"

"ఏం రామేశం అన్నపేరు పలికిస్తుంది కాదూ?"

"అందులో అర్థం లేదు మామయ్యా! రాముడికి ఈశ్వరుడేమిటి, తెలివితక్కువ కాకపోతే?"

"వ్యుత్పత్తి అంతా పెళ్లగించేశావే!" అన్నట్టు రామేష్ కేసి వెటకారంగా చూశాడు రామేశం.

"మరి రామేష్ అంటే యేమిటీ?"

"లక్ష్మీదేవికి భర్త అన్నమాట"

"అమ్మయ్యా" అన్న ట్టూపిరిలేసుకుంది జానకి, అన్నపూర్ణకేసి చూస్తూ.

విశాఖపట్నంలో తహస్సీలుదారుగా వున్న జగ్గప్ప తమ్ముడి కూతురి పేరు లక్ష్మీదేవి. ఆమె యూనివర్సిటీ కాలేజీలో రెండో సంవత్సరం చదువుతూ వుండడమూ, తండ్రి ఆమెని రామేష్‌కివ్వాలని ప్రయత్నిస్తూ వుండడమూ, కోడలు నలుపయితే కులం అంతా నలుపవుతుం

దన్న భయాన గంగమ్మ తికమకపడ్తూ వుండడ — మూ అందతా మరో చిన్నకథ.

జానకీ అన్నపూర్ణా ఆగొడవలో వుండగా "ఏ భాష అదీ?" అనడిగాడు జగ్గప్ప.

"సంస్కృతం" అన్నాడు రామేష్, ఇంగ్లీషు పండితుల వుచ్చారణలో.

జగ్గప్ప ప్రకాశంగానూ, రామేశం స్వగతంగానూ "ఆ" అని వాక్యం పూర్తి చేసుకుని, అవధారించి, వొకరి కేసి వొకరు చూసుకుని వాక్యం పూర్తి మందహాసం చేసుకున్నారు.

తరవాత "రామా+ఉష్ ఊనా?" అని తాపీగా అడిగాడు జగ్గప్ప.

"అవును"

"రామా" అంటే?"

"లక్ష్మి అన్నమాట ఉష అన్నది యూరోప్ సంస్కృతి"

"రమా? రామా?"

"ఉత్తర దేశంలో రాతలో రమా అనే వుంటుంది; కాని పలుకబడి రామా అని"

"ఉన్నది వున్నట్టే పలికితే యేం?"

"పలకరాదు. సంస్కృత భాషా సంప్రదాయం ప్రకారం "రామా" అని పలకాలి. మన వాళ్ళకి హ్రస్వాకారం యెలా పలకాలో తెలియదు"

"అయ్యో!"

"అయ్యో అంటే! ఈవిషయంలో మనలో మహా మహా వ్యాకరణ శాస్త్రవేత్తలం అనుకునేవాళ్లుకూడా ఉత్తరదేశపు హీనజాతులపాటయినా యెరగరు"

"బాగుంది .....అయితే, ఆ ఆలు యెలా పలకాలంటావోయ్?"

"ఒ ఆ" అని

చకితుడై రామేశంకేసి చూస్తూ అలవోకగా నవ్వాడు జగ్గప్ప.

రామేశం రొమేష్‌ని వింతచూపులు చూశాడు. కాని యీరెండూ పూర్తికాకుండానే అందుకుని "మరి అంత తెలిసినవాడు కదా, "ఒ ఆ అని" అంటా డేమిటి బావ, నాన్నారూ? ఒ ఆ, ఒని ఒనాలి కాదండీ?" అ నడిగింది అన్నపూర్ణ.

హాలంతా పకపకలు కమ్మేశాయి.

ఒక్క క్షణం వూరుకుని "అయితే మాత్రం, రొమేష్ అనడం యెందుకూ? రొమేశం అనవచ్చునే?" అని మళ్లీ అడిగాడు జగ్గప్ప.

దానిమీద "కోశం పాశం లేశం" అన్నట్టు యీశం యేమిటి మామయ్యా?" అని కొంచెం వెటకారంగా బదు లడిగాడు రొమేష్.

“ఎంత గొప్ప ప్రశ్న వేశాడో నాయన చూసుకో” అన్నట్టు సగర్వంగా చూసింది ముసలమ్మకేసి గంగమ్మ.

అది చూసి “హుఁష్” అంది అన్నపూర్ణ వంటింటికేసి చూస్తూ, పిల్లి వచ్చినట్టూ, దాన్ని గదుముతున్నట్టూనూ.

ఉలిక్కిపడిచూసి, రత్తమ్మా రంగమ్మా చిరునవ్వు నవ్వుకుంటూ, మొగాలు వంచుకున్నారు.

అన్నపూర్ణ సమయజ్ఞతకి చాలా ఆనందించాడు; గాని జగ్గప్పకి అంతటితో తృప్తి కాలేదు.

“అయితే, నువ్వీ తెలుగుపాఠా లన్నీ సాధించుకో తలచుకున్నా వన్నమాటా?” అని కొంచెం నిష్ఠురంగా అడిగా డతను రామేష్ని.

“అదీ అడగవలసిన మాట” అనుకున్నాడు, మొగం వంచుకుని రామేశం.

ఈమాటతో రామేష్కి చిరాకు పుట్టింది.

పైగా, రొట్టె విరుచుకుంటూ, అందుకోసం వంచుకున్న మొగం పైకెత్తుకోకుండానే “అన్నమాట” అనేశాడు, నిర్లక్ష్యంగా అతను.

దీంతో, రత్తమ్మకీ జగ్గప్పకీ హృదయాలు నిండిపోయాయి; కాని కడుపులు నిండక, కొంత సేపు వ్యగ్ర చిత్తంతో భోజనం చేశారు.

జానకమ్మ వికారం వస్తున్నట్టు బాధపడుతూ, కళ్లు మూసుకుని, మొగం పైకెత్తుకుని గోడకి చేరబడిపోయింది.

ఇదంతా పరీక్షిస్తూ చిన్న రంగమ్మ, కొంచెం ప్రశ్నార్థకదృష్టులతో తన ఆశాదృక్కులు మిళితంచేసింది.

ఈసమయానికి చాప తెచ్చి, అందరికీ అన్నంలోనూ, కొందరికి గిన్నెలలో కూడానూ వడ్డించింది "ఉప్మాక్కి" అని రావేష్కు చిన్న పురుగులాంటి గింజను గనముగా అనని బేజారయిపోయి, మొగిని పంటింటో పడింది వంటలక్క.

"ఏమా శాకా?" అన్నట్టు రత్తమ్మ చూడగా "నువ్వు రుచికో" అన్నట్టు బదులు చూసి "చాలా బాగుంది, చాలు పుచ్చుకోవోయీ" అని రావేష్ని ప్రోత్సహించాడు జగ్గప్ప.

"చాలు పుచ్చుకుంటే వైద్యం సరిపోతుంది, పుచ్చుకో నాయనా" అని ముసలమ్మ కూడా చెప్పింది.

అయినా రావేష్డు అందు కంగీకరించలేదు.

అంతటితో పూరుకోక, మొదట, ధుమధుమలాడాడు.

తరవాత "పథపచింతపండు దేశం, దరిద్రం "అంటూ చెండుకున్నాడు.

నిర్విణ్ణుడై "అదేమిటోయ్?" అనడిగాడు జగ్గప్ప.

"ఈ చింతపండు వాడకంవల్ల, ఉత్తరదేశంవాళ్ళు, మనవాళ్ళని పురుగులకింద కట్టేశారు మామయ్యా"

"ఎంచేతో?"

"రక్తం విరిచేస్తుంది చింతపండు"

"మరి వాళ్ళ గుడుగుడు ముద్దా, భంగూ మంచివా?"

"దీని కేం చెబుతా" వన్నట్టు కోరచూపులు చూశాడు రామేశం.

కాని భోజనం తొందర నటిస్తూ బదులు చెప్పడం మానుకున్నాడు రామేష్.

అయినా పూరుకోక జగ్గప్ప రెట్టించాడు.

"వాటిలో నాకు తప్పు కనబడలేదు మామయ్యా! పైగా, అవి వైభవానికీ భోగానికీ గొప్ప గుర్తులనికూడా చెప్పవచ్చు. ఎంచేతంటే, వాటిలో చాలా విలువయిన వస్తువులు పడతాయి"

"నీకూ వాటి అలవాటుందా మరి?"

ఇదివిని జానకి చకిత కాగా, అన్నపూర్ణ, తానూ ఆ మాట నిక్కచ్చిగా అడుగుతున్నట్టు చూసింది.

"దొరికిపోయాడు" అన్నట్టు తల్లికేసిచూసి రామేశం చిరుదగ్గు నటించాడు.

"కొంపతీసి అయిందనేస్తాడేమో" అని గంగమ్మ కొడుకేసి బిక్కు బిక్కు చూసింది.

ముసలమ్మ కూడా చాలా ఆదుర్దాపడిపోయింది.

అప్పటికి నెమరు తిరగ్గా "అక్కడి శీతోష్ణస్థితి కవి



6 - 4

అవసరం మామయ్యా" అన్నాడు చివరికి రామేష్.

"అలాగే, యిక్కడి శీతోష్ణస్థితికి చింతపండు అవసర మేమో?"

ఇలా అడిగి మేనమామ తనకేసి నిలవ తీస్తున్నట్టు చూడగా, బుర్రవంచుకుని, రామేష్ ఉ, భోజనం తొందర నటించాడు.

రామేష్ లాగ కాక, జగ్గప్ప, నిజంగానే అప్పుడు భోజనం తొందర అనుభవించాడు.

ఒక్కక్షణం నిశ్చలంగా భోజనమున్నూ చేశాడు.

తరవాత మళ్లీ మెల్లిగా అందుకున్నా డతను.

"అక్కడివాళ్లు ఆసపాకులూ, గుమ్మిడాకులూ పులుసులో వేసుకుంటారు కాదుటోయ్?"

"ఆ, వేసుకుంటారు, ఏం వేసుకుంటే?"

"అబ్బే నాకేం? వాళ్ళేమి వేసుకోడాని కయినా మనలాగే స్వతంత్రులు. ఆ రుచే నీకూ అలవాటయిందేమో తెలుసుకుందా మని — అంతే"

జవాబు చెప్పలేక, రొట్టెముక్క కొంచెం పెద్దదిగా విరిచి నోట పెట్టుకున్నాడు రామేష్.

"అక్కడి బ్రాహ్మలు చేపలు తింటారు కాదూ?"

ఈ మాట తల్లికేసి చూస్తూ అడిగాడు జగ్గప్ప.

"అవును, తింటారు. తినక వాళ్ళకేం? శాస్త్రంలో

తినవచ్చు ననే — కాదు — తినమనే వుందిట. మనవాళ్లు వుల్లిపాయలు తింటారు, అది శాస్త్రనిషిద్ధంట"

కొడుకిలా చెప్పగా, గంగమ్మ "ఏం, తీరిపోయిందా!" అన్నట్టు తల పంకిస్తూ జగ్గప్ప కేసి చూసింది.

జగ్గప్ప అది కనిపెట్టాడు.

వెంటనే అతను కూడా తలపంకించి "శాస్త్రం నువ్వు చూశావా?" అనడిగాడు.

"లేదు, చూసినవాళ్లు చెప్పారు"

"తినగూడదని, చూసినవాళ్లు యిక్కడా చెబుతున్నారేమో మరి!"

"ఇక్కడి పండితులూ వొక పండితులేనా?"

దీనిమీద గంగమ్మ కేసి చూస్తూ "అయితే, ఆ విషయంలో నువ్వు కూడా — అక్కడి వాళ్ళతో పాటు — శాస్త్రసమ్మతంగానే — అని తలపూపుకుంటూ చూపులతోటే మాట పూర్తి చేశాడు జగ్గప్ప.

ఇది విని రామేష్ కేసి చూసి జాలికి వెలపరించుకుంది. వొళ్ళు జలదరించుకుంటూ మొదట కళ్ళు మూసుకుని, తరవాత, రామేష్ కేసి చురుకూచురుకూ చూసింది అన్నపూర్ణ.

రంగమ్మా, రామేశమూ అపవారించి ముక్కులు బిడాయించుకున్నారు.

"ఏం, మనమడుగారి వరస బాగుందా?" అన్నట్లు ముసలమ్మకేసి చూసి తల అడ్డంగా వూపుకుంది రత్తమ్మ.

నోరు తెరుచుకుని ముసలమ్మ గంగమ్మకేసి ఆత్రంగా చూసింది, కొయ్యాయిపోయి.

అప్పటికి, రామేష్షుడు, తల్లియింగితం గుర్తించి జవాబు చెప్పడం మానేసి, కుడిచేత్తోటే గళాసు అందుకుని మంచినీళ్లు పుచ్చుకోడం తొందర నటించాడు.

ఇది జగ్గప్పకి మరీ అపస్మారంగా కనపడింది.

చకితుడై రామేశం తనకేసి చూడ్డంవల్ల అతను కొంచెం వుద్రిక్తుడున్నూ అయినాడు; కాని అది సమాళించుకుని, మెల్లిగానే అందుకుని "భోజనం చేశాటప్పుడు కూడా ఉత్తరదేశంవాళ్ళు కుడిచేత్తోటే మంచినీళ్ళు పుచ్చుకుంటారా యేమిటోయ్?" అనడిగాడు రామేష్షని.

"అవును, పుచ్చుకుంటారు. అక్కడివాళ్లు, ఎప్పుడూ, యేదీకూడా యెడమచేత నోట వుంచుకోరు"

"కాళాయినుంచో, యేటినుంచో, నూతిలోనుంచో మంచినీళ్లు పట్టుకునేటప్పుడూ, రొట్టెలు చేసుకునేటప్పుడూ కూడా యెడమచెయ్యి తగలనివ్వరుకామోసునేం వాళ్లు!"

రామేష్షుడు మొగం వంచుకుని వూరుకున్నాడు.

రంగమ్మా రామేశమూ ఇది గమనించివుండనట్టే నటించారు; గాని వాళ్ళ మొదటా-యిలాంటి సంభాషణ

వచ్చినందుకు గంగమ్మ చాలా యిదయిపోయింది.

అది ములుకునాటినట్టు కాగా, ముసలమ్మ "అదే మిత్రా అలాంటి వికటప్రశ్నలు వేస్తావూ?" అని నిష్ఠురంగా అడిగింది జగ్గప్పని.

దానిమీద "లేదమ్మా లేదు, ఏదో కులాసాగా — మనం ముక్కూ మొగమూ యెరగని దేశం కాదూ అదీ? అంచేత, అక్కడి ప్రజల గొప్పతనమూ వైభవాలూ విని ఆనందిద్దామని — పోనీ, యిక వెయ్యనులే" అని సద్దిచెబుతూ మొగంవంచుకున్నాడు జగ్గప్ప.

కాని, అవ్యవధానంగా అందుకుని, అన్నపూర్ణ "పాపం, చూడసవాడు బావ యేం చెప్పగలడు, నేను చెబుతాను వినండి నాన్నారూ! మరేం? మొదట యిద్దరాడాళ్లు యెదురెదురుగా కూచుంటారండీ. ఇంటో రెండో ఆడది లేకపోతే మొగుడూ పిల్లాలే అలా కూచుంటారండీ. ఊతంకోసం ఆయిద్దరూ యెడమచేతులు కింద ఆనుకుని, కుడిచేతులతో పిండిపిసికి ముద్దలు చేస్తారండీ. తరవాతా? వాటిలో వొకముద్ద వొకళ్ల చెంపమీద వొకళ్లుంచుకుని అయిదు వేళ్ళ ఆనవాళ్ళూ బాగా అంటే దాకా ఫెడీఫెడీ చరుచుకుంటారండీ" అని తండ్రికి చెప్పి "కదూ, నానమ్మా" అంటూ ముసలమ్మని బెల్లించింది.

ఈబంతిలోవాళ్లందరూ విరగబడి నవ్వుకున్నారు.

గంగమ్మ విషపునవ్వు నవ్వింది.

రామేష్టుడు చాలలేని నవ్వు నవ్వాడు.

దీంతో, వుడుకుమోత్తనం రాగా "నువ్వు చూసొచ్చావు లంజికానా" అని ధుమధుమ లాడుతూ మొగం ముడుచుకుని, ముసలమ్మ, ఉప్పుపిండీ వంకాయ పులుసు పచ్చడీ గబగబా కలిపేసింది.

ఒక్క నిమిషం నిశ్చలంగా వెళ్ళిపోయింది.

పరమాన్నం వెండిగిన్నెలతో తెచ్చి అందరికీ విస్తళ్ళ దగ్గిర వుంచింది పంటలక్క.

మళ్ళీ మళ్ళీ వేయించుకుని అందరూ ఆప్యాయనంగా పుచ్చుకున్నారు; కాని రామేష్టుడు, కాస్తకాస్త చొప్పున రెండుమాట్లు చప్పరించి, గిన్నె దూరంగా పెట్టేశాడు.

అది అతనికి సయించలేదని గుర్తించి, గంగమ్మ, మరోగిన్నెతో పాలు తెమ్మని పుచ్చుకోమంది.

హిందీలోనే అంది పుచ్చుకోమని.

దాంతో, యెక్కడలేని రుచీపుట్టుకువచ్చింది రామేష్టుకి.

వెంటనే ఆగిన్నె కూడా కుడిచేత్తోటే అందుకుని, మధ్య మధ్య వూదుకుంటూ నిశ్శేషంగా పుచ్చేసుకుని, హిందీవూతపదంతో గ్రుడున తేన్చి, తన భోజనం అయిపోయినట్టు సూచిస్తూ గోడపీటకి చేరబడ్డాడతను.

భోజనం అయిపోయాక, తక్కినవాళ్లింకా తింటూనే

వుండినా, వ్వారికే కూచోడం తన కొడుకు దగ్గాకి భంగకరమని వ్యాహించి, గంగమ్మ “నీభోజనం అయిపోయింది వెళ్లిపో నాయనా” అని హిందీలో చెప్పింది.

అదేమిటో మెరక్కపోయినా, రామేష్ ఉ యిక అక్కడే బీడీ అంటిస్తాడేమో అని శంకించి, జగ్గప్ప కూడా “నీభోజనం అయిపోయినట్టుంది వ్వారికే కూచోడం యెందుకూ, లేవ్వోయ్” అన్నాడు.

ఈమాట వినడమే తడువుగా వెండికంచంలోనే చెయ్యి కడిగేసుకొని, కట్టుకున్న అడ్డచారల లుంగీ ఆకంచానికి రాసుకునేట్టు బయలుదేరి, జేబులో చెయ్యిపెట్టి అగ్గిపెట్టే బీడీ తీసుకుంటూనే ఛాంచలాగ చక్కా-పోయాడు రామేష్.

“మానాడి యెదట నువ్వెంత గొడవురా పక్షీ” అన్నట్టు రామేశంమీద వోక నిరాసక్తంచూపు విసిరేసి, గంగమ్మ దగ్గాగా భోజనం అందుకుంది.

౪

తాంబూలచర్వణం చేసుకుంటూ జగ్గప్ప మేడమీదికి వచ్చాటప్పటికి, గుప్పుగుప్పున బీడీపొగ పీలుస్తూ, అతిదగ్గాగా రామేశాన్ని టేబులుగా అనుకుంటూ “జాసికినాగొస్తున్నా టికాని” అని కళ్లతో హెచ్చరిస్తున్నట్టు చూస్తూ, అతి

దర్జాగా పచారుచేస్తున్నాడు రొామేష్.

సోఫాలో కూచుని వార్తాపత్రిక చూస్తూ, వొక్కొక్క ప్రశ్న వినిపించుకొనే వినిపించుకోక, వినిపించుకున్నా వొక్కొక్క ప్రశ్నకి జవాబు చెప్పక, చెప్పినా ఆదర్శాను మించిన తిరస్కారంతో వుండుండి సగంసగంమాటలతో వినపడీ వినపడకుండా బదులుచెబుతూ, మధ్యమధ్య నసాళం అంటే జవాబు తోచక బుర్రతిరిగి పోయేలాగ గదుముతున్నట్టు యెదురు ప్రశ్నలు వేస్తూ, "కాకి ముక్కుకి దొండపండులాగ జానకి యేమిటి నీకేమి టిరా పకీరూ" అని వెటకారం చేస్తున్నట్టు కళ్లు చికిలించి చూస్తూ తన నిర్లక్ష్యం కనపరుస్తున్నాడు రామేశం.

మేనమామనిచూడగానే, రామేశం,పత్రిక మేజామీద పడేసి నిటార్గా కూచున్నాడు; కాని రొామేష్‌మాత్రం బీడీకాల్చడమూ మానలేదు, టెక్కూ తగ్గించుకోలేదు.

ఇద్దరి వాలకమూ నిదానించి చూస్తూ, వెల్లి వెల్లి జగ్గప్ప రామేశం దగ్గిర కూచున్నాడు.

మెరుపుదీపాల గుబురులో గూడుకట్టుకుంటున్న పొట్టి పిచికి కిచకిచలాడుతూ రెక్కలాడించి, రొామేష్‌నెత్తి మీద వొక గడ్డిపరక రాల్చింది.

"ఈసంవత్సరం రాబడి యేమాత్రమోయ్?" అనడి గాడు, రామేశాన్ని జగ్గప్ప.

“నిరిటికంటే యెక్కువే రావచ్చు మామయ్యా!”

“నిరుడు?”

“నామట్టుకి పద్ధెనిమిది వందలు”

“కోసెయ్” అనుకున్నాడు రామేష్.

హిందీలోనే అనుకున్నాడు.

“కొత్త కేసుల్లో పెద్దఫీజువి——”

మాటసగాన ఆపి, జగ్గప్ప, ప్రశ్నార్థకంగా చూడగా “రెండున్నాయి మామయ్యా! ఒకటి రెండువందలదీ, మరోటి మూడువందల పాతికదీనీ” అని బదులుచెప్పాడు రామేశం.

“మూడువందల కేసు పెద్ద కేసుట. దరిద్రుడు” అనుకున్నాడు రామేష్, ఏవగించుకుంటూ.

“ఈసంవత్సరం——”

“ఇప్పటికి యిరవై మూడువందలు వచ్చాయి. మార్చి ఆఖరుకి మరో మూడువంద లయినా రావచ్చు”

“బాగుంది”

“ఒక్క తమాషామాత్రం వుంది మామయ్యా!”

“ఏమిటోయ్?”

“ఆ కేసులో మానాన్నగారూ మా బావా అటూ, నేనిటూనూ”

“భేష్! తండ్రినే యెదిరిస్తున్నా వన్నమాట”

రామేశం మందహాసం చేశాడు.

"ఆ కేసులో మీనాన్నకి ఫీజు ఏమాత్రం!"

"ఆయనా ఈమాత్రంవాడే" అనుకున్నాడు రామేష్.

"మానాన్నారికి అయిదువందలయాభై. మాబావకి నూటయాభై"

వీరిలా మాట్లాడుకుంటూండగా ముసలమ్మ వచ్చింది.

జగ్గప్పా రామేశమూ లేచినుంచున్నారు.

ముసలమ్మ వెనక్కి తిరిగి చూడగా, అదెందుకో అని జగ్గప్పా రామేశమూ కూడా అలా చూడగా, రామేష్‌డు, గట్టిగా పొగపీల్చి సన్నధారగా మెరుపు దీపంబుడ్డిమీదికి వూత్తున్నాడు.

మొగం పక్కకి తిప్పుకుని రామేశం చిరునవ్వు నవ్వుకోగా, జగ్గప్ప, తా నది చూడనట్టు నటిస్తూ "రామేశానికి నిరుడు రెండువేలు కిట్టాయిటమ్మా" అన్నాడు తల్లితో.

జగ్గప్ప, ముసలమ్మ యిందుకు తప్పకుండా ఆనందిస్తుం దనుకున్నాడు.

అభిమానం అటే వుండినా, మాటమట్టు కయినా "సంతోషం" అంటుం దనుకున్నాడు రామేశం.

కాని, ముసలమ్మ, చురచుర చూస్తూ "నువ్వోమాటు కిందికి వెళ్ళరా" అని పెటుగ్గా ఆజ్ఞాపించింది రామేశాన్ని.

"అయింది పెళ్లి" అనుకుంటూ అపవారించి రామేశం

"నిరటికంటే ఎక్కువే రావచ్చు మామయ్యా!"

"నిరుడు?"

"నామట్టుకి పద్ధెనిమిది వందలు"

"కోసెయ్" అనుకున్నాడు రామేష్.

హిందీలోనే అనుకున్నాడు.

"కొత్తకేసుల్లో పెద్దఫీజువి—"

మాటసగాన ఆపి, జగ్గప్ప, ప్రశ్నార్థకంగా చూడగా "రెండున్నాయి మామయ్యా! ఒకటి రెండువందలదీ, మరోటి మూడువందల పాతికదీనీ" అని బదులుచెప్పాడు రామేశం.

"మూడువందల కేసు పెద్దకేసుట. దరిద్రుడు" అనుకున్నాడు రామేష్, ఏవగించుకుంటూ.

"ఈసంవత్సరం—"

"ఇప్పటికి యిరవై మూడువందలు వచ్చాయి. మార్చి ఆఖరుకి మరో మూడువంద లయినా రావచ్చు"

"బాగుంది"

"ఒక్క తమాషామాత్రం వుంది మామయ్యా!"

"ఏమిటోయ్?"

"ఆ కేసులో మానాన్నగారూ మా బావా అటూ, నేనిటూనూ"

"భేష్! తండ్రినే ఎదిరిస్తున్నా వన్నమాట"

మీద పళ్ళకొరికి, రామేష్‌డు, మరో బీడీ ముట్టించాడు.

జగ్గప్ప తెల్లబోయాడు; కాని రామేశం యేమీ జరగనట్టే నిశ్చలంగా కిందికి వెళ్ళిపోయాడు.

వెంటనే యెదటి సోఫాలో చతికిలబడి "గంగమ్మ కొడుక్కి భూములమీదే రెండువేలు వచ్చిపడతాయి కాళ్ళదగ్గిర" అంది ముసలమ్మ.

"అతని కేమమ్మా, బంగారుపిచికి"

"అతగాడికి నెలకి రెండుమూడు వేలదాకా జీతం వచ్చే వుద్యోగమే అయిపోతుందిట. మొదటినెలలోనే అయిదు వందలకి తక్కువ కాకుండా యిస్తారుట"

"కావాలి. చాలా సంతోషం"

"ఎంతలేదన్నా సంవత్సరాని కిరవై వేలయినా నిలవ చేయిస్తుంది తల్లి"

"గంగమ్మకి పొదుపు నేనెరగనూ!"

"మరి నీతో మాట్లాడా లంటోంది అది"

"అభ్యంతరం యేమీ, నెడదాం పద" అంటూ, గభీమని లేచి "యిక్కడే మాట్లాడుతుంది" అని ముసలమ్మ చెప్పగా "బాగుంది" అంటూ మళ్ళీ కూచున్నాడు జగ్గప్ప.

వెంటనే "మీఅమ్మ నిక్కడికి పంపవోయ్ నాయనా" అని ముసలమ్మ చెప్పడమూ "గోం-గామాయ్" అని పిలుస్తూ మడమలు తాటించుకుంటూ రామేష్ కిందికి

వెళ్ళడమూ, ముసుగు సవరించుకుంటూ గంగమ్మ పైకి రావడమూ వరాసగా, గబగబా జరిగిపోయాయి.

"కూచోవమ్మా" అన్నాడు జగ్గప్ప.

గంగమ్మని తనపక్కని కూచోపెట్టుకుంది ముసలమ్మ.

మెల్లిగా చిరునవ్వు మొలిపించుకుని, అతిదర్జాగా అందుకుంది గంగమ్మ.

"నన్నూ అబ్బాయినీ మీ బావ పంపించారోయ్"

"బావగారు కూడా వస్తున్నా రనుకున్నాను."

"పెద్దకేసులే కాదూ అతని కెప్పుడూ వుండేవీ! అంచేత రాలేకపోయాడుట" అంది ముసలమ్మ.

"తాము రావడానికి వీలులేకా, ఆగడానికి వల్లకాకా ముందు నన్ను పంపించారు" అంది గంగమ్మ.

"అయితే, పెద్దపనే అన్నమాట"

"అవతల బావా, వేలుగడిస్తున్నాడు. ఇవతల నువ్వా వందలు గడిస్తున్నావు. మీ కిద్దరికీ వుండేది పెద్దపని కాక పోతే చిన్నపని యెలాఅవుతుందిరా!" అంది ముసలమ్మ.

"నీ ఆశీర్వాచనం" అన్నాడు జగ్గప్ప, మోదుప్ప కేలితో.

"అబ్బాయికి సంబంధాలమీద సంబంధాలు వచ్చిపడి పోతున్నాయి తమ్ముడూ" అంది గంగమ్మ, చూపుల్లో ఐశ్వర్యగర్వం కనపరుచుకుంటూ.

"అందులో ఆశ్చర్యం ఏమిటమ్మా!" అన్నాడు జగ్గప్ప.

“పెట్టిపుడితే తప్ప జమీందార్లకయినా దొరుకు తాడా నీకొడుకువంటి పెళ్ళికొడుకు!” అంటూ గంగమ్మ వీపు నిమిరింది ముసలమ్మ.

“నాలుగు వేలదాకా కట్నమూ, అయిదారు వందల దాకా లాంఛనాలూ పలుకుతున్నాయోయ్”

“పలకా? అమ్మ చెప్పినట్టు మీకేం తక్కువమ్మా!”

దీనిమీద గంగమ్మ మొగాన గర్వరేఖ తళుక్కుమంది.

అదిచూసుకుని పొంగిపోతూ, మహారాణీ తల్లిలాగ ముసలమ్మ దర్జాగా సోఫాకి చేరబడింది.

చూసిచూసి “అవేమీ నా కిష్టంలేదు తమ్ముడూ” అంది గంగమ్మ, భ్రాతృవాత్సల్యం గుమ్మరిస్తూ.

“అదేమీ?” అన్నాడు జగ్గప్ప, చకితుడైనట్టు నటిస్తూ.

దీని మీద ముసలమ్మ అందుకుని “అదేమిట్రా నాయనా అలా అంటావూ! ఇక్కడ జానకి వుండగా అక్కడ మరోపిల్లనెలా చేసుకుంటుందిరా అక్కయ్య!” అంటూ సాగతీసుకుంది.

“అదా? అయితే, మరీసంతోషం” అన్నాడు జగ్గప్ప.

“తథాస్తూ అనిపించుకుందామనీ, ముహూర్తం స్థిరపరిపించుకునే వెడదామనీ వచ్చాను నేను”

“ఓ! నీకా అధికారం లేకపోలేదు”

దీనికి తానూ చాలా ఆనందించి “ఇక నువ్వారుకో”

అన్నట్టు గంగమ్మని జనాంతికంగా గిల్లి, కంఠం సవరించుకుని "నాయనా" అంటూ అందుకుంది ముసలమ్మ.

"నువ్వు లోటుచేస్తావని కాదు; గాని నీ నోటిమాట విందామని నావుబలాటం"

"నీ కడ్డేమిటమ్మా?"

"లోకం హర్షించాలి. అక్కయ్య స్వాతంత్రిస్తా వున్నందుకు బావకూడా వోహో అనాలి"

"మరి తసని బావే పంపా డంది అక్కయ్యా?" అనడిగాడు జగ్గప్ప, కనుబొమ్మలెగర వేసు కుంటూ.

దీనిమీద గంగమ్మ కంగారుపడి "అదేమిటే అలా అందుకున్నావూ?" అన్నట్టు తన కేసి ఆత్రంగా చూడగా "అదికాదు నే నన్న" దని ముసలమ్మ మళ్ళీ అందుకుంది.

ఇక్కడికి రావడానికిక్కాదు అక్కయ్యి స్వాతంత్రిస్త. కట్నంసంగతీ, లాంఛనాల విషయమూ తనయిష్టం వచ్చినట్టు పరిష్కారం చేసుకోడానికి"

"అక్కయ్య కెప్పుడూ వుంది స్వాతంత్రం, ఇవాళ కొత్తా, అది నే నెరగనిదా?"

ఈమాటలో తనగొప్పతనమే గుర్తించుకుందిగంగమ్మ.

"కనక — చెప్పాను కాదూ? నీనోట విందామని —"

అర్థోక్తిలో అందుకుని "నేను డబ్బే పావనం అనుకుంటున్నా ననుకోకు. అవతల తరుముకువస్తున్నవాళ్లు

పెదవి విరవకుండా వుండాలి. సహాధ్యాయులు అబ్బా యిని తీసికట్టుగా చూడకుండా వుండాలి. అంతే నాకు ముచ్చట” అంది మెల్లిగా గంగమ్మ.

పక్కకి చూస్తూ వూరుకున్నాడు జగ్గప్ప.

ఒక్క క్షణం చూసి, అప్పటికీ బదులు రాకపోగా “ఆలోచించుకోనియ్యమ్మా”అందిముసలమ్మ,గంగమ్మని.

అయినా జగ్గప్ప మాట్లాడలేదు.

ఇటు చూడనైనా చూడలేదు.

అది సహించలేక, ముసలమ్మ “జగ్గప్ప చేసే మొదటి కార్యం యిదే కాదూ? అంచేత, అనుభవం లేకా యీ జాప్యం,ఒక్కమేడకట్టాడు, అంతేనా?”అంది గంగమ్మతో.

గంగమ్మ తలవూపి వూరుకుంది, జగ్గప్ప యింగితం కనిపెడుతూ.

అప్పటికీ జగ్గప్ప చలించలేదు.

“రెండువేలడిగారు నీమామగారు, అప్పటికదేగొప్ప. వెంటనే యిచ్చా నన్నారు మీనాన్న, జాప్యం చేస్తే, యెంతమంది కనిపెట్టుకునివున్నారో అవతల, సంబంధం తక్కనిస్తారా? అప్పుడలా యిచ్చాం కనకనే నువ్విప్పుడు మహారాణివై—” అని జగ్గప్పకేసి చూసింది ముసలమ్మ.

ఉండుండి, పులుకూ పులుకూ చూస్తూ జగ్గప్ప ప్రారంభించాడు.

"సంబంధం విషయమై నీకేమీ అభ్యంతరం లేదు"

"శాస్త్రంచెప్పినట్టుంది, నాకభ్యంతరంయేమిటోయ్?"

"ఇక డబ్బు —"

"నేను నిక్కచ్చి చేస్తున్నా ననుకునేవు సుమా!"

"అబ్బా, నీధోరణే నీదీ. పరాయిసంబంధం మాట్లాడు తున్నట్టు భావిస్తావేమిటమ్మా? ఒక్క సంగతి ఆలోచించు. కట్నం లేకుండా నేనూ జానకి నెవరికీ యివ్వను. కట్నం లేకుండా నువ్వూ యెవర్నీ చేసుకోవు నీకొడుక్కి, అవునా?"

"అవునా అంటే —"

దీర్ఘం తీసితీసి చివరకి మాట నాన్చేసింది గంగమ్మ.

ఈసమయాన, యిందుకోసమే రంగమ్మ కూడా వచ్చివుండకపోతే గంగమ్మ కీతటపటాయింపు లేకపోవును.

కాని "మాట పూర్తిచెయ్యి" అన్నట్టు చూస్తూ, జగ్గప్ప తలపంకించి వూరుకున్నాడు.

ఇది చూసి ముసలమ్మ చాలా యిదయిపోయింది.

తీరా ముచ్చికొక్కడికి వచ్చిన వ్యవహారం యిలా స్తంభించి పోవడం ఆమెకి సుతరామూ బాగుండలేదు.

అంచేత, ఆమెకూడా చూసిచూసి "వ్యవహారాలువచ్చి నప్పుడు ముభావాలూ, అనుకోడాలూ పనికిరావు; కాని మొగాడవు నువ్వు కూడా యింతపట్టుపడితే యెలాగరా? నువ్వెలాగా కట్నం యివ్వతలుచుకున్నప్పుడా యివ్వ

తలుచుకున్న దేంతో చెప్పేస్తే యేం?" అనడిగేసింది.

తల్లి యిలా అనేటప్పటికి మాటలో మాట కలిపి "నువ్వు యివ్వవలసిన వాడవూ, నేను పట్టుకువెళ్ళవలసిన దాన్నీని. నువ్వెంత యిస్తే నేను కాదంటాను తమ్ముడూ?" అని బెల్లిస్తూ, జారిపోయిన ముసుగు ముందుకు లాక్కుంది గంగమ్మ.

జగ్గప్పకి చర్రుమంది.

అప్రయత్నంగా గంగమ్మ ముసుగుమీద పడి అతని కళ్ళు చిమచిమలాడాయి.

భోజనాల సమయాన, రామేష్ ప్రసంగంవల్ల అతని హృదయంలో అయినగాయం చెయ్యిపెట్టి కెలికినట్టయింది.

వెంటనే చుర చుర చూస్తూ "అయితేనూ?.......... వచ్చినప్పట్నుంచీ చూస్తూనే వున్నాను; గానీ...నీకా ముసు గేమిటమ్మా?" అని గంభీరంగా అడిగా డతను.

గంగమ్మా ముసలమ్మాకూడా అతనిధోరణి గ్రహించలేకపోయారు.

అంచేత ఇదివిని ముందు చిరునవ్వునవ్వేసింది గంగమ్మ.

తరవాత, జగ్గప్ప నుద్దేశించి "కూపకూర్మం. ఏమి తెలుసునూ?" అన్నట్టు తల్లికేసి నిరాసకంగా చూసింది.

చివరికి, గంభీరంగా చూస్తూ "ఉత్తరదేశంలో సంసారికి ముసుగు లేకపోతే చాలా తప్పాట. నలుగురూ

గుడ్లుపీకేస్తారుట, అబ్బాయి చెబితే నేనూ వేసుకుంటున్నా" నని సగర్వంగా చెప్పేసింది.

"అవునురా నాయనా! నేను కాశీ వెళ్లినప్పుడు చూశాను కాదూ? అమ్మాయి చెప్పింది నిజమే" అని ముసలమ్మ అది బలపరిచింది.

"మనది దక్షిణదేశం కాదుటమ్మా?"

"అయితే?"

"ఇక్కడ ముసుగు వేసుకోడం యెలాంటి వాళ్లూ?"

జగ్గప్ప ఇలా అడిగాటప్పటికి ముసలమ్మకి బోధపడింది. దాంతో, మనస్సు చివుక్కుమంది.

వెంటనే అందుకుని "మనం వుత్తరదేశంవాళ్ళమూ, పోనీ అంటే ఆదేశంలో వున్నామా? ఇక్కడ ముసుగెందుకమ్మా?" అని గంగమ్మని లాలించి "రేపణ్ణుంచి మానేస్తుందిలే నాయనా" అని జగ్గప్పకి సద్దిచెప్పింది ముసలమ్మ; కాని జగ్గప్ప మాట అలా వుండగా, ఇందుకు గంగమ్మే యిష్టపడలేదు.

పైగా "యిలాంటి సంగతులు నీకేం తెలుసునే నాకు చెప్పడానికి?" అని తల్లిని మూదలకించిం దామె.

"అయితే, యిందుకు బావగా రంగీకరింగారా?"

"మీ బావ అంగీకరించకపోతే మాత్రం, దేశదేశాలు తిరిగిన నాయన మాట కొట్టెయ్యనా? కాకపోయినా,

మీ బావగారి కేం తెలుసునా? ఏలూరూ రాజమండ్రీ తప్ప మూడోవూ రెరుగునా ఆయన? లాకోసంకా మోసు చెన్నపట్నంలో రెండేళ్ళున్నారు, అంతేనా?”

“విన్నావా?” అన్నట్టుచూశాడు ముసలమ్మ కేసిజగ్గప్ప.

గట్టిచిక్కే; కాని చూసిచూసి జగ్గప్పని కుర్రకుంకగా కట్టేసిందామె.

ఈ దిలాసాతో “పోనిస్తూ వారే, మనపిల్ల సుఖమూ దర్జా చూసుకోవాలి గాని వాళ్లేం చేసుకుంటే మనకేం? ముందు కట్నం సంగతి తేల్చేస్తూ నువ్వు” అని కొడుకునే నెపపెట్టింది.

జగ్గప్ప తల తిరిగి పోయింది.

ఒక్కక్షణం కళ్ళు మూసుకునీ మొగం వంచుకునీ వుండిపోయూ డతను.

ఆలోచించి ఆలోచించి యిక వీళ్ళతో మాట్లాడ కూడ దనుకున్నాడు; కాని మనస్సు కెళ్ళించింది.

చూడగా, వాళ్ళనెత్తిన చెయ్యిపెట్టడాని కిదీ వొక మార్గంగానే కనపడిం దతనికి.

వెంటనే “నిన్ను ‘గాం – గామాయ్’ అని పిలుస్తా డేమిటమ్మా నీకొడుకూ?” అంటూ మెల్లిగా అడిగాడు.

దీనిమీద గంగమ్మ “హాయి హాయి” అనుకుంది.

“గుర్తించారు వీళ్ళు; కాని కారణం యేమి తెలుసుకో

గలరూ యీ గుడిపాములూ?'' అనుకునిచాలా గర్వించింది.

దీంతో "ఏమిటో!'' అంటూ ముందు నవ్వేసింది.

తరవాత "మా తోటికోడలిపేరు మంగమ్మకాదూ? నా నాయనకి ఆవిడమీద కూడా నామీద వున్నంత భక్తీ వుంది. అంచేత మా యిద్దరిలోనూ భేదం తెలవడానికీ, మమ్మల్ని చూసి యీమంచిపద్ధతి యితర్లు నేర్చుకోడానికీ, ఆవిణ్ణి "మొం - గామాయ్'' అనీ, నన్ను "గొం - గామాయ్'' అనీ పిలుస్తాడు నాయన. అదేమిటో ఆపిలుపు వింటే నాకు ప్రాణాలు లేచివస్తాయి. మాతోటికోడలు పొంగేపోతుంది'' అంది కళ్లు తిప్పుకుంటూ.

"అలా పిలిస్తేగాని నీకు ప్రాణాలు లేచిరావూ?''

"ఎలా లేచివస్తాయోయ్ నువ్వు మరీనీ? హిందీ మాట్లాడేవాళ్ళే హిందువులు. అసలు, బ్రాహ్మలంటే ఆర్యులుట. అంచేత, హిందీలో మాట్లాడుకోకపోతే మనకి బ్రాహ్మణ్యమే నిలవదుట''

"బ్రాహ్మణభాష హిందీభాషా ?''

"బ్రాహ్మలేమిటి రాముడూ కృష్ణుడూ పాండవులూ కూడా హిందీభాషే మాట్లాడే వారుట''

"బాగుందమ్మా బాగుంది''

"నానాయన పోరుమీద ప్రాథ్మిక్ పరీక్షలో నెగ్గి నేనిప్పుడు విశారద్ పరీక్షకి చదువుతున్నాను''

"అది కూడానా?"

"తులసీదాసు రామాయణం కాస్తయినా చదవకుండా నేను పచ్చిమంచినీళ్ళయినా పుచ్చుకోడం లేదిప్పుడు"

"కొన్నాళ్లు వాల్మీకి రామాయణం—"

"అది వెనకటి మాట. నానాయన నాకెప్పుడు సత్యం బోధపరిచాడో అప్పణ్ణుంచీ వాల్మీకం విడిచిపెట్టేసి, తులసీదాసు రామాయణమే పారాయణ చేస్తున్నాను"

"చాలా బాగుంది"

"నానాయనతో నేను హిందీలోనే మాట్లాడాలి, లేకపోతే నాప్రాణాలు కొరికేస్తా డతను"

"సంతోషం"

"నేను హిందీ మాట్లాడితే అచ్చంగా హిందీఆడాళ్లు మాట్లాడినట్టే వుంటుందిట. నేనా దేశం వెళ్ళానంటే చాలా గౌరవం చేస్తారుట నాకు వాళ్లు"

అవ్యవహితంగా "మామ్మే, మాతల్లే" అంటూ అందుకుని "నీకెంతెంత గౌరవా లయినా జరగవలసిందే. చిన్నప్పణ్ణుంచీ నువ్వు మహాతెలివయినదానవే. నువ్వా దేశం వెళ్ళాటప్పుడు నన్ను కూడా తీసుకువెళ్ళమ్మా, చూసి ఆనందిస్తాను" అంటూ గంగమ్మని కౌగలించుకుని మురిసిపోయింది ముసలమ్మ.

గంగమ్మ మొగాన విజయగర్వం అలుముకుపోయింది.

వారి ఆనందానికి భంగం కలక్కుండా వొక్క క్షణం వూరుకుని, తరవాత ‘‘అయితే మాత్రం ‘‘గాం – గా’’ అనడం యెందుకూ? ‘‘గంగా’’ అనకూడదూ?’’ అనడిగాడు జగ్గప్ప.

‘‘అనకూడ’’ దంది గట్టిగా గంగమ్మ.

‘‘గాంగ’’ అంటే తెనుగులో శత్రువు అన్న మాట, తెలుసా?’’ అని మళ్ళీ అడిగా డతను.

‘‘వెధవ తెలుగు ఘోనిస్తూ తమ్ముడూ’’ అంటూ చెండు కుని ఆమె మొగం పక్కకి తిప్పుకుంది.

‘‘[illegible]రాస్’’ అన్నాడు జగ్గప్ప.

ఇలా అని సకలసంశయాల భారమూ తీరిపోయినంత తేలిక అనుభవిస్తూ సోఫాకి చేరబడ్డా డతను.

ముగ్గురూ వొక్క క్షణం మౌనంగా వున్నారు.

ఈమౌనంతో జగ్గప్ప అసంతృప్తు డయి వున్నా డని గ్రహించింది ముసలమ్మ.

దీంతో, వెంటనే లేచి ‘‘రాత్రి అబ్బాయీ కోడలూ ఆలోచించుకుని పొద్దున్నే తాంబూలా లిస్తారులే తల్లీ’’ అంటూ గంగమ్మని లేవదీసి కిందికి తీసుకుపోయిం దామె.

జగ్గప్ప తెనుగు జాతి భవిష్యత్తు ఆలోచించుకుంటూ అల్లాగే వుండిపోయాడు.

ఈస్థితిలో ‘‘అత్తయ్య చెప్పారు, ఎందుకూ రమ్మన్నా

రుటా?” అనడుగుతూ రత్తమ్మ అతని పక్కని కూచుంది.

తెల్లబోయి “నేను రమ్మన్నానూ?” అన్నా డతను.

“అత్తయ్య చెప్పారు మరి!” అని బదు లడిగిం దామె.

ఆమె కేసే చూశాడు; గాని ఆలోచించా డతను.

అంతా బోధపడింది.

తల్లి ఆదుర్దాకి నవ్వున్నూ వచ్చింది.

ఆనవ్వుతో హృదయం తేరుకుంది.

ఆ తేరుదల మెదటికి చురుకు పుట్టించింది.

దాంతో కొడుకు హిందీలో పిలిస్తే గంగమ్మకి వచ్చే సంబరంమాట జ్ఞాపకంవచ్చింది.

ఇది మనస్సును చమత్కరించింది.

వెంటనే “రా — త్ తా మాఁయ్” అంటూ గుచ్చి కౌగిలించుకుని, ఆమెని దగ్గరసా తీసుకున్నా డతను.

అమాంతంగా నవ్వు పొంగుకురాగా, కిలకిల్లాడుతూ అతని వొడిలో వాలిం దామె.

౫

“సరే సరే” అంటూ రత్తమ్మ వెంటరాగా రంగమ్మ వచ్చి కారులో కూచుంది.

రామేశం కూడా కూచున్నాడు.

“సమయానికి వొంటరిదా న్నయిపోతున్నాను నేను,

తొరగా రావాలి సుమండీ" అని ప్రాధేయపడుతూ రత్తమ్మ తలుపు వేసింది.

కొబ్బరికాయలూ, అరిటిపళ్లూ, కుంకుమపొట్లాలూ, హారతికర్పూరమూ — ఇంకా యిలాంటివీ వున్న పళ్లెం తెచ్చి అన్నపూర్ణ రంగమ్మ కందించింది.

తల్లి యింగితం గుర్తించి రామేశమే చెప్పబోతూ వుండగా, ఇంజన్ స్టార్టుచేసి, స్టీరింగుచక్రం పట్టుకుని "సెలవా?" అన్నట్టు వెనక్కి విరగబడి చూశాడు డ్రయివరు.

జవాబు చెప్పడానికి బదులు "మామయ్యా" అని ఆత్రపడుతూ ముందుకి చూశాడు రామేశం.

చూడగా, హుకుంపేటదాకా షికారువెళ్లి వచ్చిన జగ్గప్ప కారుముందు నుంచుని వున్నాడు.

దిగుదామని డ్రయివరు తలుపు తీసుకోబోతూ వుండగా "కోటిలింగాలకీ, మార్కండేయస్వామిగుడికీ వెడుతున్నారు చిన్నవదిన" అంటూ పక్కకి వచ్చి నుంచుంది రత్తమ్మ, మడ్‌గార్డు పట్టుకుని.

"శుభం" అంటూ జగ్గప్ప తప్పుకున్నాడు.

కారు కదిలింది.

* * * *

"అమ్మగారు వర్తమానించా"రని మెట్లమీది కెదురు వచ్చాడు, అరుగమీద నుంచున్న సంగీతోపాధ్యాయుడు.

"ఎందుకో?"

"అమ్మాయి పాటపాడాలిట"

జగ్గప్ప గంభీరంగా చూడగా, రత్నమ్మ మొగం వంచుకుంది దిగులుగా.

ఇద్దరూ గుమ్మం దాటారు.

"అమ్మగారు సిద్ధంగా వుండమన్నారు." అంటూ పళ్ళెంలో అక్షింతలు కలుపుతూ యెదురువచ్చి పక్కగా నుంచున్నాడు పురోహితుడు.

జగ్గప్ప గంభీరంగాచూడగా, రత్నమ్మచిరాగ్గాచూసింది.

ముగ్గురూ మౌనంగా నుంచున్నారు.

చూడగా మండువాకి వుత్తరపుహాలంతా జంబుకానా పరిచి వుంది.

దానిమీద, పడమటిగోడకి చేర్చి తివాసీ వుంది.

దానికి మధ్యగా బాలీసు.

పాటకులు వుత్తరాభిముఖంగా కూచోడాని కనువుగా తివాసీ అంచున, ఫిడేలు పెట్టే తంబురా వున్నాయి.

తివాసీ తూర్పు అంచుదగ్గిరగా అగరువత్తుల కూజా ఘుమఘుమ లాడిపోతోంది.

దానిపక్కనే తాంబూలపు పళ్ళెం వుంది.

అదంతా చూసి జగ్గప్ప విభ్రాంతు డయిపోయాడు.

"పదిగడియలకు దుర్ముహూర్తం. అంచేత - తొరగా

—" అని మాట తేల్చేశాడు పురోహితుడు.

"ఏమి టిదంతా?" అన్నట్టు జగ్గప్పా "మరేమి టను కున్నారూ?" అన్నట్టు రత్తమ్మా చూసుకున్నారు.

కోర్టులో, స్వపక్షంగానూ పరపక్షంగానూ కూడా ఎక్సుపార్టీ డిక్రీలు ఎన్నో చూసివున్న జగ్గప్పకి తల గిర్రున తిరిగిపోయింది.

దాంతో అప్రయత్నంగా కళ్ళు మూతలు పడ్డాయి.

ఇది గుర్తించి పురోహితుడు చకితు డయిపోయాడు.

అదిన్నీ చూశాటప్పటికి రత్తమ్మకి, గొంతుకు నొక్కుకుపోయిన ట్లయింది.

ఏదో పనిమీద వృత్తరపువసారాలోకి వెడుతూ, వీరి వాలకం ఆకర్షించగా, యిటేచూస్తూపనిమనిషి, అడుగులు తడబడుతూ వెళ్ళడంలో తలుపుమీద పడగా ఫెడీ మని చప్పు డయింది.

దాంతో, ముగ్గురూ ప్రకృతిలో పడ్డారు.

దంపతులు పుంఖానుపుంఖంగా చుగుకుచూపులు చూసుకుంటూ మేడమీది కెగిరిపోగా, కాళ్ళీడ్చుకుంటూ పురోహితుడు తాంబూలపు పళ్ళెం కేసి వెళ్ళాడు.

*　　*　　*　　*

భోజనాలహాల్లోకి తీసుకువెళ్ళి, కుడిచేత్తో రెక్కా, యెడమ చేత్తో గడ్డమూ పట్టుకుని "పెద్దబావ వింటాడు, నువ్వూ

అక్కయ్యా చక్కగా పాడండి తల్లీ" అని బెల్లించింది ముసలమ్మ; కాని "నేను పాడను బాబూ" అంటూ మూతి బిడాయించుకునీ, రెక్క విడిపించుకునీ, రెండడుగులు వెనక్కి వేసింది అన్నపూర్ణ.

"నాతల్లివి కాదూ? మాఅమ్మ పేరు పెట్టుకున్నాను కాదూ నీకూ? నామాట వినవూ? గంగమ్మత్తయ్య పేద్దబహుమతీ చేస్తుం దమ్మా, ఇంచక్క పాడు, ఏం?" అని మళ్ళీ బెల్లించింది ముసలమ్మ; అయినా, నిర్లక్ష్యంగా మళ్ళీ బుర్రతిప్పేసింది అన్నపూర్ణ.

మొదట యిది అపశకునంగా భావించి మండిపడి, మిగిలివున్న రెండుదంతాలూ కొరుక్కుంది ముసలమ్మ.

తరవాత అసలుచెడుతుం దేమో అని నిదానించింది.

"పోస, అదిగో, గూట్లో సిద్ధంగా వున్నాయి పళ్లెమూ హారతికర్పూరమూ అవ్వీ, నేను చెప్పినప్పుడు వెలిగించుకు వచ్చి, అక్కయ్యకీ బావకీ నివాళి ఇయ్యమ్మా" అని చివరికి బతిమాలింది; కాని యిది విని మొదట తుళ్ళిపడి, రాత్రి జరగిన సంభాషణతో మొగం తిరగిపోయి వుండడంవల్ల, తరవాత, ముసలమ్మ కంఠేనూ మండిపడి చివరికి "ఫో" అంటూ తుర్రుమంది అన్నపూర్ణ.

దీంతో, కొట్టినంత అభిమానపడిపోయింది ముసలమ్మ. వెనకాలే వెళ్ళి వీపు చీరేద్దామా అన్నంత రోషం

కూడా తెచ్చుకుంది; కాని అంతలో కొంచెం తగ్గి "నువ్వు పాడకపోతేనూ నివాళి యివ్వకపోతేనూ దిగడిపోతుందా యేమిటి, మీఅమ్మచేతే యిప్పిస్తాను వాళ్ళకి మంగళ హారతి, ఫో లంజా" అని రుంజుకుంటూ గంగమ్మ దగ్గిరికి వెళ్ళిపోయింది.

* * * *

తంబురా శ్రుతిచేసి యథాస్థానంలో వుంచి, తాను ఫిడేలు శ్రుతిచేసుకునిసిద్ధంగాకూచున్నాడుసంగీతోపాధ్యాయుడు.

దీర్ఘాలోచనతో మొగం కుంగిపోయివుండగా, బరువుగా అడుగులు వేసుకుంటూ వచ్చి, తంబురా పక్కగా వున్న స్తంభం ఆనుక్కూచున్నాడు జగ్గప్ప.

రామస్మరణ చేసుకుంటూ వచ్చి మండువా అంచున కూచున్నాడు పురోహితుడు.

గళ్ళలుంగీ చుట్టబెట్టుకుని, బీడీలకట్ట బరువుకి వూగిసలాడిపోతున్న పట్టులాల్చిమీద పొట్టికోటు తొడుక్కుని, నెత్తిన లేసుగుడ్డటోపీతో యువరాజుల నడక భావించుకుంటూ వచ్చి, సంగీతోపాధ్యాయుణ్ణి రాసుకుంటూ వెళ్ళి, వడిసెలబెడ్డలాగ తివాసీమీద చతికిలబడ్డాడు రామేష్.

అతని వెనకనే సమంగా ముసుగులు సవరించుకుంటూ వచ్చి, ముసలమ్మా గంగమ్మా వుత్తరపుగోడకి చేరబడి కూచున్నారు, పెళ్ళివారి దర్జా చూపిస్తూ.

తరవాత, రెక్కపట్టుకు తీసుకువచ్చి జానకినితంబురా దగ్గిరకూచోబెట్టి, జగ్గప్ప వెనక్కి తప్పుకుంది రత్తమ్మ.

జానకి వాలకం చూసి జగ్గప్ప వులిక్కిపడ్డాడు.

పల్చని నీలజీమూతశకలం లాగ మర్మాంతిక మైన ఆవేదన ఆమె మొగమంతా కమ్మేసివుంది.

పదహారేళ్ళ పిల్ల జానకి.

బంగారుసలాక.

కాని, బేడిసమీలవంటి ఆమెకళ్లు ఆసమయాన తేజోహీనంగా వున్నాయి.

తీర్చిదిద్దబడే వుండినా, లావణ్యం మరుగుపడిపోయి, వెలిసిపోయిన బిళువారీ అద్దం అయిపోయిందామె మొగం.

అయినా, నిస్తరంగసముద్రం లాగ అతిగంభీరంగా కూచుని వున్నాడు జగ్గప్ప.

## ౬

రామేష్ వేషం చూసీ, అతని దురుసుతనం అనుభవించీ, అక్కడి — అప్పటి వాతావరణం భరించకా, సంగీతోపాధ్యాయుడు మందు తిన్నట్టయిపోయాడు.

జానకి మ్లానముఖం చూసి, తాను "గుడికి మేకపోతును తీసుకువెళ్ళే క్షుద్రునికంటేనూ నికృష్టుణ్ణయిపోయా" నని చాలా బాధపడ్డాడు కూడా అతను.

ఏమయినా, బరువుగానే రెప్పలల్లార్చి జగ్గప్ప ఆజ్ఞ యివ్వగా యీాదురోమంటూనే కమానందుకున్నాడతను.

వెంటనే యెప్పుడెప్పు డని యెదురుచూస్తూ వుండి నట్టు, కమాను, అవ్యవధానంగా ఫిడేలుతీగలు నిమిరింది.

దాంతో, మధుర మైన గంభీరఝుంకారం వుప్పతిల్లి, అతని కుత్సాహం రేకెత్తించి, జానకి హృదయతంత్రులు వూపేసింది.

ఉత్తరక్షణంలో, గురువూ శిష్యురాలూ యీాక్షుద్ర వాతావరణాని కతీతులయిపోయారు.

వారి మొగాలు వికసించాయి.

ఈవిధంగా అయినా జానకి మళ్ళీ వుత్సాహవంతురా లయినందుకూ, ఆమె మొగం యథాపూర్వంగా లావణ్య భరితం అయినందుకూ "అమ్మయ్యా" అనుకుని రత్తమ్మా "బతికాం" అనుకుని జగ్గప్పా వూపిరితీసుకుని, వొకళ్ళొకరు చూపులతో పరామర్శించుకున్నారు.

ఈ సందుబాట్లో కాంభోజిరాగం యెత్తుకుని వుపాధ్యాయుడు టూకీగా వాయించాడు.

అది జానకి కంఠంలో ఆవర్తాలు రేపింది.

దీంతో, అప్పటికి తనకూ అలాంటి అనుభవమే కలగగా తానూ పాడా లని అన్నపూర్ణ గుబగుబలాడిపోయింది; కాని దానివల్ల ముసలమ్మ కోరిక నెరవేరిపోతుం దని

మనస్సు బిగపట్టుకుని — అయినా ఆగలేక, నాయనమ్మ కంటబడకుండా వుండేటట్లు కుంచుకుపోయివచ్చి జానకి పక్కని కూచుంది.

ఇది జానకికి ఝంఝామారుతంలో జవజవలాడి పోయే మొలకతీగకి అవలంబం దొరికినట్టయింది.

రత్తమ్మ యిందు కానందించినా “నువ్వు పాడవద్దు సుమా” అని అన్నపూర్ణని కళ్లతో నిషేధించింది.

ఇది యెరగని జగ్గప్ప కూడా ఆమెని అలాగే కళ్లతో వారించాడు “నువ్వు పాడవ” ద్దని.

తరవాత, వుపాధ్యాయుని కుడిపాదం సూచించగా, అన్నపూర్ణ “ఇంతే” అన్నట్టు తల్లికేసి చూస్తూ రూపక తాళం అందుకుంది.

జానకి “యితర దైవములవల్ల, నిలను సౌఖ్యమా” అని త్యాగరాజకీర్తన యెత్తుకుంది.

ఆ యెత్తుగడ చూసి జగ్గప్పా రత్తమ్మా చకితులయినారు.

అరగంట చూస్తూ “రామా, రామా” అని ఆక్రోశిస్తున్నట్టు రాముణ్ణి సంబోధిస్తూ “మతభేదము లేక సదా మదిని మరులుగొన్న తన, కితర దైవములవల్ల సౌఖ్యమా?” అని అనుపల్లవి జానకి సంగతులువేసి పాడినప్పుడు రత్తమ్మ హృదయం ఆనందముగ్ధం అయిపోయింది.

మడికట్టుకుని దేవపూజ చేస్తున్నట్టు కూచునివున్న

జానకిని చూసిన కంటితో, లేసుగుడ్డ టోపీ పెట్టుకొని మిఠాయిఅంగడిమీద కూచునివున్నట్టున్న రామేష్‌ని చూడలేకపోయాడు జగ్గప్ప.

రామేష్‌కూడా మొగం ముడుచుకునే వున్నాడు.

ఈకృతీ యీఫణితీ చూడగా అతనికి చీమలూ జెర్రెలూ పాకినట్టుంది.

“నాపెళ్లాం పాడుతుం” దని బడాయి చెప్పుకుని యిలాంటి పాట వుత్తరదేశంవాళ్లకి వినిపించి యికతలయెత్తుక తిరగ్గలమా?” అని తహతహలాడి పోతున్నాడతను.

“చింతపండు పులుసుకీ దీనికీ భేదం యేమి” టని కూడా అతను యీసడించుకుంటున్నాడు.

ఈభావం కలగ్గానే వుపాధ్యాయునిమీద యెంతయినా అసహ్యభావం కలిగిం దతనికి.

“పోవయ్యా నేర్చుకు పోయావు, మహా — ” అని దులిపెయ్యాలన్నంత ఆగ్రహం ముంచుకువచ్చిందతనికి.

అయితే, యీసమయాన, పోర్టికోలో కారు ఆగిన చప్పుడు వినవచ్చింది.

మరొక్క క్షణానికి కారు తలుపు వేసేసిన చప్పుడున్నూ అయింది.

దీంతో, అతను శాంతించడం తప్పనిసరి అయిపోయింది.

ఉత్తరక్షణంలో, స్నానంచేసి పట్టుతాపితా కట్టుకుని,

మొగాన గోవిందం బొట్టుంచుకుని కుడిచేత్తో దేవతా ప్రసాదం కొబ్బరికాయ చెక్క పట్టుకుని రామేశం వచ్చాడు.

దేవతాప్రసాదం పళ్ళెంలో వుంచుకుని, అలాగే మడిగా, అతని వెనకనే రంగమ్మ కూడా వచ్చింది.

వారిని చూసి. తాను నోరుజారి వుండనందుకు చాలా ఆనందించాడు రామేష్.

అప్పటికి "మనసు దెలిసి బ్రోచినను మరచినను నీవే, తనవాడన తరుణ మిదే, త్యాగరాజ సన్నుత" అని చరణం పూర్తిచేసి, స్వరం వేస్తోంది జానకి.

వారి రాకతో రత్తమ్మ మొగం వికసించింది.

జగ్గప్ప యేదో పెద్ద ఆసరా దొరికినట్టు విలక్షణాను భూతి పొందాడు.

అన్నపూర్ణ మొగిరిపడ్డట్టయింది.

ముఖ్యంగా, జానకి ప్రాణాలు లేచివచ్చాయి.

ఆమెకి నూతనోత్సాహమున్నూ కలిగింది.

జానకిపాట పోర్టికోలో నేవిని రామేశమూ రంగమ్మా చకితులైనారు; కాని అక్కడ నుంచోక, ఉత్తరపు హాలు కేసి చూడనైనా చూడకుండా, వచ్చినవారు వచ్చినట్టే ముందు దక్షిణపు వసారాలోకీ, తరవాత, అక్కణ్ణుంచి మేడమీదికీ వెళ్ళిపోయారు.

అయినా "సమయానికి వచ్చాచే శకున పక్షుల్లాగా"

అని ముసలమ్మా "వస్తేమాత్రం? కళ్లల్లో నిప్పులు పోస్తాను చూస్తూ వుండు" అని గంగమ్మా జనాంతికంగా పళ్లుకొరుక్కుని, ముసుగులు సవరించుకుంటూ మూతులు బిడాయించు కున్నారు.

౭

పాడినదానికి మెప్పూ కనబడక, పాడడానికి మరి యిచ్ఛా లేక "యిక పాడలే" నన్నట్టు జానకి జాలిగా చూడగా "మా అమ్మవు కావూ? ఇంకొక్కటి" అన్నట్టు రత్తమ్మ కనుసన్న చేసింది.

జగ్గప్ప కూడా "మేగో యింకొకటి పాడెయ్యవమ్మా" అన్నట్టు తల యెగరవేసుకున్నాడు.

"పాడవే మాతల్లీ" అన్నట్టు గునిసింది అన్నపూర్ణ

జన్మానికల్లా అప్పుడే విలక్షణానందం రుచిచూసిన పురోహితుడు "చిలకలా పాడావు, మరొక్కటి కూడా పాడమ్మా" అని నోరారా అడిగాడు.

దాని మీద, రామేష్ఉ, మెరుపుకొట్టినట్టయి, పులుకూ పులుకూ చూశాడు; గాని అప్పటికప్పుడే మళ్ళీ శ్రుతిసరిచేసుకుని, జానకి యింగితం గుర్తించి హరికాంభోజి యెత్తుకుని వాక్కువిసురు విసిరాడు సంగీతోపాధ్యాయుడు.

వెంటనే అన్నపూర్ణకి రూపకతాళం అందించి “ఉండేదీ రాము డొకడు - ఊరక చెడిపోకె మనస” అని మళ్ళీ త్యాగరాజు కీర్తన యెత్తుకుంది జానకి, తల్లి కేసి చూస్తూ.

అన్నపూర్ణా చిరునవ్వు నవ్వింది తల్లి కేసి చూస్తూ.

మొదట చకితుడై, తరవాత మొగం పైకెత్తుకుని స్తంభం ఆసరాతో వెనక్కి విరగబడి “నీకోసం పాడుతోంది అమ్మాయిఆకీర్తన” అన్నట్టుచూశాడు, రత్తమ్మ కేసిజగ్గప్ప.

రత్తమ్మ మొగం ప్రఫుల్లపద్మం అయింది.

ఉత్కటానందంతో జానకి కణతలమీద చూపులతోనే మెటికలు విరిచి, చూపులతోనే సీమంతం కూడా ముద్దు పెట్టుకుందామె.

ఈకీర్తన అంటే ఆమెకి నిద్రాహారా లక్కర్లేదు.

తెల్లవారగట్ల, జానకి తనపక్కమీదకి వచ్చి పాడితే యిది విని గాని ఆమె కళ్ళు విప్పదు.

మళ్ళీ రాత్రి కూడా జానకి మంచంమీద కూచుని యిది పాడించుకుని మరీ నిద్రకి వెడుతుం దామె; కాని, పెళ్ళిచూపులకోసం యేక కాలంలో యిద్దరుపెళ్ళికొడుకులు వచ్చివుండడంవల్లా, వారిలో వొకడు ఆంధ్ర దేశాతీతుడు కూడా కావడంవల్లా, గతరాత్రీ, ఆవేళ తెల్లవారగట్లా మాత్రం పాడించుకోలేక పోయిందామె.

ఇందువల్ల, యేదో వస్తువు పోయినట్టూ, యేదో

లోటు అనుభవిస్తున్నట్టూ ఆమెమనస్సు పీకుతూనే వుంది.

అయితే, - యిలాంటి అసందర్భం వచ్చినప్పుడు, అది గడిచిపోయాక యేమి చెయ్యాలో జానకి కెరుకే.

కాగా, వచ్చిన విపత్తు యింకా పీటపెట్టుకూర్చుని వుండగానే యిప్పుడిలాగ చక్కని అవకాశం రావడం ఆమెకి వరం దొరికినట్టయింది.

ఇలాంటి తృప్తితోటీ, ఇలాంటి వుత్సాహం తోనూ

"చండమార్తాండమధ్య —

మండలమునను చెలంగు చుండేదీ"

అని, అనుపల్లవి, సంగతులు వేసి పాడసాగిందామె.

బాహ్యదృష్టి మరిచిపోతున్నట్టు ఆమెకళ్లు అరమూతలు పడ్డాయి.

దీంతో, రత్తమ్మకి, విశ్వరూపం కనపడింది.

అప్పటి కప్పుడే జగ్గప్ప హృదయం కూడా ఆనందోత్ఫుల్లం అయింది.

"రాముడున్నాడు; కాని యిక్కడ లేడు. ఉన్నవాడు రాముడు కాడు — మహాబాగా తేల్చేశావు తల్లీ" అనుకుని పొంగిపోయాడతను.

ఈపొంగు అతని మొగాన మెరుపయింది.

ఆమెరుపు జానకి శోణాధరంమీద మల్లెపువ్వులు విరగ పూసింది.

దాంతో, జానకి కంఠాన వాగ్దేవి ప్రవేశించి నట్టూ, ఫిడేలు తీగల మాటున గండుగోయిల నక్కికూచున్నట్టూ భాసించింది.

ఈస్థితిలో —

“తామసాది గుణరహితుడు,
ధర్మాత్ముడు, సర్వసముడు,
క్షేమకరుడు, త్యాగరాజ
చిత్తహితుడు జగము నిండి — ఉండేది”

అని చరణం కూడా పాడింది జానకి.

కంఠం గద్గదికమై, లలాటం స్విన్నమై, మనస్సు పరవశమై, హృదయం ఆనందముగ్ధమై, దృష్టి శ్రీరామ నిష్ఠమై పాడిం దామె.

ఆమె మొగాన విలక్షణ మైన తేజస్సు మెరిసింది.

అదిచూసి జగ్గప్పా, రత్తమ్మా మళ్ళీ చకితు లైనారు.

పురోహితుడున్నూ ఆగానం విని పొంగిపోయాడు.

కాని, గంగమ్మా, ముసలమ్మా ముసుగుల్లోనే కాక, డబ్బురంధిలో కూడా మునిగిపోయి వున్నారు.

ఇందుకు తగ్గట్టు జానకి పాటలో సారస్యం యెక్కువైన కొద్దీ రామేష్ హృదయంలో వైరస్యం పెరిగిపోయింది.

అసలు, రెండో కీర్తనే యెత్తుకోవద్దని మందలించా లనుకున్నా డతను.

ఎలాగా ప్రారంభించింది కనక, తన యింగితం గుర్తించి, జానకి "అది యేదో విధంగా తేల్చి పాడెయ్యక పోదు" అని కూడా అనుకున్నా డతను; కాని అత నిలా ఆశించేటప్పుడే ఆమెకూడా పరవశ అయిపోయింది.

చివరికి, వుపాధ్యాయుడు కూడా చకితు డయిపోయే టంత గంభీరగానూ మధురంగానూ పాడిం దామె.

ఇది రామేష్ గుండెలమీద కొరడాలాగ తగిలింది.

అత నిక వూరుకోలేకపోయాడు.

దీంతో, వుపాధ్యాయు డిటు ఫిడేలు కింద పెట్టాటప్ప టికి, రామేష్, మొగమాటం అటు దూరంగా పెట్టేసి "ఇలాంటి పాడుపాటలు నేర్పి మీరెంతమంది పిల్లల్ని పాడుచేస్తున్నారండీ" అని దురుసుగా అడిగాడు.

ఉపాధ్యాయుడు తెల్లపోయాడు.

ఉలిక్కిపడి జానకీ అన్నపూర్ణా గురువు కేసిచూశారు.

రత్తమ్మ స్తంభాని కంటుకుపోయింది.

అప్పటికి జగ్గప్ప ప్రకృతిలో పడ్డాడు.

"ఏమి!" టనడిగా డతను.

"నీవంటివాడు కూడా యిలా పామరత్వం కనపర చడం బాగాలేదు మామయ్యా" అన్నాడు రామేష్.

సరిగా బోధపడక "ఏమిటోయ్ నువ్వనేదీ!" అని మళ్ళీ అడిగాడు జగ్గప్ప.

"ఇది పాట కాదు" అన్నాడు వొత్తి, రోమేష్.

జగ్గప్ప మిడుతూ మిసుతూ చూశాడు.

"ఇది సంగీతం అంతకంటే కాదు" అని చెందుకున్నాడు రోమేష్ఉ.

"ఏమిటీ వుప్పెం?" అన్నట్టుపాధ్యాయుడికేసి చూశాడు జగ్గప్ప.

ఉపాధ్యాయు డేదో అనబోయాడు; గాని "నువ్వాశ్చర్యపడితే లాభంలేదు" అంటూ అవ్యవధానంగా మళ్లీ అందుకున్నాడు రోమేష్ఉ.

"కర్ణాటకగానం అనబడే కూతలంతోటీ, త్యాగరాజు పడవపాటలతోటీ, తెనుగుదేశం వాళ్ళకే కాదు, దక్షిణ దేశానికి దక్షిణదేశమే ప్రా దిబ్బా అయిపోయాయి"

"మరి సంగీతం యేదంటావ్?"

"హిందూస్థానీసంగీతమే సంగీతం"

జగ్గప్ప గతుక్కుమనిపోయాడు.

కర్ణాటకగానం మిక్కిలీ మధుర మైన దనీ, చాలా గొప్పదనీ, అది ఆంధ్రులచేతిలోనే చక్కగా రూపొందిన దనీ గుర్తించినవా డతను.

కర్ణాటకగానం ఆంధ్రులకు జాతీయమూలధనం అని లెస్సగా గ్రహించినవాళ్ళలో మొనగా డతను.

ఏమాత్రం అవకాశంవచ్చినా చుట్టుపట్ల పట్నాల్లో

జరిగే సంగీతసభలకి కూడా వెళ్ళి ఆనందిస్తూ వుంటాడు.

అన్వయశుద్ధీ, రాగభావమూ పోషిస్తూ పాటకుడు పాడుతూవుంటే అతని కిక నిద్రాహారాలక్కర్లేదు; కాని ఆంధ్రజాతికి స్వస్వరూపజ్ఞానం లేదనీ, ఇరవయ్యో శతాబ్దం సగం గడిచాక కూడా అదిలేకపోవడం హైన్యం అనే జ్ఞానం కూడా లేదనీ అతనికి బాగా తెలుసు.

కాకపోతే, సంగీతం విని ఆనందించ గలిగేవాడు పరాయిసంగీతమే గొప్ప దనీ, మూడు జాతులవారిని పాదాక్రాంతులుగా చేసుకున్న తన సంగీతం అధమం అనీ అనుకునేవాడు ఆంధ్రజాతిలో తప్ప మరెక్కడున్నాడూ?

ఇలా అనుకుంటూ జగ్గప్ప తహతహలాడిపోతూ వుండగా, పురోహితుడి కేసి చూస్తూ సంగీతోపాధ్యాయుడు వెటకారంగా నవ్వాడు.

జానకీ అన్నపూర్ణా మొగాలు చిట్లించుకున్నారు.

ఈ సమయాన "హిందూస్థానీసంగీతమే శుద్ధహిందూ సంగీతం. అది వినగలిగిందే జన్మ. అది విని ఆనందిస్తేనే రసికత. దాన్ని స్వీకరించినప్పుడే దక్షిణదేశం వాళ్ళకి మోక్షం. అప్పుడే వాళ్ళకి హిందుత్వసిద్ధిన్నీ" అని మళ్ళీ వొత్తిచెప్పాడు రామేష్ఉ.

ఆ చెప్పడంలో ఆవేశం కూడా కనపరిచాడు.

"సత్యం ఆవిష్కరించా" ననీ "జాతీయతను దొలి

చేస్తున్న చీడపురు గేదో దాన్ని బయటపెట్టగలిగా" నని అతను ధన్యవాదాలు కూడా చెప్పుకున్నాడు.

దీంతో, జగ్గప్పకి అతని నిజస్వరూపం నిలువునా అర్థం అయిపోయింది.

రత్తమ్మకి తలే తిరిగిపోయింది.

పురోహితుడు తాను మైలపడిపోయినట్టు కించపడ్డాడు.

సంగీతోపాధ్యాయుడు "పురోడాశం తీసుకు వెళ్లి కుక్కకి పెట్టానుగదా?" అని పశ్చాత్తాప పడిపోయాడు.

ఉబ్బెత్తుగా లేచి జానకీ అన్నపూర్ణా భోజనాల హాల్లోకి వెళ్ళిపోయారు.

"ఏం వెళ్ళిపోతా రేమర్రా?" అని ముసలమ్మ ఆత్రంగా అడిగింది; గాని ఆమె కెవరూ బదులుచెప్పలేదు.

తన కొడుకన్న మాటలతో పరవశ అయిపోయి, మళ్లీ తల్లి ఆత్రంతో ప్రకృతిలో పడి, గంగమ్మ, తల్లి చెవిలో నోరు పెట్టి "ఇలాంటినోముల పాటలు కే అబ్బాయి మొదట పాడవలసినవీ? చూడు, మూడుముళ్ళూ పడి పోనియ్యి తరవాత జానకమ్మకి యెలాంటిసంగీతం నేర్పి స్తాడో నాయన!" అని కళ్ళుతిప్పుకుంటూ గొణిగింది.

సరిగా ఆ సమయాన, బర్రెగొడ్డు అరుపు లాగ హార్మోనియం వాద్యమూ, దాల్లో కలిసి వొక స్త్రీ కంఠమూ వినిపించాయి.

అందరూ వులిక్కిపడ్డారు.

రామేష్ మొగం చేట అయిపోయింది.

వెంటనే ద్వారంకేసి తర్జనితో నిర్దేశిస్తూ "అదిగో అదీ సరయిన సంగీతం, వస్తా నుండండి" అని చెబుతూనే గభీమని లేచి బయటికి దూకా డతను.

## ౨

మేడమీది దక్షిణపుహాల్లో స్తంభంచాటున నుంచుని, వుండుండి మండువా తెరిపిలోనుంచి కిందికిచూస్తూ వుండిన రంగమ్మ, సోఫాలో కూచుని నిశ్చింతగా వార్తాపత్రిక చదువుకుంటూన్న రామేశాని కిదంతా చెప్పింది.

వింతపడి, మండువా వూంచలదగ్గిరికి వచ్చాడతను.

అప్పటికి, రామేష్ఉ "దయచెయ్యండి. అచ్చమైన హిందూసంగీతం వినిపించి యీ దరిద్రులను అనుగ్రహించండి" అంటూ లోపలికి వచ్చాడు.

ఈ మాటలు హిందీలోనే అంటూ వచ్చాడు.

అతని వెనక, నవారుతాటితో హార్మోనియం మెడకి వేలాడవేసుకునిపదిహేను పదహారేళ్ల కుర్రాడు వచ్చాడు.

వస్త్రాదుకట్టు కట్టుకుని, షేర్వాణీ తొడుక్కుని, లేసు గుడ్డ టోపీ పెట్టుకుని — పైగా, మురికి వోడుకుంటూ వున్నాడు వాడు.

వాడి వెనక పది పద్ధెనిమి దేళ్ల యువతి వచ్చింది.

లంగా కట్టుకుని, లాల్చీవంటి చొక్కా తొడుక్కుని, జారుపైటా ముసుగూ వేసుకుని వుందామె.

ఆమె కూడా మురికి వోడుకుంటూనే వుంది.

అక్కడి పరిసరాలు చూసి వాళ్లొకమాటు మొగ మొగాలు చూసుకున్నారు.

తర్జనితో ఆపిల్ల ముసుగు చూపిస్తూ "చూశావా! ముస్తైత్తుకునీ పిల్ల అది; అయినా ముసుగు మానిందా? ముసుగు లేకపోతే ఆదేశంలో గుడిసేటిది అన్నమాట. దేశంఅంటే అదే దేశం. మనదేం దేశమే ఖాదు దేశమూ!" అనడిగింది గంగమ్మ, అపవారించి ముసలమ్మని.

"పెళ్ళి మూక జానకమ్మకీ ముసుగు వేయిస్తావా!" అనడిగింది, అలాగే ముసలమ్మ.

"ఇంకా అడుగుతున్నావా! పుస్తి ముడేసి, ఆచేతుల తోటే నాయన, నెత్తిమీదకి ముసుగు లాగెయ్యడూ!"

"బాగుండదే"

"నువ్వూర్వారుకోవే"

ఇలా అని కళ్ళతో కసిరింది గంగమ్మ.

ఈ వ్యవధిలో వాళ్ళ సాన్నిధ్యం భరించలేక, సంగీతోపాధ్యాయుడు ఫిడేలూ తంబురా పట్టుకువెళ్ళి పురోహితుడికి పక్కగా కూచున్నాడు.

"ఇదేదో కొంచెం చూసేవెడదా" మన్న ఉద్దేశంతో వెనక్కి వెళ్ళి మరో స్తంభం ఆనుకునుంచుంది రత్తమ్మ.

చురుగ్గా చూస్తూ జగ్గప్ప అలాగే వుండిపోయాడు.

భోజనపుహాలు కిటికీ తలుపులు సగం తెరుచుకుని జానకీ, గుమ్మంలో నుంచుని అన్నపూర్ణా యీమహోత్సవం చూడసాగారు.

"జాప్యం సహించలేక "దయచెయ్యండి" అన్నాడు రామేష్, మళ్ళీ హిందీలోనే.

"తల్లీ, కూచోండి. ఈకు బేరపుత్రుణ్ణి మెప్పించండి, మీకు నేను బహుమతీ చేస్తాను" అని తివాసీ చూపిస్తూ గంగమ్మ కూడా చెప్పింది, హిందీలోనే.

ముసలమ్మ "యిప్పు డేమిటీ యీమాయసంత!" అని చీదరించుకుంది; కాని గంగమ్మకీ, రామేష్‌కీ యెదురు చెప్పలేక కళ్ళప్పగించి వూరుకుంది.

అప్పటికి కూచున్నాడు కుర్రాడు "మంచిది" అని హిందీలోనే అని, తలపంకించుకుంటూనూ హార్మోనియం ముందుకి తీసుకుంటూనూ.

చూసి చూసి యువతి కూడా కూచుంది, లంగా చక్రాకారంగా పడేటట్టు.

వెంటనే హార్మోనియం ఝంయి మంది.

దాంతోనే యువతి ఝంయి మంది.

ఉలిక్కిపడి, తొంగిచూసి, కంఠంనొక్కుకుని “అదేమిటి నాయనా!” అనడిగింది రంగమ్మ, మెల్లిగా.

“పిల్లజమీందారు పెళ్ళి కాదుటమ్మా? సంగీతసభ అది” అని బదులుచెప్పాడు రామేశం.

ఈస్థితిలో, పురోహితుడు ఊరికే పైకి చూశాడు.

వారక్కడే యెందుకుండిపోయారో బోధపడక, అతను, కళ్ళు చికిలించుకుంటూ వారిని సంగీతోపాధ్యాయుడికి చూపించాడు.

పిల్ల పెణక లెగరగొడుతూ వుంటే, వచ్చేదారీ పోయేదారీ తెలవక మహాకవి తెల్లపోయి చూస్తూ కూచుని వుండేటట్టు, దిగ్భ్రాంతుడయిపోయివున్నాడు పాపం అతను.

ఇలాంటిస్థితిలో వారుకనపడగా, రామేశం పరిచితుడయి వుండడంవల్ల “దయచెయ్యండి”అన్నట్టు కన్నుగీటాడతను.

ముందు మందహాసం చేసి “రాకూడదు, తప్పు” అన్నట్టు ముక్కుమీద వేలుంచుకుని, తరవాత, రామేశం, డోలు స్ఫురించేటట్టూ, అది తక్కువైనట్టూ చేసన్న చేసి, చివరికి సోఫామీదికి వెళ్ళిపోయాడు.

దాంతో, ఆకాశగంగ లాగ వురకలు వేసుకుంటూ నవ్వు రాగా, మళ్ళీమళ్ళీ గమ్మున ఆపుకునీ, వుండుండీ పకాలుమనబోయీ వూగిపోయాడు సంగీతోపాధ్యాయుడు మొగం అటు తిప్పుకుని.

ఇక్కడ యిది యిలా వుండగా, అక్కడ టుప్రిమీల మీాద టుప్రిమీా లెగిరిపోతున్నాయి.

"సెబాస్" "చాలా బాగుంది" "భలే భలే" "వా వా" అని మధ్యమధ్య పాటకత్తెను హిందీలో మెచ్చుకుంటూ "ఏమనుకున్నారు!" "చూసుకోండి" "సిగ్గుపడండి" "బుద్ధితెచ్చుకోండి" అన్నట్టు మధ్యమధ్య ఆడపెళ్ళివారని కళ్ళతో డెకారిస్తూ, రొమేష్, అభంగ — ఉత్తుంగ — ఆనందతరంగాల మీాద, అలా అలా తేలిపోతున్నాడు, దూదిపింజె లాగ.

అది చూసి "పిళ్ళ ముగం పీళ్ళకేం తెలుసు, నిజమైన సంగీతం అదేనే. అది చెవిని పడిం దంటే నాయన యిక మనలో వుండడే" అని ముసలమ్మతో సొరకాయలు నరికేస్తోంది గోం — గామాయ్.

కొంతసేపటికి యీాపొగడ్తా, యీాప్రచారమూ బాగా వుత్సాహం కలిగించి యెత్తేయ్యగా, యువతి, ఉబ్బెత్తుగా లేచి నుంచుంది, చీమ కుట్టి యెగిసిపడినట్టు.

హార్మోనియం మళ్ళీ మెడకి తగిలించుకుని కుర్రాడు కూడా అంత లాఘవంగానూ యెగిరి నుంచున్నాడు.

ఇద్దరూ పులుకూ పులుకూ చూసుకున్నారు.

పడవ తెడ్ల లాగ చేతులూపుకుంటూ, అవ్యవధానంగా థెయ్యి మని నాటకం తొక్కసాగింది యువతి.

ఆవేశంతో వొంకమా టేభుజానికీ మరోమాటు ఆభుజానికీ గడ్డం తగిలేటట్టు మొగం మార్చుకుంటూ మొయిలు వేగంతోటీ అదే నినాదంతోటీ వేళ్లాడిపోతూ వున్న హార్మోనియం మీటు కుంటూ మెరుపువేగంతో కుర్రాడు ఆమె చుట్టూ తిరగసాగాడు,

ఆచురుకుతనమూ ఆ చాకచక్యమూ చూసి ముగ్ధుడయి, ఆ నృత్యానికి మరింత మాధుర్యం కలిగించి తద్వారా తాను మరింత ఆనందించగోరి, గోమేష్ఉ, కుడి చేతి తర్జనితో నాలుక మడతనేసుకుని మొగరొప్పుల్లాగ యీలలు వెయ్యసాగాడు.

ఆ యీలలతో మహోత్సుక అయిపోయి యువతి గిరగిర తిరిగింది.

గిర్రున తిరిగేసింది.

దాంతో, హాలంతా ముఖరితం అయిపోయింది.

ఆకోలాహంతో మొగిసివచ్చి, సోఫాలో కూచుని వున్న రామేశమూ, అప్పటికీ స్తంభం చాటునేవున్న రంగమ్మామండువా తెరిపి వ్రాచల అంచున కూలబడ్డారు.

శరీరం మరచిపోయి, యువతి, భరతశాస్త్రంలో వున్నవీ లేనివీ కలిపి అడ్డమైన ముద్రలూ పట్టేసింది.

ఇలాగ వొక్కపావుగంట గడిచింది.

చివరికి మొగిరి మొగిరి అలసిపోయి యువతీ, తిరిగి తిరిగి

బడలిపోయి కుర్రాడూ చతికిల బడ్డారు.

నాలుక పీక్కుపోయి, రామేష్టుడు, అరగన్నులతో అప్పటికి అసలైన స్థాయి అందుకున్నాడు.

కొడుకు రసానుభూతి చూసుకుని గంగమ్మ గర్వపర్వత శిఖరం యెక్కింది.

వారి యిద్దరి గొప్పతనమూ మరింత బాగా తెలుసుకుని ముసలమ్మ, బోసినోరు తెరచుకుని కళ్లు తేలవేసుకుంది.

ఆడపెళ్లివారు, ఏమి జరుగుతోందో తెలవకా, అర్థమే కాకా, చివరికి కనపడకా జడావస్థలో పడిపోయారు.

ఇలాగ, మనుష్యులే కాక హాలంతా కూడా అవ్యక్తావస్థలో భాసిస్తున్న యీ సమయాన, ఎప్పుడు — యెలా వచ్చిందో, నాయనమ్మ చూపించిన పళ్లెంలో హారతి కర్పూరం వెలిగించుకువచ్చి, తివాసీ అంచున నుంచునివుంది, అన్నపూర్ణ.

వేదజడుడు కావడంవల్ల రసానుభూతి తక్కువ కాగా, అందరికంటేనూ ముందుగా మైకం వదలి, పురోహితుడు అమాంతంగా లేచినుంచుని, "శుభికే! శిర ఆరోహ శోభయంతీ ముఖం మమా—" ఇత్యాదిగా మంగళహారతి సామయికమంత్రం అందుకున్నాడు.

అతని పక్కనే వున్నాడు కనక, ఆపవిత్ర వేద ఘోషతో వుత్తరాది భూతబాధ విముక్తి కాగా, వెంటనే ప్రకృతిలో

పడి సంగీతోపాధ్యాయుడు, పుణ్యకాలం మించిపోతోందన్న ఆదుర్దాతో గభీ మని ఫిడే లందుకుని, ఫెడీమని కమాను వేసి –

"నీనామరూపములకు నిత్యజయ మంగళం"

అన్న త్యాగరాజు సౌరాష్ట్రరాగం కీర్తన యెత్తుకుని, పల్లవి మాత్రం సంగతు లన్నీ వేసి వాయించేశాడు.

అప్పటి కప్పుడే రామేష్‌కీ యువతికీ కలిపి నివాళి యిచ్చి, పళ్లెం కిందవుంచేసి, అన్నపూర్ణ, భోజనాల హాల్లోకి తుర్రోమంది.

౧౯౮౨ డిసెంబరు భారతినుంచి –
సవరణాలతో

---

తాపీమేస్త్రి రామదీక్షితులు బి. ఏ.

# శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి చిన్నకథలు

## తాపీమేస్త్రి రామదీక్షితులు బి. ఏ.

ఇద్దరూ గోదావరి వొడ్డున తారసిల్లారు.

"మీ దేవూ రండీ?" అనడిగింది, నల్లటావిడ.

"కోనసీమ" అని బదులు చెప్పి "మరి మీ దేవూరు?" అని యెదురడిగింది, యెర్రటావిడ.

"జల్లిసీమ"

"మీ పేరు?"

"రత్తమ్మ"

"వైదీకులా?"

"అవును...మీ పేరు?"

"సుందరమ్మ"

"నియోగులాం?"

"కాదు, వైదీకులమే"

అప్పటి కిద్దరూ కత్తిరివొడ్డు దిగారు.

"మీ రిక్కడెందుకున్నారూ?" అనడిగింది రత్తమ్మ.

"మా అబ్బాయి వుద్యోగం కోసం వచ్చాం"

"దొరికిందా?"

"ఇంకా లేదు"

"ఎన్నాళ్ళయిందీ మీరు వచ్చీ?"

"నిన్ననే నండీ. మీ రెందుకు వచ్చారూ?"

"మేమూ మా అబ్బాయి వుద్యోగం కోసమే — నిన్ననే వచ్చాం. అయితే, మీ కిల్లు దొరికిందా?"

"ఆ, దొరికింది. ముట్లగదీ, దానికి చేరివున్న వసారా యిచ్చా రెనిమిది రూపాయలు కట్టి"

"మాకూ దొరికింది. స్నానాల గదీ, వుడకలూ పిడకలూ పెట్టుకునే పంచపాళీఇచ్చారు, ఆరురూపాయలకు"

సుందరమ్మ బుగ్గలు నొక్కుకుంది, గాజులు గలగల లాడేటట్టు చెయ్యి కొంచెం వూపుకుంటూ.

గాజులు గలగలా ఆడాయి, మిలమిలా మెరిశాయి, అవి చూసి రత్తమ్మ కళ్ళు జిలజిలా మన్నాయి.

"నాలుగు జతల బంగారు గాజులు. ఇంకా యెన్ని నగ లున్నాయో మరి? పెట్టిపుట్టింది" అనుకుం దామె.

చివరి కామె "మీ రెంతమందీ?" అనడిగింది.

"ఇద్దరు కొడుకులూ నేనూను. పెద్దబ్బాయి బి. ఏ. అతని వుద్యోగం కోసమే వచ్చాం. చిన్నబ్బాయికి తొమ్మిదో యేడు"

"నా కొక్క కొడుకూ కూతురూను" అంటూ అందు కుంది రత్తమ్మ.

"మా అబ్బాయి కూడా బి. ఏ. అతని రెక్కమీద బతకడానికే మేము వచ్చాం. మా అమ్మాయికి పదో యేడు వెడుతుంది, రేపు కార్తీకపున్నమికి"

ఇది వింటూనే, మెడ బిగిసివున్నట్టు నటిస్తూ, సుందరమ్మ పైట కొంచెం సడలించుకుంది.

దాంతో, మెడకింది బట్ట కొంచెందిగజారింది.

వెంటనే రెండుపేటల గోవర్ధనం గొలుసు జిగాల్మంది.

అది చూసి రత్తమ్మ చకిత అయింది.

అది గుర్తించి సుందరమ్మ వెన్ను విరుచుకుంది.

"మీఅబ్బాయికి పెళ్ళయిందా?" అనడిగింది రత్తమ్మ.

"ఆ, పదహారో యేడు వెళ్లకుండానే అయింది పెళ్లి. కోడలి కిప్పుడు మూడో నెల కూడానూ"

"బాగుంది. ఉద్యోగస్థుడయేటప్పటికి కొడుకు పుడతాడు. అదృష్టవంతుడు"

"మరి మీ అబ్బాయికి పెళ్ళి—"

"ఇంకా చెయ్యలేదండీ"

"చెయ్యలేదంటే?"

"ఆదిలో, బి. ఏ. అయితే గాని పెళ్ళి చెయ్యనని తండ్రి వ్రతం పట్టారు. ఉద్యోగం దొరికే దాకా పెళ్ళి వద్దని నా నాయనే పట్టు పట్టుక్కూచున్నాడు, తరవాత"

"కాకపోయినా, పెళ్ళి చెయ్యడం మాటలా?" అంది

సుందరమ్మ, కళ్లు తిప్పుకుంటూనూ, తన చేతి రాళ్ళ వుంగరం చూసుకుంటూనూ.

ఆ వుంగరమున్నూ చూసింది రత్తమ్మ.

"ఒక్క జత అయినా నాకు బంగారు గాజులు చేయించాలనీ, తమ కిలాంటి వుంగరం చేయించుకోవా లనీ యెంతో ముచ్చటపడేవారు, నా మహారాజు" అనిన్నీ అనుకుందామె.

అప్పటి కిద్దరూ రేవు చేరుకున్నారు.

రత్తమ్మ, బిందెలో వున్న బట్టలు తీసి, తడిపి, రాతి మీద పడేసి, నీళ్ళందేట్టు కూచుని బిందె తోమసాగింది.

సుందరమ్మ, బిందె బోర్లించి దానిమీద కూచుని "మీ కేమన్నా భూమీ పుట్రా—" అని మాట తేల్చేసింది.

"భూములు నాడే లేవు. కొంప తెగనమ్మి నాయనకి చదువు చెప్పించాను నేను" అని బదులుచెప్పిందిరత్తమ్మ.

"మా కేమాత్రమో వున్నాయి సుమండీ! అయితే మాత్రం కూచుని తినమా? అంచేత వచ్చాం మేము ద్యోగం కోసం" అని చెప్పి సుందరమ్మ, మొగం పక్కకి తిప్పుకుని కళ్ళు చికిలించుకుంది.

క్షణంలో మళ్ళీ యిలా చూస్తూ "మీ కెన్నాళ్ళ యిందీ ఈ యోగం పట్టీ?" అనడిగింది.

"మూడేళ్ళయిందండీ! కలరా వచ్చి యెత్తుకుపోయింది

నా దేవుణ్ణి. ప్రయివేట్లు చెప్పి పోషించేవారు మమ్మల్ని"

"నాకూ అంతే అయింది. ఆసుపత్రి మింగేసిందాయన్ని"

అప్పటికి బిందె తోడడం అయిపోగా, రత్తమ్మ, తన పంచా కొడుకు పంచా కూతురి పరికిణీ వుతుక్కోసాగింది.

వెంటనే సుందరమ్మ, రెండు చేతులతోనూ నీళ్లు చిమ్ముకుంటూ "బాబోయ్, బాబోయ్" అని యెగిసెగిసి పడుతూ మొలలోతుకి నెళ్ళి నుంచుని "అబ్బ! చలిచలి, వేన్నీళ్ళైగాని యెరగనైతిని నిన్నటిదాకా" అంటూ కంఠం దాకా మునిగి లేచి వొళ్ళు తోముకోసాగింది.

౨

ఎలెక్ట్రిక్కు కార్పొరేషన్ దగ్గిర యెదురుపడి "సినీమాకేనా వెడుతున్నారు?" అనడిగింది, సుందరమ్మ.

అప్పుడే విప్పిన గ్లాస్కోమల్లు మడత కట్టుకుని, సువాసన నూనె రాసుకుని తల చక్కగా దువ్వుకుని, జారుముడి వేసుకుని వుందామె.

రత్తమ్మ కట్టుకున్నదిన్నీ చాలా పరిశుభ్రంగానే వుంది; కాని, అది, నీరుకావి పంచె.

ఆమెకూడా తలదువ్వుకుని జారుముడి వేసుకునే వుంది.

"కాదండీ, నే నున్న విద్యమానంలో నాకు సినీమా కూడానా? మార్కండేయ స్వామి గుడికి వెడుతున్నాను"

"మీ అబ్బాయి కేమయినా వుద్యోగం –"

"ఇంకా దొరకలేదండీ! కాని, ఉద్యోగంఆశ వొదులుకున్నాడు నా నాయన. మరి మీఅబ్బాయికి దొరికిందా?"

"ఎందరెందరో యిస్తాం రమ్మన్నారు; కాని మా వాడే వొప్పుకోలేదు"

"అదేం?"

"దిక్కుమాలిన వుద్యోగాలు కానీ – ఈ వుద్యోగాలిచ్చేవాళ్ళకి, అగత్యమే కాని బుద్ధివున్నట్టు లేదండీ"

"ఏం జరిగిం దేమిటి?"

"ఒక జమీందా రన్నాట్ట – ఇచ్చేది పదిహేను రూపాయీలుట సుమండీ, ఇంతాచేస్తే. కాని రాత్రిం బగళ్లు తనని కనిపెట్టుకొని వుండాలిట, చుట్టలూ సిగరెట్టలూ నోటికందిస్తూ. పైగా, సంవత్సరందాకా జీతం యెక్కువ చెయ్యమని అడగననీ, రెండేళ్ళకి తక్కువకాకుండా నౌకరీచేస్తాననీ రాసికూడా యివ్వాలి టండోయ్"

"ఆయనే కాబోలు, నా నాయనతోనూ అలాగే అన్నాట్ట"

"ఇంకో వర్తకు డున్నాట్ట. కా నయితే యిరవై రూపాయి లిస్తాడుట లెండి. అయితే, నెలకిరవై దినాలు సికిందరాబా దనీ శ్రీకాకుళం అనీ, బందరనీ తిరుగుతూ వుండాలిట. ఊళ్ళో ఉండిన పద్దినాలూ తన యింటో

కూచుని వుత్తరాలకు నకళ్లు రాయాలిట, విన్నారా?"

"నా నాయనతో అటు కర్నూలు దాకానూ, యిటు భద్రాచలం పైకీ కూడా వెడుతూవుండా లన్నాట్ట ఆయనే కాబోలు"

"మరో పెద్ద ఆస్తిపరు డున్నాట్టండీ! "వడ్డీ కట్టడం చేతవునా?" అనడిగాట్ట – బి. ఏ. ని అదా అడగడం చెప్పండీ, పోయేకాలం కాకపోతే! తీరా, అందుకయినా సరే అని సిద్ధపడితే –"

"జీతం లేకుండా మూడు మాసాలు పని చెయ్యా లన్న మాటేనా మీరు చెబుతున్నది?"

"మీ అబ్బాయికీ అయిందీ అది?"

"ఆ"

"ఇంకోటి కూడా అన్నాట్ట, మీఅబ్బాయి చెప్పాడో లేదో మరి, తనకొడుక్కీ తనమనమడికీ యింగ్లీషుకూడా-"

"అదెందుకో తెలుసా?"

"వాళ్ళకి యింగ్లీషురాకపోతే "మనకి ఇంగ్లీషు గుమాస్తా యెందు కంటారుటండీ, చూశారా?"

"డబ్బున్నవాళ్ళేన్ని చిలకపలుకు లయినా పలుకు తారు, చూసేం చెయ్యగలమూ మనమూ?"

"చూసేం చెయ్యగలమా? వాళ్ళకే వుండా మహా! ఊరికే కూచోడం యెందు కనిగానీ - మా యింట్లో కాఫీ

ఖర్చుకి చాలదు, వా డిస్తా నన్నది, తెలుసా మరి?"

"మీ మాట యేమోగాని, మాకు మాత్రం కొన్నాళ్ళపాటు అది మహామేరు వయి వుండేది; కాని రాత్రిళ్ళు, తరుచు, తన యింటి దగ్గిర పడుకోడం కూడా తప్ప దన్నాట్ట కాదూ?"

"మ రేటండోయ్! కళ్ళూ కాళ్ళూ మున్నతాయా ఆ అబ్బికి? బ్రాహ్మణపిల్లాడు — బి. ఏ. — తన యింటికి కాపలా వుండడమా?"

"అలా వుంది కాలం"

"ఎవరో సినిమా వాళ్ళు టండీ! రాత్రి వొంటిగంట దాకా రెండాటలకూ కథ చెప్పా లన్నారుట. తడికలు పుచ్చుకుని కుర్రాళ్లు వీధివీధికీ సరిగా తిరుగుతున్నారో లేదో చూడడానికి, మధ్యాహ్నం పూట అంతా వాళ్ళ వెనక వెనకనే తిరుగుతూ కూడా వుండాలిట. మరి జీతం -"

"ఇరవయ్యే గా?"

"మీ అబ్బాయీ వెళ్ళాడూ, అక్కడికీ?"

"వెళ్ళా డమ్మా, వెళ్ళాడు"

"ఒక ప్లీడరుటండీ? తన కొడుకులకు రాత్రీ పగలూ ప్రయివేట్లు చెబితే అన్నం పెట్టి బట్ట యిస్తాడుట. తనకే కాని మరెవరికీ కుటుంబం లే దనుకున్నాడు కామోసు పెద్రినాయన"

"ఆయనే కాబోలు; మావాడికి, జీతమే కావాలంటే పదిహేను రూపాయిలిస్తానన్నాట్ట; కాని తనకోసం, కోర్టుకి కాఫీ పట్టుకువెళుతూ వుండాలట"

"బ్రాహ్మణజన్మనా వాడిదీ?"

"......................"

"నవ్వుకుని వూరుకుంటే కాదండీ! ఇలాంటివాళ్ళకి తగినట్టు గడ్డిపెట్టకపోతే యింకా పెచ్చిపోతారండీ"

"ఎవరో వొకరు పెట్టకపోరు, మన కెందుకూ?"

"ఇంకో వర్తకుడున్నాట్ట. బ్రాహ్మడేట. కొత్తగా కూరల అంగడి పెట్టాడుటండీ. ఊళ్ళో యింటింటికీ తిరిగి, కూరలు కొనుక్కునేవాళ్ళని అందరినీ తన అంగడికి మళ్ళించాలిట. అలా మళ్ళిస్తే — ఆవచ్చినవాళ్ళు తన పేరు చెబితే — వాళ్లు కొన్న కూరలలో వచ్చే లాభంలో నూటికయిదు రూపాయిలు —"

"కావడి బుజాన వేసుకుని వూళ్ళో తిరిగి అమ్ముకు రావాలనలేదు, నయమే కాదూ?"

"బాగా చెప్పారు. మరి మీఅబ్బాయి ఏమిచేశాడూ?"

"ఏటి కడ్డపడ్డాడండీ"

"అంటే?"

"ఆదిలో, టనానికొక రూపాయి వస్తుందనుకున్నాట్ట; కాని, వొక వారం అయింది ప్రవేశించి, పది

రూపాయల[redacted]యంటూ పొంగిపోతూ పట్టుకు వచ్చాడు నా న[redacted]"

"మా వాడు చిల్లరపనులు చెయ్యడు సుమండీ! పుట్టింది బ్రాహ్మణపుట్టుకాయె. ఆపైని బి. ఏ. కూడాను. అసలు, మాకు లోటూ లేదు. మంచిపని దొరికితేనే, ఎప్పటికైనా"

"మీ కేమమ్మా బంగారు పిచికలు. మరి వెడతా, స్వామి దర్శనం చేసుకుని, నా నాయన యింటికి వచ్చా టప్పటికి వంట చెయ్యాలి"

"నేనూ వెళ్ళాలి, ఆలస్యం అయితే టిక్కెట్లు దొరుకుతాయో లేదో? ఏదో కొత్త ఫిలిం వచ్చిందిట. ఇక అవి ఫేషన్లు కావుట, పాటలు కావుట, నృత్యాలు కావుట - బాబోయ్ ..............."

## 3

ఇద్దరూ మార్కండేయస్వామి గుడిదగ్గిర కలిశారు.

"గుళ్ళోనుంచి వస్తున్నారా?" అనడిగింది రత్తమ్మ.

"లేదండీ, బజారుకి వెళ్ళాను, గ్లాస్గో మల్లుతానులు రెండో మూడో పుచ్చుకుందా మని. రేపు రమ్మన్నాడు వర్తకుడు. ఇలా తిప్పడమే కాదు, వొక్క తానుకంటే ఎక్కువ యివ్వడుట. ఇక ముందు దొరకడమే కష్టంటండీ"

"ధర పెరిగిపోయినందుకే యిబ్బందిగా వుండగా, అదోటి కూడానా?"

"ఏమి చెప్పుకోనండీ? ఆదికాలాన, నేను, మధుర చీరలూ, బెంగుళూరి చీరలూ, కంచి చీరలూ, పల్లం పేట చీరలూ, ఉప్పాడ చీరలూ తప్ప మరోటి యెరగను. ఈయోగం పట్టాక, కొన్నాళ్ళనుంచి గ్లాస్గోమల్లు కడుతు న్నాను, ఇక ముందెలాగో మరి?"

"చిక్కుగానే వుండేట్టుంది. వద్దు వద్దు అంటూ వుంటే, నిన్న, చెల్లెలికి నాలుగు పరికిణీ గుడ్డలూ, నాలుగు చొక్కా గుడ్డలూ, నాకోసం మూడు మెట్టూరు మల్లు పంచెలూ తెచ్చి పడేశాడు నా నాయన. మీా రన్నట్టు, ముందుముందు దొరకడం కష్టమేట"

"బాగా కిమతోంది కామోసునేం?"

"ఆ, స్వామి దయవల్ల, చెప్పవద్దూ? రెండు వారాల నుంచి నా నాయన దినానికి రెండున్నర సంపాదిస్తున్నాడు"

"దినానికి రెండున్నర లెస్తున్నా డంటే జ్ఞాపకం వచ్చింది. విన్నారా? ఎవరో బ్రాహ్మణపిల్లాడుటండీ! బి. ఏ. కూడానుట; కాని శూద్రకుర్రాడు లాగ తాపీపని చేస్తు న్నాడుటండీ. మావాడు చెప్పి యెంతో యిదయ్యాడు, అదేం కర్మమండీ?"

"... ... అయితేనూ? మీాచేతిని గాజులు రెండు జతలే కనపడతాయేం? నాలుగు జత లుండేవి కాదూ?"

"ఉండేవి, నిజమే — ఇప్పుడూ వున్నాయి; కాని బరు

వనీ, దినమ్మాల్లా యెందు కనీ రెండు జతలే పెట్టుకుంటు న్నాను, ఊరు పాతబడింది కనక"

ఇలా అంటూనే సుందరమ్మ, పైటచెంగు కంఠం చుట్టూ సవరించుకుంది, బాగా కమ్మేటట్టు.

దాంతో, ఆశ్చర్యం కనిపెట్టేసి, రత్తమ్మ "అదేం, గోవర్ధనం గొలుసేదీ?" అనడిగేసింది.

"సరదా పడితే మా చిన్నబ్బాయి మెడలో వేసి వచ్చాను." అంది సుందరమ్మ, మొగం వంచుకుని.

"మీ అబ్బాయికి వుద్యోగం—"

"చెప్పు లరిగే లాగ — చెప్పు లంటే బూడ్సులు సుమండీ! మావాడు దేశవాళీ చెప్పులు తొడుగుతాడా మరి? అవి అరిగేలాగ తిరుగుతున్నాడు. కాళీలూ వున్నాయిట కావలసినన్ని; కాని వొక్కటీ దక్కా అయింది కాదుట. చూస్తూ చూస్తూ నాసిరకం పనిలో ప్రవేశించడం యెలా గండీ, బియ్యే అయాక కూడానూ."

"మనస్కరించకపోతే యెలాగా ప్రవేశించడం?"

"కానయితే, రెండు నెలలు పూర్తి కావస్తోంది ఇక్కడికి వచ్చి. అయినా —"

"కష్టమే, ఉప్పుతో తొమ్మిదీ కొనుక్కోవాలి, డబ్బు పెట్టి. అయినా, వొక్కటీ మంచిది దొరకదు. నెయ్యీ మజ్జిగా చూస్తున్నారా?"

"బాధగానే వుందండీ"

"అన్నట్టు, మీ కోడలికి గాజులు పెట్టించారా?"

"విన్నారా? అయిదో మాసం రేపటితో వెడుతుంది. సంతోషం కొద్దీ నెల తప్పగానే రాశాం. వెంటనే వచ్చి పుట్టింటివారు తీసుకుచక్కాపోయారు. వారే పెట్టించుకుంటారనుకున్నాం గాజులు. ఇంతకీ, ఎంత గతి కడుక్కుపోయినా గాజులు పెట్టించుకోడం పుట్టింటివారే. అవునంటారా కాదంటారా చెప్పండీ"

"లోక ధర్మం అంతేగా?"

"మా అబ్బాయి, పెళ్లాన్ని విడిచి క్షణం వుండలేడు. వారానికోమాటు వెళ్లి వారం దినా లుండి వస్తూనే వుంటాడు. మొదటే వాడితో చెప్పుకోవచ్చునా? చెప్పకుంటే సిగ్గు—తీరా, అయిదో నెల వెళ్లిపోతుం దనగా, నాలుగు దినాల కిందట వాడితో పంపేసి వూరుకున్నారు"

"అదేం?"

"వారికి ఆనవాయితీ లేదుట"

"పా — పం"

"పాపమో పుణ్యమో వారు చేసిం దదీ. దానిమీద రెండుచేతులా నోరు మూసుకుని మేమే పెట్టించుకున్నాం నిన్న, మాకు తప్పుతుంది టండీ?"

"ఎలాగో వాకలాగ లాంఛనాలు—"

"ఎలాగో వాకలాగ యేమి కర్మం, రాజాగా జరిగించు కున్నాం, మాకు మాత్రం తీరవద్దు టండీ?"

"అదే నే నన్నదీనీ. అయితే, తల్లీ తండ్రీ — "

"రానూ వచ్చారు. గాజులు పెట్టించిన ఉత్తరక్షణాన తీసుకునీ వెళ్ళారు, మళ్ళీ"

"అమ్మో, అంత తొందర యేమిటీ? ఇవాళ తీసుకు వెళ్ళగూడదూ?"

"నేనే కాదు, ఇరుగూ పొరుగూ కూడా అలాగే అడిగారు, వింటేనా?"

"మరి మీ అబ్బాయి — "

"అయితే, నేనూ వస్తాను పదండి అంటూ వెంట పడ్డాడు మావాడు. మనలో మన మాట, మావాణ్ణి నేనే పంపించాను సుమండీ!"

ఇలా అని, సుందరమ్మ, ముక్కూ మూతీ తిప్పు కుంటూ చురుగ్గా చూసింది.

"తెలిసింది కాదు, నిన్ననే వచ్చి మీ కోడల్ని చూస్తును" అంది రత్తమ్మ.

"చూద్దురు గాని, చూద్దురు గాని — మరి పోవాలి. ఇవాళ చింతామణీ నాటకంట. పెందరాడే రెండు మెతు కులు నోట్లోవేసుకుని — నా చిన్నకొడుకు గంటనుంచి తొందలు విడిపించేస్తున్నాడు."

ఇలా అంటూనే సుందరమ్మ తుర్రుమంది.

రత్తమ్మ, ముందు రిచ్చపడి, తరవాత గుడికి వెళ్ళింది.

౪

ఇద్దరూ మిషన్ ఆసుపత్రి ఆవరణలో యెదురు పడ్డారు.

"ఇలా వచ్చారేం?" అనడిగింది సుందరమ్మ.

"మా బంధువుల్లో వొకమ్మాయికి రాకరాక కడుపు వచ్చింది. ఎందుకయినా మంచిదని పురిటికి ఆసుపత్రికి వచ్చారు. చూసి వస్తున్నాను"

"పురుడు వచ్చిందా?"

"ఆ, నాలుగు దినాలయింది వచ్చి, గుమ్మడి పండు వంటి పిల్లాడు పుట్టాడు. పుట్టింటివారూ, అత్తింటివారూ పొంగిపోతున్నారు, పెన్నిధి అబ్బినట్టు"

"అబ్బరమా? అయితే, అందరికీ అలాంటి పుట్టింటి వారు దొరకవద్దూ?"

"అదేమిటండీ, కూతురు బాగు చూసి ఆనందించని పుట్టింటివా రుంటారా లోకంలో?"

"అయ్యో, అడిగారూ మా వియ్యాల వారిసంగతి?"

"అదేమి టండీ?"

"అదేమి టంటే? మాకోడలికి వొళ్ళంతా నీరుపట్టింది. అక్కడి డాక్టరు భయపెట్టాడు. తీసుకువచ్చి మా యింటి మీంద పడేశాడు తండ్రి"

"పురుడు వచ్చిందా?"

"ఇంకా లేదండీ! తల్లీ తండ్రీ మాత్రం వచ్చి మానెత్తి మీద కూచున్నారు, కోరి వింతవింత కూరలూ పచ్చళ్ళూ చేయించుకుంటూ"

"శాబాసు"

"కూతుర్ని కనిపెట్టుకుని తల్లీ, గోదావరి రేవులు కని పెట్టుకుని తండ్రీ కూచుంటారు. ఎక్కడో పనికి మాలిన సంబంధం వచ్చిపడింది మాకు, చచ్చిపోతున్నాను, వారిని కూచోపెట్టి మేపలేక"

"మీ అబ్బాయికి వుద్యోగం —"

"ఇంకా దొరకలేదండీ! ఏమిటేమిటో వున్నాయి; కాని మావాడు పెద్ద మనుష్యుల దగ్గిరే కాని — అదయినా దర్జాగా కూచుని ఫురమాయింపులు చేసే పెద్ద గుమస్తాపనే కాని చెయ్యడండీ! నాలుగు రాళ్లు పైగా కూడా దొరుకుతూ వుండాలి. అలాంటిది వచ్చినప్పుడే అని చూస్తున్నాడు"

"మా కలా సాగదండీ మరీ! మా అబ్బాయి యేటి కడ్డపడ్డాడు సుమండీ! దినానికి మూడు రూపాయిలు తెస్తున్నా డిప్పుడు. ఎవరో పెద్ద రెడ్డిగారుట, పెద్దపెద్ద కంట్రాక్టులు చేస్తూ వుంటారుట వారు. నాలుగు లక్షలకు వొప్పుకుని పెద్ద ఆసుపత్రి కట్టిస్తూన్నారు టిప్పుడు.

జీతానికి రమ్మంటున్నారు వారు, పైని వుండి పనులు చేయించడానికి నా నాయన్ని"

"కూలీల మీద మేస్త్రీ పనా?"

"ఏమిటో చెప్పాడు, ఆపేరు జ్ఞాపకం లేదు. కానీ – నువ్విలా రా తల్లీ! ఇది నా చిట్టితల్లి. మీరు మార్కండేయస్వామి గుడి దగ్గిర కనపడ్డారూ? ఆవేళ, మధ్యాహ్నం యెండవేళ, యెవరో వొకావిడ రెండు జతల గాజులూ, గోవర్ధనం గొలుసూ అమ్ముకుందిట బజార్లో. అప్పు డక్కడే వుండిన మా అబ్బాయి, పాతికరూపాయీల లాభం యిచ్చి అవి కొనేశాడు. ఇదిగో, ఆ గాజులు, చెరిపించి దీనికి రెండు జతల గాజులూ, మిగిలిన బంగారంతో చెవులకు దుద్దులూ లోలకులూ, ముక్కుకి బేసరీ నిమ్మగుత్తీ చేయించాడు. గొలుసు మెరుగు పెడుతున్నాడు పనివాడు"

"డబ్బెంతాయిప్పుడుకూలీల దేనండీ, ఏం, చేయించక?"

"......అదేం, మీ చేతిని వుంగరమూ, తక్కిన గాజుల జతలు రెండూ కనపడవేం?"

"అలాంటివి చూస్తే ఆసుపత్రివాళ్లు డబ్బుదో చేస్తారు. అంచేత, తీసి దాచివచ్చాను"

"రాత్రి యిక్కడ పడుకోవాలి కాబోలు, పాపం పాత బట్టలతో వచ్చారు"

"అవునండీ"

"కోడలి కేమయినా సుఖువుగా వుందా?"

"ఏం, వుండకా? వారందినాలకీ సూదిమందు కే తొంభై రూపాయి లయినాయి. సుఖువుగానే తిరుగుతోంది, యివాళో రేపో పురుడు నస్తుం దంటోంది దొరసాని"

"మంచి ముహూర్తాన మీ అబ్బాయి కొమాళ్ల తండ్రి కావాలి. మరి వెడతా నండీ"

"నడుస్తూ వుండండి, నేనూ వస్తాను. స్థానమూ, గగ్గయ్యా వచ్చారుట సావిత్రి ఆడడానికి. ఇది తప్పితే మళ్లీ యెన్నాళ్ళకో గాని దొరకరు"

రత్తమ్మ తెల్లబోయింది. చేసేది లేక చక్కాపోయింది.

౫

ఇద్దరూ జయాటాకీసు పక్కన కలుసుకున్నారు.

రత్తమ్మ, తెల్లని మల్లుపంచె కట్టుకుని వుంది.

ఆమె మెడలో గోవర్ధనం గొలుసూ, చేతులకు బంగారు గాజులూ మిలమిల మెరుస్తున్నాయి.

ఆమె కూతురు, పువ్వుల పరికిణీ, గళ్ల ఫ్రాకూ తొడుక్కుని వుంది.

ఆమెకున్నూ, చేతులకు గాజులూ, చెవులకు దుద్దులూ లోలకులూ, ముక్కులకు బేసరీ నిమ్మగుత్తీ వున్నాయి.

సమీపాన, రత్తమ్మ కొడుకు ఎవరితోనో మాట్లాడుతూ నుంచున్నాడు.

సుందరమ్మ, మాసికలు వేసిన పాతపంచె కట్టుకుని వెలవెలపోతున్నట్టుంది; కాని రత్తమ్మని చూసి గాంభీర్యం తెచ్చుకుంది.

ఆమె చిన్నకొడుకు, జంతికల దుకాణం దగ్గిర నుంచుని తల్లికేసి చూస్తూ ఊటలూరుతున్నాడు.

"అదిగో, సూటు వేసుకుని దొరటోపీ పెట్టుకున్నాడూ అతనే నండీ నా నాయన! రెడ్డిగారు నెలకి నూట యాభై రూపాయి లిస్తున్నా రిప్పుడు" అంది రత్తమ్మ.

"కూలీల మీద మేస్త్రీకి అంత జీతం యిస్తారా యెక్కడైనా?" అనడిగింది సుందరమ్మ, బుగ్గలు నొక్కుకుంటూనూ, కళ్లు తిప్పుకుంటూనూ.

"మేస్త్రీ కాదు, సూపర్నైజరుగా!"

"తాపీపనివాడి కంత మంచి వుద్యోగం యిస్తారా యెవ రయినా?"

"అంత మంచిపని యిస్తారా" అని వింతా, "అంతపెద్ద జీతం యిస్తారా" అని ఆశ్చర్యమూ యెందుకూ? అది మనిషి బుద్ధిని పట్టీ, తాహతుని పట్టీ, నడతని పట్టీ వుంటుంది. ఆ రెడ్డిగారి దగ్గిరే — వొక బ్రాహ్మణపిల్లాడు — బి. ఏ. కూడానుట — అప్రెంటిసుగా చేరాట్ట ఆరుమాసాలు

తిరిగితిరిగి నౌకరీ దొరక్క. ఎవరికో యెస్టిమేటు కాగితం యిచ్చి, వివరాలు చెప్పి, జవాబు తొరగా పంపమన్నారని చెప్పిరమ్మన్నారుట రెడ్డిగారు. అంటే, ఆ బ్రాహ్మణ బి. ఏ. "నే నలాంటి నామోషీపనులు చెయ్యనన్నాట్టండీ! అదేమిటండీ, అట్టెండరుగా చేరాక మిడిసిపాటు కాకపోతే!" అని ముదలకించి చురుగ్గా చూసింది రత్తమ్మ.

"ఏమో నే నేమెరుగుదునూ!" అంది సుందరమ్మ, మొగం పక్కకి తిప్పేసుకుని.

"అప్పుడక్కడ వొక పెద్దమనిషి వున్నాట్టండీ!" అంటూ మళ్లీ అందుకుంది రత్తమ్మ, మరికాస్త దగ్గిరసావెళ్లి.

"ఆయన, ఆపిల్లాడి పుట్టుపూర్వోత్తరా లన్నీ యెరుగునుట. ఇంతా చేస్తే, ఆ అబ్బాయి తండ్రి వంట బ్రాహ్మడు టండీ! ఎందుకో ఆపరేషను చేయించుకుని, చీము పట్టగా విషమించి, ఆసుపత్రిలో దిక్కుమాలిన చావు చచ్చాడుట అతని తండ్రి. ఆ అబ్బాయి తల్లి, మొగుణ్ణెప్పుడూ నసిపెట్టలేదుట. సినీమా తార ల్లాగ వేషాలు వేసుకుని షష్టిగడియలూ వూరమ్మట తిరుగుతూ వుండేది టావిడ. ఒకమూల, మొగుణ్ణి, ఆసుపత్రిలో కిందికి దింపుతూ వుండగా, మరోమూల, ఆవిడ, నాటకశాల దగ్గిర టిక్కెట్టుకోసం స్వయంగా యెగబాకుతోందిట. ఇదంతా యేకరువు పెట్టి "ఎస్టిమేటు పట్టుకు-

వెళ్ళడం నీ బతుక్కి నామోషీ అయిందా!" అని డెకా రించార్ట, ఆపెద్దమనిషి, ఆపిల్లాణ్ణి. దీనిమీద, రెడ్డి గారు "నువ్వింక మా కక్కర్లేదు, దయచెయ్యి" అని సాగనంపేశారట ఆపిల్లాణ్ణి. బ్రాహ్మడయితే మాత్రం, నీతీ జాతీ లేకపోయాక పూజిస్తారటండీ లోకులూ!"

సుందరమ్మకి మాట రాలేదు.

కాలి బొటనవేలితో నేలమీద రాస్తూ మొగం వంచేసుకుం దామె.

అప్పుడు, సుతారంగా తల పంకించుకుని, రత్తమ్మ "ఆవేళా? మనం ఆసుపత్రిలో కలుసు కున్నామూ!" అంటూ మళ్ళీ అందుకుంది.

"అక్కణ్ణుంచి నే నింటికి వెళ్ళాటప్పటికి, నా నాయన, రెండు జతల బంగారు గాజులూ, వొక రాళ్ల వుంగరమూ కొనుక్కువచ్చాడు. అంత కితమే యెవరో వొకావిడ అమ్ముకుందిట అవి. మళ్ళీ పాతిక రూపాయీలు లాభం యిచ్చి అవిన్నీ కొనేశాడు నా నాయన. "పెళ్ళిలో, నీ పెళ్ళానికి పెట్టుకుందువు గాని దాచుకో నాయనా" అన్నాను నేను; కాని యెంత చెప్పినా నా మాట వినక "నేను నాన్నబదులూ నీబదులూ నిన్నే సంతోషపెట్టాలి. నా పెళ్ళినాటికి నేను మళ్ళీ సంపాదించుకో లేకపోను, నువ్వే పెట్టుకో" అని గాజులూ గోవర్ధనం గొలుసూ నేను పెట్టు

కునీ దాకా బలవంతం చేశాడు నా నాయన. ఇవిగో చూశారా!"

ఇలా అనుగుతూ వొకచేత గొలుసు యెత్తిపట్టుకుని, గాజులు కనపడ్డాని కొక చెయ్యి ముందుకి చాపి, మరీ దగ్గిరసా వెళ్లింది రత్తమ్మ; కాని సుందరమ్మ కిక్కురుమనలేదు.

రత్తమ్మకి చిరునవ్వు వచ్చింది; కాని అది ఆపుకుని ఆమె "నేను నా నాయన మాట తీసెయ్యలేకపోయానండీ! ఉంగరం మాత్రం నా బలవంతాన అతనే పెట్టుకుంటున్నాడు సుమండీ! మొలిచినట్టు సరిపోయింది అతని అనామిక కది. అతను స్వంతంగా చేయించుకున్నట్టే అమరింది అది. మార్కండేయస్వామి దయవల్ల మా కిక లోటు లేదు. నా నాయనకి, వెయ్యి నూటపదహార్లూ వెండి చెంబూ వెండి కంచమూ పట్టుతాపితాలూ యిస్తామనీ, నాకూ నా చిట్టితల్లికీ చెరో నూటపదహార్లూ తక్కిన లాంఛనాలూ యిస్తా మనీ – యెవరో కాకినాడ కాలేజీలో ప్రొఫెసరుట, తన కూతుర్ని చేసుకోమంటూ నిన్ననే వచ్చారు. ఏలూరినుంచి, ఆయన వుండగానే "రేపు పెళ్ళికొడుకుచూపులకువస్తున్నా" మని గుమాస్తా చేత కభురుచేశా రొక ప్లీడరుగారు. తొందర ఎందుకని మే మింకా యెవరికీ మాట యివ్వలేదు. ఇద్దరు పిల్లలూ రజస్వల అయినవాళ్ళేట. బంగార బొమ్మలు కూడా

నుట. ఏలూరిపిల్ల బాగా పాడుతుందిట గాని, కాకినాడ పిల్ల ఎలాంటి పురాణమూ కూడా ఎంచక్క చెబుతుందిట. నా నాయన పెళ్ళికి మీరు తప్పకుండా రావాలి సుమండీ! ఏదీ, నాయనా, యిలా రావోయ్! బాగుం దేమో చూస్తారు, నీ వుంగరం వోకమాటు సుందరమ్మగారికి చూపించూ. పాపం, మన మంటే యెంతో అపేక్ష ఈవిడకు" అంది కళ్ళు చికిలించుకుంటూ.

సుందరమ్మ మొగం యెత్త లేదు.

ఇటయినా తిప్ప లేదు.

మాట్లాడ లేదు.

నుంచోనే లేదు.

ఒక్క అంగలో వెళ్ళి చిన్న కొడుకు రెక్క పట్టుకుని వొక్క గుంజు గుంజింది ఆమె.

ధుమధుమ లాడుతూ, వాణ్ణి బరబరా యీడ్చుకు పోతూ రెండో అంగలో నాళంవారి సత్రం దాటేసింది.

చిరునవ్వు నవ్వుకుంటూ, తల పంకించుకుంటూ, చూస్తూ వూరుకుంది రత్తమ్మ.

అప్పటికి తల్లి దగ్గిరికి వచ్చి, తాపీమేస్త్రి రామదీక్షితులు బి. ఏ., ఇదేమిటో అర్థం కాక, తల్లిని విడిచి సుందరమ్మనీ, సుందరమ్మని విడిచి తల్లినీ చూస్తూ నిలిచి పోయాడు.

ఇదంతా చూసి పక పక నవ్వుతున్నట్టు, జయా టాకీసు వారి లౌడ్‌స్పీకరు బర్రు మంది.

---

౧౯౪౭ ఫిబ్రవరి ఆంధ్రశిల్పినుంచి

---

౧ - ౧౨ - ౪౬ తేదీ నవోదయ సంచికలో ప్రకటితమైన శ్రీరావూరి గోవిందాచారిగారి "కూటికోసం" అనే చిన్నకథ చదవగా, తోచిన కథ యిది.

# గులాబీ అత్తరు

# శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి చిన్నకథలు

## గులాబీ అత్తరు

ఒక్క అడుగు వేస్తే దివాంజీ కనపడతాడు.

అతగా డొక్కమాటు తనకేసి చూస్తే చాలు నని ఆత్రపడుతూనూ, అతని కటాక్షం ఆశించీ, అతని అనుగ్రహం మొయిరుచూస్తూనూ, అతని ఆలంబనం నమ్ముకునీ, అతనిచేత "సరే" అనిపించుకోడానికి తగ్గ యెత్తులాలోచించు కుంటూనూ, అయినా, అతని లోభగుణం మాత్రం లోపల్లోపల గర్హించుకుంటూనూ ఆగదిలో పరివేష్టించి వుండిన ఆశ్రితులూ, పౌరప్రముఖులూ, రాజబంధువులూ, రాజపురుషులూ కొంద రక్కడికే కనపడుతున్నారు.

వారిలో కొందరు తనకేసిన్నీ చూశారు.

అలాంటి చోట నుంచుని, మొదట వొక్కమాటు గదిలోకి తొంగిచూసి, తరవాత నిటారుగా నుంచుని, నుంచున్న వెంటనే తాపీగా రెండు చేతులూ చాపి, గభీమని బిరడా తీసి సీసా గాలివాటూన పెట్టాడు షుకురల్లీఖాను, తల వెనక్కి విరుచుకుంటూ.

బిరడా తీశాడు, అంతే, వెంటనే బిగించేశాడు.

కాని, ఆ క్షణమాత్రానికే అతని చుట్టూ వుండిన జవానులు తుళ్లిపడి మత్తెక్కుతున్నట్టయిపోయారు.

లోపల వుండిన పెద్దమనుష్యులు, ఉలిక్కిపడి మొగ వూపిరి తీసుకుంటూ యిటు చూశారు.

దివానుకి పక్కగానూ కొంచెం వెనకవాటుగానూ నుంచుని వుండి, అతని రాకలు ఓరకంట చూస్తున్న ఠాణేదారున్నూ చకితుడై "వచ్చాడా!" అన్నట్టొక మాటు గుమ్మంకేసి చూసి, మళ్ళీ మొగం వంచుకున్నాడు, సాలోచనగా.

అప్పటికప్పుడే చర్రున మొగం పైకెత్తి "ఏయ్! ఏమిటీ కంపు!" అంటూ గర్జించాడు దివాంజీ, దగ్గుకుంటూనూ తీక్ష్ణంగా చూస్తూనూ.

దీంతో పండువెన్నెట్లో కటికిచీకటి రేఖ విరిసినట్టయింది.

కొంచెం ఘాటుగానే వుండినా, హృదయంగమమైన వట్టివేళ్ళ అత్తరు కమ్మదనం దివాంజీకి కంపుగా తట్టడం చూసి, లోపలివారందరూ మొగమొగాలు చూసుకున్నారు, ఉబికిన నవ్వు కళ్ళల్లో కుక్కుకుంటూ.

"అరే, అరే" అనుకుంటూ మొగం పక్కకి తిప్పుకుని ఠాణేదారు పెదవి కరుచుకున్నాడు, తన రసికత గుర్తించమన్నట్టొక రాజబంధువు కేసి బెల్లించి చూస్తూ.

జవానులున్నూ అందుకు వింతపడి, అపవారించి పెద వులు కరుచుకున్నారు.

ఖాను కొయ్యే అయిపోయాడు.

కంపు అన్నమాట అపశ్రుతిగా కనపడిం దతనికి.

మాంచి పరువమైన యాభై యేళ్లవయస్సున, అత్తరు సౌరభం కంపుగా వెలపరించుకునే మనిషి కనపడడం అతని కిదే మొదటిసారి.

మొన్న మొన్న నే — రెండు మాసాలపాటు నానా పాట్లూ పడిగాని గోలకొండకోటలో అడుగు పెట్టలేక పోయా డతను.

అసలు, వజీరు దర్శనమే కాలేదు నెలా పదిహేను దినాలు పడిగాపులు పడివుంటేనే గాని.

ఆప్రయత్నంలో, నిజంగా, తల ప్రాణం తోకకు వచ్చిం దతనికి; కాని దర్శనం యిచ్చాక మాత్రం యీ వట్టివేళ్ల అత్తరుకే ఆవజీ రెంత ముగ్ధు డయిపోయాడు?

అప్పుడక్కడ వున్నవారున్నూ ఎంత సంబరపడ్డారూ!

తరవాత, నవాబున్నూ యెంత మెచ్చుకోలేదూ!

మరియిక్కడ, పెద్దాపురంలో, అడుగు పెట్టిననాడే కావలసిన భోగట్టా అంతా దొరికిపోయింది.

మర్నాడు ఠాణేదారు ప్రసన్ను డయిపోయాడు.

మూడో నాడే కోటలో ప్రవేశం దొరికింది.

అయితే, అంత సౌలభ్యానికీ చివరి కిదా పరిణతి?

హిందువులలో విభ్రమవిలాసాలకు తగినంత విలవ లేక పోవడం అత నెరుగును.

పోనీ, అంటే నిర్లిప్తత కూడా అంతంతగానే వుండడమున్నా అత నెరుగును.

అయితే మాత్రం యింత తల్లకిందులా?

ఇంతకీ:– అత్తర్లు సువాసన చెడుకంపుగా బాధపడే మనిషి, రాజు తరవాత రా జంతవా డయి వుండడమా?

రాచ కీవికి ఇది ప్రశంసావహమా?

దీనివల్ల, మహారాజు ప్రాభవం విషయమూ, వైభవం విషయమూ దివాంజీకి లక్ష్యం లే దనుకోవాలా? లేక, మహారాజు ప్రవృత్తి కూడా యిలాంటిదే అనుకోవాలా?

ఇది మిక్కిలీ అసంభావ్యంగా కనపడిం దతనికి.

"చివరి కేది యెలా సంభవిస్తుందో!" అని అనుమానమున్నా పట్టుకుంది.

ఇంతమాత్రాన నిరాశ చేసుకోలేదుగాని చేసుకోక తప్ప దేమో అన్నట్టు జవాన్ల కేసి అభావదృష్టులు పరిపా డతను.

ఈస్థితిలో "ఏయ్ జవాన్!" అని పిలిచాడు ఠాణేదారు, ద్వారం కేసి చూస్తూ.

"చిత్తం బాబయ్యా" అంటూ వెంటనే లోపలికి వెళ్ళి జవాను "ఢిల్లీనుంచి అత్తరువర్తకు డొకడు వచ్చి దర్శనం

కోరుకుంటున్నాడండి" అని విన్నవించాడు.

దీనిమీద "అతనే, నేను మనవి చేసుకున్న సాయిబే నండి" అన్నాడు ఠాణేదారు, మెల్లిగా; కాని దివాంజీ, మొగం పైకెత్తలేదు.

పైపెచ్చు "దివాణంలోనే అంగడి తెరుస్తా డటనా సాయిబు?" అని ముదలకించాడు, కొంచెం కటువుగా.

ఇది విని ఖాను తెల్లపోయాడు.

జవానే కాదు, ఠాణేదారు కూడా జంకిపోయాడు, అందుకు ప్రత్యుత్తరం చెప్పడానికి.

కాని "చిత్తగించారూ!" అంటూ వాక బోసినోటి శాస్త్రులు మాత్రం అందుకున్నాడు, తన ప్రతిభ చూపించ డానికి మంచి అవకాశం దొరికిందన్న ఉత్సాహంతో, నలుగురికేసీ చూస్తూ.

అయితే, అప్పుడు కూడా దివాంజీ మొగం పైకెత్తి చూడకపోగా, అతణ్ణి మాత్రం వుద్దేశించి, ఒక్కొక్క మాట కొక్కొక్క పెద్దమనిషికేసి చూస్తూ "దివాణం లోనే అంగడి తెరుస్తాడటనా?" అంటే చెప్పలేను గాని, అతను చేసిందాల్లో మంచి భావుకత మాత్రం కనపడు తోంది. ఏమంటే? ఠాణేదారుగారి పరిచయ వాక్యాలవల్ల అతను ఫలానా అని మాత్రమే తెలుస్తుంది. అతని సామర్థ్యం అజ్ఞాతంగానే వుండిపోతుంది. ఆవిషయం తనకి

తానై చెప్పుకోడం యెవరికీ రసికతాముద్ర కాదు. అంచేత, తన అత్తరు సువాసనతోనే తన విషయం యెూవత్తూ విశద పరుచుకున్నా డతను. ఇది చాలా గొప్పగా వుంది. ఢిల్లీలో మసులుకుంటున్న మనిషి కిదొక లెక్కా మరి? అక్కడ యెంతంతలేసి ఉమ్రావు లున్నారు? వారి దగ్గిర మసులుకునే మనిషి సామాన్యు డయి వుంటాడా? చాలా బాగుంది. తప్పకుండా చూడ తగ్గవా డతను'' అన్నాడు శాస్త్రులు, చివరిమాట ఠాణే దారు కందచేస్తూ.

అయినా, దివాంజీ మాట్లాడలేదు.

చూడనే లేదు.

రాస్తూరాస్తూ వుండిన కలం మాత్రం కింద పెట్టేసి పొడుంకాయ అందుకున్నా డతను, అంతే.

౨

"ప్రవేశపెట్టు'' అన్నాడు ఠాణేదారు, సరే అనే మాట దివాంజీ ప్రకటపరిచే పద్ధతి అది అని తెలుసు కనక.

ఈమాటమీద దివాంజీ కనుబొమ్మలు ముడిపడ్డాయి.

ఏదో వొక గభీరాలోచన అతని బుర్రలో ప్రవేశిస్తూ అది కళ్ళల్లో తళుక్కుమంది.

తన రసజ్ఞత అంతా వ్యర్థం అయిపోయినందుకు కించ

పడుతున్న శాస్త్రిలు అది చూసి ఉలిక్కిపడ్డాడు.

అప్పటి కప్పుడే వొక్క అంగలో లోపలికి వెళ్ళి "దివాంజీవారికి కోటి సలాములు. నేను ఢిల్లీనుంచి వచ్చా నండీ, ఏలినవారి పాదాలు వెతుక్కుంటూ" అన్నాడు ఖాను, చేతు లూపుకుంటూనూ, మూడు మాట్లు వంగి లేస్తూనూ.

"ఏమి పని?" అనడిగాడు దివాంజీ దర్పంగా, అతని సలాములు కళ్ళతో అందుకుని.

"నే నత్తర్లు తయారుచేస్తాను మహాప్రభూ! దక్షిణ దేశంలో, గోల్కొండ తరవాత పెద్దాపురం వొక్కటే చూడతగ్గది అని విన్నాను, రెక్కలు కట్టుకువచ్చివాలాను, తమరు కటాక్షించాలి" అని వేడుకున్నాడు ఖాను.

"రెక్క లుండడమే వస్తే యెక్కడో వొకచోట వెళ్ళి వాలక, ముడుచుక్కూచుంటాడా మరి యెవ డయినా?" అని ముదలకించాడు దివాంజీ.

అందులో వున్న దెబ్బ ఖాను గుర్తించకపోలేదు; కాని "తమరు సరిగా సెలవిప్పించారు మహాప్రభూ! ఏమంటే, రెక్క లున్నందుకు వినియోగం, యెక్కడ సరసు లుంటే అక్కడ వెళ్ళి వాలడమే. కనక నే నాలుగు తరాలనాడు, మాకుటుంబం, పారశీక దేశం విడిచి ఢిల్లీ వచ్చి వాలింది. వచ్చాక కూడా సైన్యంలో చేరడాని

కొన్ని అవకాశాలు తటస్థపడినా, పేరు తెచ్చిన కళాజీవిక విడిచిపెట్టలేక అత్తరులే తయారుచేసి ఢిల్లీ పాదుషాల ఆదరగౌరవాలు పొందుతోంది" అన్నాడు, ధోరణి మార్పించ దలిచి.

దీంతో "కావచ్చు" అన్నాడు దివాంజీ, కొంచెం వడి మళ్ళి; కాని చూపుల్లో మాత్రం సారళ్యం అంకితంకాలేదు.

"మా నాయనగారి సెలవుపొంది, నేను, దక్షిణదేశ ప్రభువులను సేవించుకోడానికి వచ్చాను. గోల్కొండ నవాబుగారూ, అక్కడి వజీర్లూ మాపరిశ్రమ గుర్తించి మిక్కిలీ ఆదరించారు"

"ఇంకేం?"

"ఇంకేమంటే మనవిచేసుకున్నాను గదా, గోల్కొండ తరవాత పెద్దాపురమే చూడతగ్గదని విన్నానని! ముందు తమ రిది చిత్తగించకోరుతున్నాను."

ఇలా అని, ఖాను, మూత తెరిచి వొక చిన్న పెట్టె దివాంజీ సందుకాపెట్టెమీద వుంచాడు.

శోభాగాన, ఎర్రని ముఖుమల్ గుడ్డ అతికించిన చక్కని పెట్టె అది.

అందులో వొక చిన్నసీసా.

చక్కని నగిషీపనితో యెంతో ముచ్చటగా వుందది.

సీసాలో సగానికి పైగా అత్తరు వుంది.

అది చూసి అక్కడివా రందరూ గుటకలు మింగారు.

“అది మల్లె అత్తరు మహాప్రభూ! అందులో వున్నది రెండేతులాలు; కాని రెండువసంతాలకుతయారయిందది”

“వోక్స్”

“మావస్తువు మర్యాద మాకు మేమయి చెప్పు కోడం ధర్మం కాదు, చిత్తగిస్తే తమకు తెలియందీ కాదు. అయితే, మొగం కొంచెం యెడంగా వుంచి మరీ మూత తీయించండి మహాప్రభూ”

దీనిమీద, అక్కడివా రందరూ తమ ఘ్రాణేంద్రియానికి ఏకాగ్రత అలవరుచుకున్నారు; కాని “నూట్టాడా టప్పటికి ముందు మూతతియ్యడమే పనా మాకు?” అనసి గాడు దివాంజీ, ముసుసుగా.

ఖాను మళ్లీ కుతకుత లాడిపోయాడు.

అయితే, అధికారదర్పం ఒకొక్క మనిషిలో ఎలాంటి పశుప్రవృత్తి రేకెత్తిస్తుందో అతనికి తెలుసు.

లక్షల కొద్దీ అధికారులతో నిండివుండిన ఢిల్లీ నగరంలో, అతను, మొదట ఆర్జించింది యీపరిజ్ఞానమే.

ఇలాంటి వాటికి నసాళం అంటేటట్టు బదులు చెప్పడమూ అతనికి చేత నవును.

మరొక పనిమీద వచ్చివుంటే అత నందుకు సందేహించకా పోవును.

కాని, యిప్పుడలా చేస్తే కార్యం భంగపడుతుంది.

పారితోషికం కంటే, తన అర్థగ్రకు దేవదుంధుభులు మోగడం అతనికి మిక్కిలీ అగత్యం.

అది, రాజు యెదట పడగలిగితేనే సిద్ధిస్తుంది.

రాజసభలు కంటకభూయిష్ఠాలూ, హింస్రకమృగాకీర్ణాలున్నూ.

పాలకోసం రాయి మొయ్యాలి.

అంచేత, అతనోపికపట్టాడు.

ఇంతేకాదు.

అలాంటి దురుసు మనిషిని, అందుకు తగ్గట్టు మాట్లాడి అంతకంటే యెక్కువగా నొప్పించడం కంటే, తగ్గి మాట్లాడి, దారికి తెచ్చుకుని, పిడికిట పట్టుకుని ఆడించడం కూడా వ్యవహర్తల లక్షణమే.

ఈనిశ్చయంతో అతను "ఏలినవారి —" అంటూ ప్రారంభించాడు; కాని, మాట సగంలోనే కలగజేసుకుని, ఠాణేదారు "దివాంజీవారు అది సావకాశంగా చిత్తగిస్తారు, ముందు నువ్వు వచ్చిన పనేమిటో మనవిచేసుకో" అని అందించాడు.

"చిత్తం, చిత్తం" అంటూ మరోపెట్టె తెరిచి దివాంజీ యెదట వుంచాడు ఖాను, ఠాణేదారు సమయస్ఫూర్తికి కళ్లతో మెప్పు చూపిస్తూ.

లో భాగాన ఆకుపచ్చ ముఖమల్ గుడ్డ అతికించిన చక్కని పెట్టె అది.

ఎర్రని అత్తరుతో, అపురూప మైన నగిషీపని చేసిన చిన్న సీసా వొకటి, కోటి కిరణాల జాతిరత్నం లాగ మెరిసిపోతోంది, అందులో.

అక్కడివారు దాని చక్కదనానికి ముగ్ధు లయి పోయారు; కాని దివాంజీ అటు చూడనే లేదు.

అందుకున్నా నరాలు తోడేసిన ట్టయిపోయాడు; కాని యేమీ యెరగనట్టు "ప్రభువులకు తెలియంది లేదు" అంటూ ప్రారంభించాడు, ఖాను.

"పెద్దాపురం ప్రభువులకు నజరుపెట్టుకుందా మని తయారుచేశా నది. గోల్కొండ నవాబుగారికి వట్టివేళ్ల అత్తరు మిక్కిలీ ప్రియం అని తెలిసి అదెంత శ్రద్ధగా తయారుచేశానో, పెద్దాపురం మహారాజులుంగారికి గులాబీ అత్తరు మిక్కిలీ ప్రీతిపాత్రం అని తెలిసి యిది అంత శ్రద్ధగానూ తయారుచేశాను. ఆసీసాలో వున్నది వొక్కటే తులం - దాని నిమిత్తం కాశ్మీరం జాతి పువ్వులు వాడాను. ఢిల్లీపరిసరాల్లో పారశీకజాతులే యెక్కువ. కాశ్మీరజాతి చాలా అరుదుగా దొరుకుతుంది. అంచేత, ఆకాస్త అత్తరూ తయారుకావడానికి ఖరాగా రెండేళ్లు పట్టింది మహాప్రభూ" అని వివరించి చెప్పా డతను.



6 - 15

ఇది విని అక్కడివారు, దాని విశిష్టతా విలవా వూహించుకుని చాలా ఆనందించారు; కాని "ఆశ్చర్యమా!" అనడిగాడు ముందు దివాంజీ, మెల్లిగా.

"గొప్ప వస్తువులు తయారుచెయ్యా లంటే గడియల్లో సాగుతుందా మరి?" అంటూ ఖాను పరిశ్రమ మెచ్చుకున్నాడు తరవాత.

కాని "యెంతకి కిట్టింది పాపం!" అనడిగాడు చివరికి, జాలిపడుతున్నట్టు బెల్లించి చూస్తూ.

ఖాను నిర్విణ్ణు డయిపోయాడు.

అది గుర్తించి, కళ్ళంతా గర్వం చేసుకుని, తల పంకించుకున్నాడు, దివాంజీ.

అతగాడి నిర్విణ్ణతా, ఇతగాడి గర్వరేఖా చూసి, అక్కడి పెద్దమనుష్యు లందరూ చకితు లయిపోయారు.

అనేక రాజసభలూ, ఎన్నో నవాబుదర్బారులూ చూసి, సమస్తమర్యాదలూ అనుభవించిన షుకురల్లీఖాను, అనేకశోధనలకు తట్టుకోగలిగిన ఆకళాశీలి, యీకొత్త దెబ్బకు వూగిపోయినప్పటికీ, మహారాజు మిక్కిలీ సరసుడని విని వున్నాడు కనక, రాజదర్శనంతో యీ మనోవైకల్యం అంతా పోతుందని ఆశించుకుని, అత్తరు సౌరభం కంపుగా భావించిన అధికారి దగ్గిర యింతకంటే రసికత వుంటుం దనుకోడం తనదే తప్పని తనకి తానే మందలించు

కుని, అప్పటికి చేసేది లేక, యీ నిర్విణ్ణతా, దీంతో పుట్టిన కోపమూ, ఆవెంటనే వచ్చిన యేవగింపూ అణుచుకుని, వినయమున్నూ తెచ్చుకుని, "అది నజరువస్తువు మహాప్రభూ! దక్షిణదేశాని కంతకీ జాతిరత్నం శ్రీవత్సవాయి ప్రభువు నిమిత్తం ఉద్దిష్ట మైనదిన్నీ. ఈ కారణాల వల్ల దాని కిట్టింపుధర అడగడం మాకు మన్నన కాదండీ" అన్నాడు, కళ్ళలో బాధ కనపరుస్తూనే.

దీనిమీద "మరి మా ప్రభువులను మీ రెంతగా గౌరవిస్తున్నారో మాకు తెలియడం యెలాగా?" అనడిగాడు దివాంజీ, అమాయికత్వం నటిస్తూ.

"పెద్దాపురం రాజసభలో యిలాంటి వస్తువుల విలవలు కట్టగలవారు లే రని నే ననుకోగలనా మహాప్రభూ?"

"మా ప్రభువుకోసం ఉద్దిష్టమైన వస్తువు వారి సెలవు పొందకుండా విప్పి చూడడం మాకు ధర్మమే అనుకోనా నేను మరి?"

"మరి ప్రభువుల సన్నిధికి —"

"అది సరే నయ్యా! మేము వారి భృత్యులం కదా, మేమూ కొన్ని విధులు నిర్వర్తించుకోవాలేమో?"

ఎగిసిపడి "ఇదా విధినిర్వహణం?" అన్నట్టు చురుగ్గా చూశాడు, బోసినోటి శాస్త్రులు, కీగంట.

అదలా జరుగుతూ వుండగానే "నేను మనవిచేసుకునేది

అదే మహాప్రభూ" అన్నాడు ఖాను.

"ఒకరితో మనవిచేసుకోడానికీ, సొంతానికి సత్యం గుర్తించడానికీ చాలా అంతరం వుంది. మీాడిల్లీలో, వజీర్లు, ఎవ రే వస్తువు తెచ్చినా దాని మంచిచెడ్డలు తెలియకుండా అది పాదుషావారిసన్నిధిని వుంచనిస్తారా?"

తల తాటించుకుంటూ దివాంజీ యిలా అడిగాటప్పటికి, ఖాను, నిలువునా నీరయిపోయాడు.

వట్టివేళ్ళ అత్తరు సౌరభంతో అతని యెడల మిక్కిలీ అనురక్తులయి వుండిన పెద్దమనుష్యులు యీ మడతపేచీ గుర్తించి నిర్విణ్ణు లయినారు.

రాజబంధువులలో వొకాయన, అపవారించి, దివాంజీ యెడల నిరసనభావం కనపరచగా, బోసినోటి శాస్త్రులు నుదుట "రాత" అన్నట్టు వేలితో పాముకుని మొగం వంచుకున్నాడు.

తాణేదారు ఇదంతా గుర్తించాడు.

వెంటనే ఖానుణ్ణి సంబోధించి "దివాంజీవా రిప్పుడు చాలా తొందరపనిలో వున్నారు. ఇప్పటికి వెళ్ళిపో, మరోమాటు దర్శనం చేసుకుందువుగాని" అన్నా డతను.

"ఇది బాగుంది" అన్న ట్టందరూ తలలూపుకున్నారు.

అంతమంది పెద్దమనుష్యులకు తన యెడల సానుభూతి వుండినందుకు తృప్తిపడి, మళ్ళీ సలాములు చెప్పి, బుర్ర

వంచుకుని వెనక్కి అడుగులేస్తూ బయలుదేరాడు ఖాను.

గుమ్మం దాటాటప్పటికే రెండు పెట్టెలూ తెచ్చి వొక జవాను అతని చేతిలో వుంచాడు.

## 3

ఆరాత్రి తెల్లవార్లూ కంటికి నిద్రలేదు, ఖానుకి.

నోటికి ముద్ద కూడా పోలేదు.

బుద్ధిన్నీ మందగించిపోయింది.

కళ్లు మూసుకున్నా తెరుచుకున్నా దివాంజీ చికిలింపు చూపులే కనపడసాగాయి.

కిట్టింపుధర చెప్పమనడం ఒక్కటే జ్ఞాపకం రాసాగింది.

దీంతో, క్షణక్షణమూ యీ దెపోట్లు తింటున్నట్టే బాధపడిపోయా డతను.

ఐతే, లోకప్రవృత్తి యేకముఖంగా వుండదు, సత్యమే.

ముక్కుకు సూటిగా వెడదామంటే యెవరికీ సాధ్యమూ కాదు, నిజమే.

దీనికి సాయం, ప్రతిఘటనలు తటస్థించితేనే జీవితానికి పరిణతి.

ప్రతిఘటనలు అతిక్రమించగలిగితేనే జీవితానికి విజయమున్నూ. కాని, వొక్కొక్క జీవితానికి హృదయమే పునాది అయితే, మరొక్కొక్క జీవితానికి మేధస్సే ప్రధానం అయివుంటుంది.

ఎక్కడ మేధస్సు ప్రధానమో అక్కడ అనుభూతి తక్కువయిపోతుంది.

అక్కడ సానుభూతిస్నీ పూజ్యమే.

ఏజీవితానికి పునాదిహృదయమో అది కళాబంధురం.

అక్కడే కళలకు పరిణితి.

అక్కడే కళలకు వినియోగం.

అక్కడే తన్మూలంగా ఆనందానుభవమున్నూ.

అలాంటి ఆనందం తా ననుభవించాలన్నా, ఇతర్లకు కలిగించాలన్నా ఆకళాశీలి మహామేధావి అయివుండాలి.

మహాతపశ్శాలిస్నీ అయివుండాలి.

కళావేత్తృతలోనే — కళాసాధనలోనే తన జీవితం పరిపక్వం చేసుకుంటూ వుండాలి.

ఏమంటే?

ఎవరి సంకల్పం విశుద్ధమో, ఎవరి హృదయం కళామయమో, ఎవరి దీక్ష అలోకసామాన్యమో, ఎవరి ప్రాప్యం లోకకళ్యాణమో ఆ కళాశీలుల నిర్మాణాలే ద్వంద్వ భూయిష్ఠ మైన భౌతిక జగత్తులో ధ్రువ తారలయి మెరుస్తూ వుంటాయి.

నిజంగా ఖాను అలాంటి కళాశీలి.

అతని అత్తరు లలాంటి ధ్రువతారలు.

అయినా "అక్కర్లేదు" అని చెప్పేస్తే, వెంటనే అత

నర్థమూ చేసుకోగలడు, సులభంగా నిరాశా చేసుకో గలడు, నిర్విచారంగా వెళ్లిపోనూ గలడు; కాని యిదే మిటీ యీావాలకం.?

తన అత్తర్లకు విలువ కేవలమూ డబ్బే అయితే అందు కోసం అతి సింత దూరం రానక్కర్లేదు.

ఉన్న వూరే కదలనక్కర్లేదు.

అసలు, ఢిల్లీనగరమే వొక మహాదేశం అంత.

అక్కడే యెందరో ప్రభువులూ, సంపన్నులూను.

వారిలో, ఎందరో రసికులు.

అతని అత్తర్లు కళ్లకద్దుకునేవారు వారిలో మళ్ళీ వందలూ వేలూను.

అయితే, పెద్దాపురం ప్రభువు, శ్రీ శ్రీ శ్రీ శ్రీవత్స వాయి చతుర్భుజ తిమ్మ జగపతిమహారాజు రసికతఢిల్లీలో గుబాళించింది.

ఢిల్లీపాదుషా రసికతకు వంకలు దిద్దింది.

ఖాను ఆగలేకపోయాడు.

దీక్షపట్టాడు.

తపస్సులో కూచున్నాడు.

అపూర్వసాధన చేశాడు.

తహతహ లాడిపోయాడు.

రెక్కలు కట్టుకువచ్చి వాలాడు.

కాని, షష్టి గడియలూ పువ్వులతోనే కాలం గడిపే అతనికి, ఇక్కడ, ప్రభుదర్శనంగగనపుష్పం అయిపోయింది.

అపూర్వమైన జాతిరత్నం గులకరాళ్ళలో కూరుకుపోయి వుండిన ట్టనిపించిం దతనికి.

వచ్చి వచ్చి ముళ్లకంచెల్లోనూ, మురికి గుంటల్లోనూ పడిపోయినట్టు బాధపడ్డా డతను.

"అంత ఢిల్లీలో కూడా — అంతంతలేసి వజీర్లయినా చెయ్యలేని కుట్ర యిది" అని పరితపించా డతను.

బయట వుండగా పెద్దాపురం యెంత ఆశకొలిపిందో, వచ్చి ప్రవేశించాక అంత దిగగుంజేసిన ట్టనిపించిం దతనికి.

దక్షిణదేశానికి దక్షిణదేశమే దుష్టమృగసంకీర్ణం అయిన కీకారణ్యంలా తోచిం దతనికి.

దీంతో "ముక్కూ మొగమూ యెరగనిచోటికి రావడం మనదే బుద్ధితక్కువ" అని పిసుక్కున్నా డతను.

కాని, తన భృత్యుల చేతిలో వాక కళాశీలి ఎంత క్షోభపడిపోతున్నాడో మహారాజు కెలా తెలుస్తుందీ?

లోకంలో, యెక్కడా కూడా యిలాంటి అంతరువులు తప్పవంటే సమ్మతమే.

అయితే, ఎంతెంతలేసి ధర్మరాజ్యాలలోనూ, మహాదారులైన యెలాంటి ధర్మప్రభువుల పరిపాలనలోనూ అసంతృప్తి కలిగిం దంటే-ఏవగింపు పొటమరించిం దంటే-

విరోధభావం పుట్టుకువచ్చిం దంటే-కల్లో-లాలు చెలరేగా యంటే అక్కడి కార్యనిర్వాహకుల యిలాంటి అతి లౌక్యాల వల్లనే.

కాని, యేది యేమయినా, ఎంతచూసినా ఖానుకిక్కడ వాకట్టే ఫలితం.

అంచేత "సమ్మానం మాట దేవు డెరుగును, మర్యాదగా అయినా యిక్కణ్ణుంచి వెళ్ళగలమా?" అని బెంగ పట్టుకుం దతనికి.

ఇలా వుండగానే కోళ్ళు కూశాయి.

పనిలో పని, కాకులు కూడా కూసేశాయి.

౪

తెల్లవారడం తడవుగా వెళ్ళి ఠాణేదారు పాదాలమీద వాలాడు ఖాను.

ఇంతవరకూ అంత గొప్ప అత్తర్లు పెద్దాపురం కోటకు రాలేదు, ఠాణేదారుకి తెలుసు.

ఖానుకి మంచి సమ్మానం జరగడం దివాంజీకి సుతరామూ యిష్టంలేదు, ఇదీ తెలుసు అతనికి.

బుర్ర యెగిరిపోడాని కయినా వొప్పుకుంటాడు; గాని, ఖాను, కిట్టింపు ధర చెప్పడు, ఇదిన్నీ తెలుసు అతనికి.

చూశా డంటే, మహారాజు, ఖాను అత్తర్లు విడిచి

పెట్టడు. ఇది, ఆసమయంలో, దివాంజీ దగ్గిర వుండినవా రందరూ గుర్తించేశారు.

ఠాణేదారు ఆలోచించాడు.

ఉండుండి "సాహసించగలవా?" అనడిగా డతను.

"మానం నిలిచేటట్టు లేదు. ఇక ప్రాణా లెందుకూ? ఆజ్ఞాపించండి" అంటూ ప్రాధేయపడ్డాడు ఖాను.

"ఇక నువ్వు కోటలో ప్రవేశించడం అసాధ్యం. ప్రవే శించినా ముందుకి వెళ్లగలగడం అబద్ధం. వెళ్లినా నిలిచి వుండడం దుర్ఘటం. ఇన్నీ జరిగితే మాత్రం నీకోరిక సఫలం అవుతుంది, తప్పదు"

"సెలవిప్పించండి"

"మహారాజు, దినమ్మా నాలుగ్ఘడియల పొద్దువేళ పంచకల్యాణి మీద కొండల్లోకి షికారు వేంచేస్తారు"

"సెలవిప్పించండి"

"కోట ప్రాకారం దాటకుండా నువ్వు వారి కళ్లబడాలి. కనీసం నీవట్టివేళ్ల అత్తరు వయినా వారి నాకర్షించాలి"

"సెలవిప్పించండి"

"దివాంజీవా రిదివరకే యిది వూహించి వుంటారు. ఇందుకు ప్రతిక్రియ ఆలోచించి వుంటారు. ఆజ్ఞలు మాత్రం యింతవరకూ పుట్టలేదు"

"సెలవిప్పించండి"

"నీకు అదృష్టం వుంటేనే ఆయన కిది మరుపు వస్తుంది. మహారాజు పెట్టిపుట్టినా మరుపువస్తుంది. లేదూ, నువ్వు కోటలో ప్రవేశించలేవు"

"సెలవిప్పించండి"

"నావల్ల కాతగ్గ దింతే. ఇక యేటి కడ్డపడు"

ఖానుకి ఊపిరి తిరిగింది.

"నిన్న నేను దాఖలుచేసుకున్నది చందినీ అత్తరు. ఇదిగో, యిదిన్నీ స్వీకరించండి, దివాంజీవారికి నామీద అనుగ్రహమూ లేకపోయింది, యిది వాడుకునే యోగ్యతా లేకపోయింది, యెవ రేమి చెయ్యగలరూ? తమరు చివరి వుపాయం చెప్పారు. బతికివుంటే నేను తమ మేలు మరవను"

ఇలా చెప్పి, మూడుమాట్లు వంగి సలాములున్నూ చేసి ఖాను వెళ్లిపోయాడు.

౫

ఖాను, కోటలో ప్రవేశించాడు.

వంకదార దాటి అనుమానిస్తూనే పదడుగులున్నూ వేశాడు; కాని యింతలో "అరే, అరే" అని నాలుకలు కరచుకుంటూనూ, "ఎక్కడికెక్కడి" కంటూనూ వచ్చి నలుగురు సిపాయీలు అతణ్ణి అటకాయించారు.

ఖానుకి, వెంటనే రక్తం వుడుకెత్తిపోయింది.

చూపులు చెదిరిపోయాయి.

కాని, సప్రయత్నంగా నిలవరించుకుని "నేను దివాంజీ వారిదర్శనానికి వెడుతున్నాను, నన్నెందుకడ్డుకుంటారూ?" అనడిగాడతను.

"ఇప్పుడు వీలులేదుపోపో" మన్నారు సిపాయీలు.

"నేను పాతవాణ్ణే నయ్యా! నిన్న సాయంత్రం వొక పనిమీద మాట్లాడే వున్నాను. ఆవ్యవహారం పూర్తిచేసుకోడానికే వెడుతున్నాను"

"అయితే, వెళ్లి వారి లోగిటి దగ్గిరే కనిపెట్టుకుని వుండు, లోకేం?"

"పోనీ. ఠాణేదారుగారి కచేరీకి తీసుకువెళ్లండి"

"వారిప్పుడు దివాంజీగారి సన్నిధిని వున్నారు, నీకు కనపడరు"

"వారు వచ్చేదాకా కనిపెట్టుకుని వుంటాను"

"ఆపని వారి యింటి దగ్గిర, కోటలో వల్లకాదు"

ఇలాగ యుక్తులమీద యుక్తులు కురిసిపోయాయి.

వాటిని ఒరుసుకుంటూ కాలంకూడా గడిచిపోయింది.

"ప్రాకారంలో నిలవగలిగితేచాలు"అని ఖానుకి సలహా.

లోపల్లోపల అతను ధన్యవాదాలు చెప్పుకుంటూనే వున్నాడు.

"ముందుకడుగుపడనివ్వవద్దని సిపాయిలకుదివాంజీ ఆజ్ఞ.

అందుకు వారున్నూ మురిసిపోతూనే వున్నారు.

ఇంతలో, ఆచుట్టుపట్ల పనిచేస్తున్నవా రందరూ వచ్చి మూగారు.

వచ్చేపోయేవారున్నూ నిలిచిపోయారు.

చూస్తూ వుండగానే, మహారాజు చదరంగ సహచరులూ, దశావతారీస్నేహితులూ వచ్చారు.

వారున్నూ నిలిచిపోయారు.

పాటకజనమే కాక, పెద్దమనుష్యులున్నూ పోగయినందుకు ఖాను సంతోషించాడు.

"ఏమి టేమిటి ?" అన్నారు కొందరు.

ఖాను తన అవస్థ అంతా చెప్పుకువచ్చాడు.

దానిమీద, సిపాయీలు, తమఅసహాయస్థితి చెప్పారు.

ఇలాగ వొక్క గడియ గడిచింది.

"ఇంకో అరగడియ" అని యెవరో అన్నట్టయిందిఖానుకి.

కాని, అంతవరకూ అతణ్ణి అక్కడ నిలపగలిగినందుకు ఆనందిస్తున్న సిపాయీలు, మరొక్కడు పరుగుపరుగున వచ్చి యేదో చెప్పగా "ఇక దయచెయ్యి" అనడం ప్రారంభించారు.

"రాజు బయలు దేరుతున్నాడు. అంచేతనే వీళ్లు పొమ్మంటున్నారు. ఇక రెంటుతారు" అని గుర్తించాడు ఖాను.

చిరవాంఛా, దీర్ఘశ్రమా యీగాగ వ్యర్థం అయిపోతున్నందుకు చాలాచాలా కుమిలిపోతున్నా డతను.

చివరి కతను, వుండిన వారిలో పెద్దమనుష్యులుగా కనపడుతున్న వారి నుద్దేశించి "పెద్దాపురం రాజ్యంలో కళాకారుల కిదా సన్మానం?" అని నిక్కచ్చిగా అడిగాడు.

అంతే.

దాంతో అసలు శరీరం వాణికిపోయింది.

కళ్ళెర్రబడ్డాయి.

చూపులు నిశితబాణా లయిపోయాయి.

ఈస్థితిలో చర్రున గులాబీ అత్తరు పైకి తీశా డతను.

అందరూ చూపు లప్పగించేశారు.

"ఇది పెద్దాపురం ప్రభువుకోసం తయారుచేశాను" అంటూ, ముందు, సీసా చేతబుచ్చుకుని పెట్టె కిందికి విడిచిపెట్టేశా డతను.

తరవాత "నిద్రాహారాలు మాని తయారుచేశా" నంటూ మళ్లీ అందుకుని "ఢిల్లీపాదుషావారు అటూ, పెద్దాపురం ప్రభువ్వారు ఇటూ" అన్న గౌరవభావంతో నాశక్తి అంతా వినియోగించి బొట్టుబొట్టుగా కూడబెట్టా నిది. ఒక్కరాకతో, దక్షిణదేశంలో నా పేరు నిలిచిపో తుం దన్న పేరాసతో నారక్తం అనుకుంటూ కూడ బెట్టానిది. అయితే, "పెద్దాపురం ప్రభువు ఎంత సరసులో వారి పరివారం అంతవిరస మైనది." అస నేను ఇక్కడికి వస్తే గాని తెలుసుకోలేక పోయాను. గులాబీపువ్వు సౌరభం

ఎంతదూరమో వ్యాపిస్తుంది; కాని దాని ముఖ్యప్రభావం ఉన్నచోటనే గాని వెల్లడి కాదుగా? ఇది నాక కాదు అమర్యాద. ఇది నా గులాబీ అత్తరుకన్నా కాదు అగౌరవం. ఇది పెద్దాపురం మహారాజు కంరించడానికి నా కిక మార్గాలు లేవు. అయితే, యిది వెనక్కి తీసుకువెళ్లడం నాకే కాదు, మా కుటుంబానికే శిరచ్ఛేదం. ఇక నాకుండు కున్న తృప్తి వొక్కటే. దివాంజీవారి ఆతిథ్యాక్యంతో కనుమూసే మహారాజులుంగారి స్వచ్ఛకీర్తి, ఢిల్లినివాసి ఘుకరల్లీఖాను గులాబీఅత్తరు సౌరభంతో కలకాలమూ గుబాళిస్తూ వుంటుంది. చాలు నాకిది" అంటూ పూర్వ శ్వాసతో కోటగోడకి విసిరికొట్టా డతను సీసా.

సీసా భళ్లు మంది.

సీసాపెంకులు ఘల్లున చెదిరిపడ్డాయి.

రాజసఖుల హృదయాలు ఝువ్వు మన్నాయి.

ఆప్రదేశం అంతా అత్తరు సౌరభంతో గుమ్మమంది.

అందరూ ఆపరిమళానికి మత్తెక్కుతున్న ట్లయారు.

ఒక్క క్షణానికి తెలివివచ్చి అందరూ కళ్లెత్తి చూశా టప్పటికి, హఠాత్తుగానూ అప్రయత్నంగానూ వెనక్కి తిరగి చూసి ఖాను కొయ్యాయిపోయాడు.

అదేమిటో అని అందరూ వెనక్కి తిరిగిచూడగా, పంచకల్యాణిమీద, శ్రీశ్రీశ్రీ శ్రీవత్సవాయి చతు

ర్భజ తిమ్మజగపతి మహారాజా అరకంట చూస్తూ సాక్షి వున్నాడు.

మోర పైకెత్తుకుని వుండి, పంచకల్యాణి, ఉండుండి సప్రయత్నంగా ఊపిరితీసుకుంటోంది.

* * *

ఇప్పటికీ; ఆప్రదేశంలో, గులాబీ అత్తరు సౌరభం గుబాళిస్తూనే వుంటుం దంటారు చూసివచ్చినవారు.

---

ఆంధ్రశిల్పి ౧౯౪౭ సెప్టెంబరు,
అక్టోబరుల సంయుక్తసంచిక నుంచి

(౧౫ నిమిషాలకు సరిపోయేటట్టు కుదించి ౧౬-౮-౪౭ తేదీ సాయంత్రం ౭-౩౦ నిమిషాలకు మద్రాసు రేడియోలో చదివిన కథ యిది.